


ఆంధ్ర సచిత్ర వార పత్రిక

17-11-67 40 పైసలు




అన్నపూర్ణా వారి
పూలరంగడు
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు


K.తిరుపతయ్య
సమర్పించు
తారకరామ పిక్చర్స్ వారి
శ్రీకృష్ణావతారం
డిస్ట్రిబ్యూటర్స్:
ఆంధ్ర రాయల ఫిలింస్ విజయవాడ నవభారత్ ఫిలింస్,
రాజాం ఉషా ఫిలింస్ మైసూరు: శారదా మూవీస్ -
చిత్తూరు జిల్లా. జ్యోతి ఫిలింస్.
VIJAYA



ఉత్తరాలు

ఒకవారం విపరీతం

ఆంధ్రసచిత్ర వారపత్రిక ది. 15-9-67 సంచికలో "ఒకవారం విపరీతం" శీర్షికలో లావు అక్షరాలతో మీరు ప్రకటించిన "రణరంగంగా మారిన కళాశాల" వార్త శుద్ధ అబద్ధం. మీ విలేఖరి పూర్తి వివరాలు సేకరించి ఉండడు.

కళాశాలలో ఎన్నికల మోతాదు మించిపోయిన లేదు సరికదా హద్దుల్లోనే ఉంది. అసలు సమస్య "ప్రిన్సిపాలుగారి పక్షపాతం." మెరిట్ మార్కులు సంపాదించుకున్న విద్యార్థుల్ని నిర్లక్ష్యం చేసి కంపార్ట్‌మెంటులో, థర్డుక్లాసులో పాసయిన విద్యార్థుల్ని, అందులో తన తెగవాళ్లకు అడ్మిషన్ యివ్వటం ముఖ్య కారణం.

గత మాసం 29 న ప్రిన్సిపాలు శ్రీయుత ఎస్. ఎమ్. అహ్మదుద్దీన్ గారిని ఈ విషయం తెలిసి ప్రశ్నించబోయిన విద్యార్థి నాయకులను గదిలోకి రానివ్వకుండా అసభ్యమయిన మాటలు ఉపయోగించి అవమాన పరిచారు వారు.

నైఫ్ - చాన్సలర్‌తో మొరపెట్టుకున్నాము మేము. ఆనాటి నుండి మా విద్యార్థుల మధ్య కార్చిచ్చు రగులుకుంది. స్ట్రైక్ కి సాగుతుంది నేటివరకు. మా ముస్లిమ్ సోదరులు మాకుపూర్తిగా ఎదురు తిరిగారు. కాలేజీ మూసివేయ బడింది. ప్రిన్సిపాల్‌గారిని, మిగతా ముగ్గురు లెక్చరర్లను బదిలీచేసి, అడ్మిషన్స్ చెక్ చేయాలని, మెరిట్ విద్యార్థులకు మళ్లీ అడ్మిషన్ యివ్వాలని మా కోరిక. ఈ కోరిక తీరేవరకు కాలేజీలో అడుగు పెట్టేది లేదు. మా ముస్లిమ్ సోదరులు దేశ, జాతీయ సమైక్యతకు భంగం కలిగించే నినాదాలు యిస్తున్నారు. మా విశ్వవిద్యాలయ అధికారులు అతి నెమ్మదిగ ముందుకు సాగుతున్నారు. పరిస్థితులు తీవ్ర మవుతున్నవి. హైదరాబాద్ కాశ్మీర్ కాకుండా చేసే బాధ్యత అధికారులపై ఉన్నది. దయచేసి ఈ విషయం మీరు తెలుసుకొంటే సంతోషం. పాఠకులకు ఈ విషయం తెలియ పరిచే బాధ్యత మీపై ఉన్నది. ధన్యవాదాలు.

భవదీయుడు, బాలాజీ
బి.ఎస్.సి.(2వ సం) సయిన్స్‌కాలేజి (సయిఫాబాదు)

కార్టూన్లు

22-9-67 ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రచురింపబడిన శ్రీ పులిచెర్లగారి 'కార్టూన్'కు 'నోబుల్ ప్రైజు' ఇవ్వవచ్చునని ఇచ్చట మా 'ఇన్‌స్టిట్యూట్'లో ఉన్న ప్రవాస ఆంధ్రులు అందరూ ఏకగ్రీవముగా తీర్మానించారు.

దయచేసి వారికి మా అభినందనలు తెలియచేయ ప్రార్థన.

1. బంగారు రాజు, 2. వెల్లాంకటరావు, 3. సాయి, 4. రమణమూర్తి, 5. కోటేశ్వరరావు, 6. రాధాస్వామి.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ—
(ఖరగ్‌పూర్)

ఆంధ్రసచిత్ర వారపత్రిక
వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
శుక్రవారం : 17-11-'67
ప్లవంగనామ సం॥ కార్తీక మాసం బహుళ పూర్ణిమ
సంపుటము : 60 సంచిక : 11
స్థాపితము :
1908
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
4, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11.20
3 మాసముల చందా	5.60

విషయానుక్రమణిక


ముఖచిత్రం : రాధామాధవులు,
రచన: శ్రీ కె. శేషగిరిరావు


ప్రమాదంలో తప్పించుకునే మార్గం
బాంకులు
జాతీయీకరణం
పడిపోతున్న స్తంభానికి తాత్కాలిక ఆధారం
యు.పి. మిశ్రమ మంత్రివర్గం
భారతదేశంలోని ముస్లింల మత స్వాతంత్ర్యం పట్ల ప్రపంచ ముస్లిం సభ ప్రతినిధులు సంతృప్తి వెల్లడించారు
భారత మహిళల జాతీయ సమాఖ్య ముస్లిం బహుభార్యాత్వానికి స్వస్తి చెప్పాలని కోరింది
పాకిస్తాన్ గుండెల్లో బాంబు ప్రేలుడు

రచయితల సాంస్కృతిక కార్యక్రమం

అక్టోబరు 14న బందరు హిందూ కళాశాల ఆడిటోరియంలో తెలుగు కథారచయితల సాంస్కృతిక కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రసిద్ధ రచయిత, ప్రముఖ జర్నలిస్టు శ్రీ పండూరి రామమోహనరావు అధ్యక్షతన ప్రారంభమయింది.

"కథారచయితలు నటులుగా వేదికనెక్కడం ఒక ప్రత్యేకత. ఈ ప్రత్యేకతని యిక్కడ కొందరు రచయితలు ప్రదర్శించడం ముదావహం. ఇక్కడ ప్రదర్శించబోయే, 'అతిథి' నాటకరచయిత శ్రీ ఆదివిష్ణు ఉత్సాహం మూర్తీభవించిన యువకుడు. అతనూ, అతని మిత్రులు (కథారచయితలు) ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే ప్రయత్నం ఎంతైనా మెచ్చుకోదగ్గది. అలాగే వర్ధమాన రచయిత్రి కుమారి జి. వి. విజయకుమారి నాట్య ప్రదర్శనం ఈ కార్యక్రమంలో మరో ప్రత్యేకత. ఈ ప్రయత్నాలన్నింటికీ నా శుభాశిస్సులు' అంటూ శ్రీ పండూరి రామమోహనరావు అధ్యక్షోపన్యాసము ప్రారంభించారు.



అక్టోబరు బందరు హిందూకాలేజి ఆడిటోరియంలో జరిగిన "తెలుగు కథారచయితల సాంస్కృతిక కార్యక్రమం"లో ప్రదర్శింపబడిన 'అతిథి' నాటికలో ఒక సన్నివేశం. ఎడమనుంచి శ్రీయుతులు ఆదివిష్ణు, భమిడిపాటి జగన్నాథరావు, పెద్దిభొట్ల సుబ్బరామయ్యలను ఈ చిత్రంలో చూడవచ్చు.

ప్రసిద్ధ కథారచయిత, ఆనాటి సభలో ఒక మిత్రుడని అయిన శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య నేటి యువకథారచయితల్లోని పెంచిఒననమా, స్నేహశీలతలగురించి మాట్లాడుతూ ఆ మంచిగుణాలు బందరులో పుష్కలంగా వున్నట్లు కనిపించి, అందుకు తార్కాణమే ఈనాటి కార్యక్రమం' అనిఅన్నారు.

శ్రీ విడియాల చంద్రశేఖరరావు నేటి నాటకాల గురించి, నటులగురించి తమ అభిప్రాయాలుచెప్పి, రచయితల్లోని నటనాచాతుర్యం మంచి నాటకాలు రాసేందుకు ఉపకరిస్తుందని, అందుచేతనే శ్రీ ఆదివిష్ణు మంచి నాటకాలు రాస్తున్నారని చెప్పారు.

తరువాత శ్రీ సముద్రాల బృందం లలిత సంగీత కచ్చేరి జరిగింది. నేపథ్య గాయనీమణులు శ్రీమతులు పి. సుశీల, పి. శ్యామల యింటిలో పాల్గొన్నారు.

ఆపైన వర్ధమాన రచయిత్రి కుమారి జి.వి. విజయకుమారి నాట్య ప్రదర్శనయిచ్చి ప్రేక్షకులను ఆనందపరిచారు. ఈ చిరంజీవి మొన్న మధ్యనే ఆంధ్రపత్రిక వారపత్రికలో 'పరిష్కృతం' అనేక త్తతరహా గొలుసుకథని శ్రీయుతులు ఆదివిష్ణు, సింగరాజు రామచంద్రమూర్తిగార్లతో కలిసి వ్రాయడం పాఠకులకు విదితమే. మళ్లీ ఈ కథారచయితల సాంస్కృతిక కార్యక్రమంలో కూడా పాల్గొనడం ముదావహం.

శ్రీ రాజశేఖర పాండ్యే మిమిక్రీ ప్రేక్షకులను మరింత ఉత్సాహ పరిచింది. ఆనాడు ఆఖరి అంశంగా ఆదివిష్ణు రచించిన 'అతిథి' అనే ఏకాంకిక ప్రదర్శింప బడింది. ఈ నాటిక లోగడ 'భారతి' సాహిత్య మాసపత్రికలో ప్రచురింపబడిన రచన. కేవలం స్నేహమే ప్రధానయితివృత్తంగా గల ఈ నాటికలో శ్రీయుతులు భమిడిపాటి జగన్నాథరావు, ఆదివిష్ణు, పెద్దిభొట్లసుబ్బరామయ్య, ఎస్. వివేకానంద, రామ్మోహనరావు, కుమారి కమల కుమారి నటించారు.

శ్రీ భమిడిపాటి, ఆదివిష్ణు నాటికకు నటనా చాతుర్యంతో ప్రాణం పోశారు. నాటిక ఆద్యంతం ఆకర్షణీయంగా వుంది. పెద్దిభొట్ల సుబ్బరామయ్య వివేకానందల పాత్ర పోషణ రసవత్తరంగా వుండి ప్రేక్షకులకు తన్మయత్వం కల్గించింది. నటులుగా మారిన ఈ యువరచయితలందరి నటనాకౌశలం ప్రేక్షకులకు విభ్రాంతి కల్గించిందంటే అతిశయోక్తి కాదు. యింత చక్కటి ప్రదర్శన నిచ్చిన రచయితలు శ్లాఘనీయులు.

కార్యక్రమానంతరం శ్రీ ఆదివిష్ణు తమ బృందాన్ని ప్రేక్షకులకు పరిచయం గావించారు. జనగణమనతో కార్యక్రమం పూర్తయింది.

— పిడుగు రామలింగయ్య.



యుద్ధరంగమునుంచి వచ్చిన వార్తల్ని వింటున్న లెనిన్.
రంగు లిథోగ్రాఫ్ చిత్రం నికొలాయ్ ఝుకోవ్

రష్యా విప్లవ చరిత్ర:

కొన్ని ముఖ్యమైన తేదీలు

నవంబర్ 7 న జరిగిన రష్యా 'అక్టోబర్' విప్లవం (అప్పటి రష్యా కాలెండర్ ప్రకారం ఈ తేదీ వచ్చింది.) 50 వ జన్మదినోత్సవం. ఈ కింది పట్టికలో కొన్ని ముఖ్యమైన తేదీలు ఉన్నాయి.

1917

మార్చి 8— పెట్రోగ్రాడ్‌లో సమ్మెలు. జారు సేనలతో తుపాకీ యుద్ధాలు.

మార్చి 12— 'ఫిబ్రవరి విప్లవం' సేనలు తిరుగుబాటు, ఆయుధాగారం స్వాధీనం చేసుకోవటం, కారాగృహాలు తెరవటం, సోవియట్ కార్మికులు, సైనికుల సోవియట్ ఏర్పాటు ఎన్నిక, టవురిడ్ భవనం జారు పాలన అంతం కావటం, మరో భాగంలో డూమా ప్రభుత్వ సమావేశం.

మార్చి 14— కెరెన్‌స్కీ కింద ప్రభుత్వాన్ని డూమా మంత్రాలు వెయ్యటం.

మార్చి 15— నికోలస్ II తన పొదరుడు మంటు కోసం సింహాసనం వదులుకోవటం, అతని నిర్బంధం, పెట్రోగ్రాడ్ సోవియట్ మొదటి ఆజ్ఞ— ప్రభుత్వం జారీ చేసిన సోవియట్ ఉత్తరువులేనిదే అవలంబించ రాదని.

ఏప్రిల్ 16— సీల్ వేసిన రయిలుబండిలో రష్యాకి లెనిన్ పునరాగమనం, ఆయన విప్లవసందేశం, సైనికులు పశ్చిమం వంపునుంచి తిరిగి వచ్చెయ్యటం.

జూలై— విప్లవోద్యమం పదలింపు. తిరోగమనోద్యమాల ప్రగతి, జర్మనీతో పోటుమికి బోల్షెవిక్కుల కారణం అని ఆరోపణ.

ఆగస్టు — కెరెన్‌స్కీ ప్రధానమంత్రిత్వం కింద ప్రభుత్వం.

సెప్టెంబర్ — పోటీదారు కార్నిలాక్‌చేత పెట్రోగ్రాడ్ సోవియట్ రద్దు— వామపక్షాల అయిక మత్యం.

నవంబర్ 7— బోల్షెవిక్కుల 'అక్టోబర్' విప్లవం. పెట్రోగ్రాడ్ కైవశం, తుపాకి కాల్పులు, రష్యా అంతటా చలనం, మాస్కో, యుక్రెయిన్, తూరుపు ఇతర ప్రాంతాలలోనూ త్రమే ధిక్కారం.

సకల రష్యా కార్మిక, సైనిక (సోవియట్) సమావేశంలో బోల్షెవిక్కుల తిరుగుబాటుకి 650 లో 390 వోట్లు.

నవంబర్ 8—కొత్త ప్రభుత్వం. అధ్యక్షుడు లెనిన్. విదేశీయ వ్యవహారాల కమిస్సార్— ట్రాట్‌స్కీ.

1918

జనవరి 18— కాన్‌స్టిట్యుయెంట్ ఎసెంబ్లీ సమావేశం. బోల్షెవిక్కులకి 707 లో 175 వోట్లు మాత్రమే. ఎసెంబ్లీ రద్దు.

మార్చి — పెట్రోగ్రాడ్‌నుంచి మాస్కోకి రాజధాని మార్పు.

జూలై — రష్యా రాజకుటుంబం హత్య.

1919

కమింటర్న్ (మూడవ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ పార్టీ) నిర్మాణం— ప్రపంచంలో కార్మిక విప్లవానికి తోడ్పడటానికి.

1920

అక్టోబరు — పోలాండ్‌లో యుద్ధంలో రష్యా వెనుకకి తగ్గటం.

1921

ఫిబ్రవరి — జార్జియాలోని మెన్షెవిక్ విప్లవం అణచివెయ్యటం. లెనిన్ కొత్త ఆర్థిక విధానం: మిశ్రమ పద్ధతి సూచన, చిన్న పెట్టుబడుల,విదేశసంస్థల పెట్టుబడులకి అంగీకారం.

1922

మే — లెనిన్ అస్వస్థత, మొదటిసారి గుండెపోటు. స్టాలిన్ సెంట్రల్ కమిటీకి జనరల్ సెక్రెటరీ కావటం. రాపల్లో ఒడంబడిక.

1923

మార్చి — లెనిన్ స్టాలిన్‌లమధ్య విరోధం, లెనిన్‌కి మూడవ గుండెపోటు, పూర్తి అస్వస్థత.

1924

జనవరి — లెనిన్ మరణం. స్టాలిన్‌చే 'లెనిన్ పూజ' ప్రారంభం. తన వీలునామాలో లెనిన్ స్టాలిన్ని తొలగించిన కారణం బహిరంగంగా చదవకుండా ఆపుదల. ట్రాట్‌స్కీ ఉదాసీనత, తర్వాత అధికారంనుంచి పతనం.

1925

జనవరి — ట్రాట్‌స్కీ రాజీనామా.

ఏప్రిల్ — 'ఒక దేశంలో సోషలిజం సిద్ధాంతానికి సెంట్రల్ కమిటీ అంగీకారం, మొలటోవ్, వోరోషిలోవ్, కాలినిన్‌లు పొలిట్‌బ్యూరోకి ఎన్నిక కావడం.

1926

ట్రాట్‌స్కీ, జినొవియేవ్‌లు పొలిట్ బ్యూరోనుంచి బహిష్కరింప బడటం.

1927

స్టాలిన్ చైనా కమ్యూనిస్టులని చాంగ్ కై షేక్‌తో సంధి చేసుకొమ్మనటం, చాంగ్ సేనల చేతులలో వారి వధ.

1928

మొదటి పంచవర్ష ప్రణాళిక వ్యవసాయం సమష్టీకరణం. కులాక్ (ధనికులయిన కర్షకు)ల హతమార్పు ప్రారంభం.

1931

క్షామాలు. లక్షలమంది మరణం.

1934

స్టాలిన్ అనుచరులలో ముఖ్యులలో ఒకడయిన కిరోవ్ వధ. విచారణలలో క్రమంగా లెనిన్ అనుచరుల నాశనం.

1936

'పదహారుగురి విచారణ' జినోవీవ్, కామెనెవ్, స్మిర్నోవ్ మొదలయినవారిని.

1937

'పదిహేడుమంది విచారణ. రాడెక్ మొదలయిన వారిని. ఇంకా ఇతర విచారణలు.

1938

'ఇరవయి ఒక్కమంది విచారణ': బుఖారిన్ మొదలయిన వారిని. ఇంకా దేశంమొత్తం మీద ఎందరో రాజకీయ నాయకుల వధ.

1939

ఆగస్టు 23— మాస్కోలో — [illegible] ఒడంబడిక.

సెప్టెంబరు — పశ్చిమజర్మనీ పోలాండ్‌మీద దండెత్తగా, 'ఎర్ర సైన్యం' విజయయాత్రలో పశ్చిమయుక్రెయిన్, పశ్చిమ శ్వేత రష్యా ప్రాంతాలు రష్యాలో విలీనం

1941

జర్మనీ రష్యాలమధ్య విరోధాల ప్రారంభం, రష్యా జపాన్‌తో ఒడంబడిక చేసుకోవటం.
జూన్ — జర్మన్ సేనలు రష్యామీద దండెత్తటం. జర్మన్‌సేనలు మాస్కోకి 5 మైళ్ళదూరం దాకా రావటం. డిసెంబర్‌లో స్టాలిన్ తన సేనలని యుద్ధం చెయ్యమని చెప్పటం.

1944

రష్యాసేనలు రుమేనియా, బల్గేరియా, హంగేరిని ఆక్రమించటం.

1945

మిత్రమండలి సమావేశాలు, పాట్స్‌డామ్ సమావేశం, తూర్పుయూరప్‌లో 'పైనుంచి విప్లవం.'
యుద్ధంలో రష్యాకి 70 లక్షల ప్రాణనష్టం అని ప్రకటన— నిజానికి 2 కోట్లు అని అంచనా.

1947

సెప్టెంబర్— కమిన్‌ఫారమ్ స్థాపన.

1948

సోవియట్ యూనియన్‌చే టిటోని 'గెంటుడు.'

1949

చైనాలో తిరుగుబాటు, విజయం, టిటో [illegible] కలవారి వధ— హంగేరీలో [illegible], [illegible]స్లోవేకియాలో క్లెమెంటిస్, [illegible] కోస్తోవ్, పోలండ్‌లో గోముల్కాకి కేవలం నిర్బంధం.

రష్యా విప్లవ చరిత్ర...

ఏప్రిల్ 4—రష్యాచే మొదటి ఏటం బాంబు ప్రేలుడు (చైనా రిపబ్లిక్ సంస్థాపన.)

1953

రష్యాచే ఉదజని బాంబు ప్రేలుడు.

మార్చి 6—స్టాలిన్ మరణం, అధికారానికి పోటీలో మాలెన్‌కోవ్, బెరియాల వోటమి, కృశ్చేవ్ విజయం.

1955

కృశ్చేవ్, బుల్గానిన్‌ల భారతదేశ యాత్ర.

1956

ఫిబ్రవరి—20వ పార్టీ కాంగ్రెసు కృశ్చేవ్‌చే స్టాలిన్ ఖండన స్టాలిన్ విధానాలని మార్చటం ప్రారంభం గోముల్కా విడుదల. హంగేరీలో తిరుగుబాటు, తిరుగుబాటు వోటమి. (సూయజ్ యుద్ధం.)

1957

స్పుట్నిక్ అంతరిక్ష గామి ప్రయోగం.

జూన్—మాలెన్‌కోవ్, కగానోవిచ్‌లని ప్రెసిడియమ్ నుంచి బహిష్కరించటం. రష్యాకి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకత్వానికి అర్హత ఉందని నిరూపించటానికి చైనాతో విరోధం ప్రారంభం.

1959

కృశ్చేవ్ అమెరికా యాత్ర. శాంతియుత సహజీవన సిద్ధాంతం ప్రతిపాదన.

1960

మే 1—యూ—2 సంఘటన. అయిసెన్‌హోవర్‌తో మంతనాలు జరపటానికి కృశ్చేవ్ నిరాకరణ. చైనానుంచి రష్యా నిపుణుల ఉపసంహరణ.

1961

ఆగస్టు—బెర్లిన్ గోడ నిర్మాణం.

అక్టోబర్—'క్యూబా సమస్య.' కృశ్చేవ్ వెనక్కు తగ్గటం.

1963

కృశ్చేవ్—కెన్నెడీల మధ్య 'వేడిగీత' ఏర్పాటు చేయటం.

1964

అక్టోబర్ 13—కృశ్చేవ్ పతనం.

1965

అంతర్జాతీయ కమ్యూనిస్టు సమావేశం—దాని ప్రాముఖ్యత తగ్గింపు. రుమేనియా హాజరు కావటానికి నిరాకరించటం. (మాస్కో సమావేశం.)

1967

ఖండాంతర చోదిత అస్త్రాల నుండి రక్షణ కోసం రష్యా కొత్త ఏర్పాట్లు చేయటం ప్రారంభం. అరబ్బు—ఇస్రాయెల్ యుద్ధంలో రష్యా తటస్థ విధానం. —(శోవకి) ●

మూన్ రేకర్ -7.


జేమ్స్‌బాండ్ బొమ్మల సీరియల్



"వైమానిక శాఖవారి ఇచ్చే సమాచారాన్ని పట్టి రాకెట్ గైరో సెట్టింగ్‌లు లెక్కవెయ్యటం ప్రతి దినం నేను చేసే పనిలో భాగం."

ప్రతిరోజూ డ్రాక్స్, వాల్టర్లు ఆమె లెక్కల్ని మళ్ళీ చేసి చూసేవారన్న సంగతి ఆమె నాకు చెప్పలేదు.


డ్రాక్స్ అంకెలని తన జేబులోనే దాచుకునేవాడు. గాలా అతన్ని చూడటానికి వచ్చేవారిని రహస్యంగా తనిఖీ చేస్తున్నప్పుడు దీనిని గమనించింది.



"మిస్టర్ బాండ్! రాకెట్ ప్రయోగం పథకాన్ని కలసి తనిఖీ చేద్దామా?"

నావికా దళం వారు 'లక్ష్యస్థానం'లో ఓడలు తిరగకుండా ఏర్పాటు చేస్తారు.

'ఆర్. ఎ. ఎఫ్.' రాడార్ సంగతి చూసుకుంటారు. "ప్రయోగించే ముందు అంతా మంత్రివర్గం వారి వశం అవుతుంది! మీకు తెలుసుగా ఇది పట్టి ప్రయత్నమే కాబట్టి అణ్వస్త్రం మొన మీద పెట్టము—"



"సముద్రం వైపు నుంచి భద్రత ఏర్పాట్లు మీరు చెప్తే బాగుంటుంది బాండ్!"

విషవాయువులు పోయేందుకు కొండ చరియ మీద ఒక ద్వారం ఉంది. లోపలికి చొరబడాలంటే అది వాడుకోవచ్చని నేను తరచు అనుకున్నాను—

"మిస్ బ్రాండ్‌ని నీతో తీసుకు వెళ్ళచ్చు." "అంతకన్నానా!" "సర్ హ్యూగో ఎలా చెప్తే అలా వింటాను!"



మధ్యాహ్నం భోజనం అయిన తర్వాత రాకెట్ స్థావరాన్ని గాలా తోపాటు బీచి నుంచి తనిఖీ చేసే ఏర్పాట్లు చేశాను. తక్కినవారు డోమ్ లోపల పనులు చూసుకుంటూ ఉండగా నేను ఇంటికి జారుకున్నాను.

నే అనుకున్నట్లే, విల్లీ క్రెబ్స్ నా గది వెతుకుతున్నాడు. అనువుగా వంగుని ఉన్నాడు.

తల బల్లకి గుద్దుకుంది. తెలివి తప్పింది.



తెలివితప్పి ఉన్న అతని జేబులు వెతికాను.

దొంగ తాళంచెవులు, 'ఫ్లిక్ కత్తి' చిన్న 'లాఠీ'— ఆంతరంగిక కార్యదర్శి జేబులో, సాధారణంగా ఉండదగినవి కావు ..

క్రెబ్స్ మీద నీళ్ళు పోసి స్పృహ తెప్పించాను. "సర్ హ్యూగోకి తప్ప వేరెవరికీ జవాబు చెప్పను."



"ఇప్పుడు, క్రెబ్స్ నా గది వెతకమని నీకెవరు చెప్పారు?"
"నేను ఏమీ చెప్పను."

హఠాత్తుగా క్రెబ్స్ నన్ను తప్పించుకుని తలుపువైపుకి ఉరికాడు.

అతన్ని వదిలేశాను. అవసరమయితే సర్ హ్యూగోనే అతన్ని శిక్షిస్తాడు. అంటే అతను సర్ హ్యూగో ఆర్డరు ప్రకారం పని చేస్తూ ఉంటే తప్ప..

(ఇంకా వుంది)

మావ్ త్సేటుంగ్ ప్రణయాలు

తన మూడవ భార్యకి విడాకులు ఇవ్వవద్దని పార్టీవారు అన్నప్పుడు మావ్ తన నాయకత్వానికే రాజీనామా ఇస్తానన్నాడు!

చైనాలో వ్యవహారదారులు విప్లవాల నాయకులు ఎందరోవలెనే మావ్ త్సేటుంగ్ కూడా ఆడవారి విషయములో బలహీనత చూపిస్తూ వచ్చాడు. క్షణిక ప్రణయాల మాట అలా ఉంచి మావ్ నాలుగుసార్లు పెళ్లి చేసుకున్నాడు. మొదటి వివాహం తలిదండ్రులు ఏర్పాటుచేసినది. మొదటి భార్యకి ఇంతదాకా ఆయన చట్టబద్ధమయిన విడాకులు ఇవ్వనేలేదు. అసలు ఈ భార్య చాలాకాలం క్రితమే చనిపోయిందని చాలామంది అభిప్రాయం. మరొక విశేషమేమిటంటే, మావ్ తన మొదటిభార్య సంగతి రహస్యంగా ఉంచలేపోయినా ఆమెతో శారీరక సంబంధం అసలు ఏర్పరుచుకొనలేదని గట్టిగా చెబుతూ ఉంటాడు, అప్పుడప్పుడు.

చియాంగ్ చింగ్

మావ్ త్సేటుంగ్ నాలుగవ భార్యపేరు చియాంగ్‌చింగ్ (నీలం నది.) ఈమె రాజకీయాలలో ప్రముఖపాత్ర వహిస్తోంది. ఇటీవలే ప్రచురితమయిన ఒక నాయకుల జాబితాలో ఆమె పేరు 17వ స్థానంలో ఉంది.

మావ్ తన నాలుగవ భార్యని 1938 లో పెళ్లి చేసుకున్నాడు. అప్పటినుంచే ఆమె రాజకీయాలలో పైకిరావాలని ప్రయత్నిస్తూ వచ్చింది. వివాహం కాకముందు ఆమె ఒక చిన్నస్థాయి నటి: పేరు లాన్‌పింగ్ (నీలం ఆపిల్) టియన్‌హాక్ అనే రచయిత (సాంస్కృతిక విప్లవంలో ఇతను చాలా విమర్శకి లోనయ్యాడు) సలహాని అనుసరించి ఒక చిత్రంలో చిన్నపాత్ర వేసింది. అసలు చిత్రమే 'ఫ్లాప్' అయినప్పటికీ లాన్‌పింగ్ 'నటి' అనే 'బిరుదు'ని వదులుకోలేదు. బహుశ ఈ రంగంలో పైకివద్దామని కావచ్చు, ఆమె 1934 లో మావి—లియాంగ్ (లేక టాంగ్‌నా) అనే సమీక్షకుడిని వివాహంచేసుకుంది. మంచి ప్రచారం రావాలని ఈమెతోబాటు మరి ఇద్దరుకూడా ఒకేసారి ఒక ఆలయంలో పెళ్లిచేసుకున్నారు. (మూడు వివాహాలూ విరిగిపోయాయి.)

అయితే టాంగ్‌నా ఆమె జీవితంలో ప్రవేశించిన మొదటి పురుషుడుకాడు. ఆమె కళాశాలలో చదువుకునే సమయంలో కళాశాల అధిపతి చావ్‌టాయ్‌మూని ప్రేమించింది. ఆకాలంలో ఆమె పేరు లీ యున్-హో (వ్లవ్ మేఘం కొంగ) చావ్ కళాశాల పని వదులుకుని ట్సింగ్టాక్ విశ్వవిద్యాలయం ఛాన్సెలర్ అయినప్పుడు అతనివెంట అక్కడికివెళ్లి, అక్కడే గ్రంథాలయంలో ఉద్యోగం సంపాదించుకుంది చావ్‌ని పెళ్లిచేసుకుందామనుకుంది. కాని అతని ఉద్దేశాలే వేరు— మరొక నటిని (యూసాన్‌ని) వివాహం చేసుకున్నాడు. ఈ దెబ్బకి తట్టుకోలేక అప్పటి లీయున్‌హో యూసాన్ తమ్ముడితో ప్రణయం ప్రారంభించింది. ఇతని పేరు యూ చి-వెయి (లేక హువాంగ్ చింగ్.) ఇతను మావ్ మంత్రివర్గంలో సభ్యుడుకూడా అయ్యాడు తర్వాత. యూ కూడా పార్టీపనిమీద పీకింగ్ వెళ్లిపోవలసి రావటంతో లీయున్-హో షాంగాయికి వెళ్లిపోయింది.



శ్రీమతి చియాంగ్‌చింగ్.

హో త్సె-చెన్

1937 లో చైనా — జపాన్‌లమధ్య యుద్ధం వచ్చింది. దీనివల్ల యూచి-వెయి, చియాంగ్ చింగ్‌లు ఏకమయ్యారు. (అప్పటికే ఆమె టాంగ్‌నాని వదిలివేసింది) ఇద్దరూ 'విప్లవదంపతుల' కింద యేనాన్‌కి వెళ్లారు. యేనాన్‌లోని లూసుక్ కళాశాలలో చేరింది చియాంగ్ చింగ్. అక్కడే మావ్ త్సేటుంగ్ పరిచయం అయింది. మావ్ త్సేటుంగ్ అక్కడ సాహిత్యోపన్యాసకుడుగా పని చేస్తున్నాడు. అతని మూడవ భార్య హో త్సె-చెన్ కూడా అతనితోనే ఉంది.

యూచీ-వెయి మావ్ నమ్మిన బంట్లలో ఒకడు. తన ప్రియురాలు మావ్ త్సెటుంగ్‌తో ప్రణయం ప్రారంభించటం చూసి తనే తప్పుకున్నాడు. కాని మావ్ తన మూడవభార్యకి విడాకులు ఇవ్వటం కష్టం అయింది. హో త్సె-చెన్‌ని చింగ్‌కాంగ్ షాన్ పర్వతాలలో విప్లవకారుడుగా ఉంటున్న రోజుల్లో పెళ్లి చేసుకున్నాడు. ఆమెకి అన్-యింగ్. అన్-చింగ్ అనే కొడుకులు ఇద్దరు కూడా పుట్టారు. మావ్ అనుచరులకి ఆమెపట్ల ఎంతో అభిమానం. ఒకసారి ఆమె మావ్ ప్రాణాన్ని రక్షించిందిట కూడా.

ఇటువంటి హో త్సె-చెన్‌ని వదిలివేస్తానంటే పార్టీ కమిటీ మెంబర్లు కొందరు అంగీకరించలేదు.

తన మూడవ భార్యకి విడాకులు ఇవ్వవద్దని పార్టీవారు అన్నప్పుడు మావ్ తన నాయకత్వానికే రాజీనామా ఇస్తానన్నాడు.

సెంట్రల్ కమిటీ పెద్దలు ఏమిచెయ్యాలో తెలీక మావ్‌తో రాజీ పడ్డారు — చియాంగ్‌చిన్ ఈ వివాహాన్ని పురస్కరించు

కుని రాజకీయాలలో వేయికి రావాలని ప్రయత్నించరాదని షరతు పెట్టారు.

మావ్ అంగీకరించాడు. చియాంగ్ చింగ్ కూడా అంగీకరించింది. సదవకాశాలు ముందు ముందు రాకతప్పవని ఆమెకి తెలుసు.

సెంట్రల్ కమిటీ పెద్దలు హాలో త్సె — చెన్‌ని రష్యాకి పంపించారు. మావ్ త్సె టుంగ్ ఆడినమాట తప్పకుండా చియాంగ్ చింగ్‌ని రాజకీయాలలో కలుగచేసుకోనివ్వ లేదు. బహిరంగసభలలో ఆమెతో కలిసి కనిపించటానికి కూడా అంగీకరించేవాడు కాడు.

1950_56 ల మధ్య ఆమె రాజకీయాలలోకి ప్రవేశించటానికి ప్రయత్నించింది. సెంట్రల్ కమిటీ సభ్యులు ఈ ప్రయత్నాలని చల్లగా వెడగొట్టారు. "అధ్యక్షుడు మావ్ ఆరోగ్యరక్షణమే నీ కర్తవ్యం" అని తప్పించేసేవారు.

చియాంగ్‌చింగ్ అవకాశం 1964 లో వచ్చింది. పీకింగ్ నాటకాలని సంస్కరించే బాధ్యత ఆమెకి వప్పగించారు. ఆమె చాలా సంస్కరణలనే తీసుకువచ్చింది. అంతటితో ఆగకుండా సాంస్కృతిక విప్లవానికి కావల్సిన దశాలని తయారుచెయ్యడం కూడా మొదలుపెట్టింది.

ఈ విప్లవంలో పతనమయిన వారిలో చాలామంది మావ్‌త్సెటుంగ్‌తో ఆమె వివాహాన్ని ఎదిరించిన సెంట్రల్ కమిటీ సభ్యులు ఉన్నారు.

యాంగ్ కయి—హ్వా

మావ్ త్సెటుంగ్ రెండవభార్య యాంగ్ కయి—హ్వా ఒక పాఠశాల ఉపాధ్యాయుడి కూతురు. ఈ ఉపాధ్యాయుడు మావ్ త్సె టుంగ్ విద్యార్థిగా ఉన్నప్పుడు విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడు అయ్యాడు. త్వరలో మావ్ అతని అల్లుడు అయ్యాడు. చాంగ్ షాలో మావ్ పాఠశాల ఉపాధ్యాయుడుగా ఉన్నంతకాలం వారి వైవాహిక జీవితం సంతోషంగానే గడిచింది. కాని, మావ్ విప్లవ నాయకు డయిపోయాడు. కర్షక విప్లవోద్యమాలని లేవదీశాడు. 1927—28 ప్రాంతాలలో నేషనలిస్టుపార్టీవారు మావ్ తమ్ముడు త్సె-టాన్‌నీ, యాంగ్‌కయి-హ్వాని పట్టుకుని చంపివేశారు.

యాంగ్ విద్యార్థినిగా ఉన్నప్పుడు ఆమెతో పరిచయమున్న సహాధ్యాయినులు కొందరు ఆమె మావ్‌త్సెటుంగ్ రాజకీయసిద్ధాంతాల పట్ల పెద్ద నమ్మకం చూపించేది కాదని అంటారు. ఇరుగు పొరుగు ఆడవారితోనో, చుట్టాలతోనో కబుర్లు చెప్పటం, "మాజాంగ్" అనే ఆట ఆడటం ఆమె అభిమాన వ్యసనాలు. ఆమె ఇంక జీవించి వుంటే మావ్ సిద్ధాంతాలలోని తీవ్రతని తగ్గించి ఉండవచ్చు -మావ్‌కి ఆమె అంటే ఎంత ప్రేమో ఆయన ఆమెని గురించి రాసిన ఒక పద్యం వల్ల గ్రహించవచ్చు.

హొ త్సె-చెన్ 1950 లో చైనాకి తిరిగి వచ్చేసింది. ప్రస్తుతం షెకువాన్ అనే చోట రెండవ కొడుకు అన్-చింగ్‌తో ఉంటున్నదంటారు. మావ్ త్సెటుంగ్‌తో ఎన్నో విప్లవయుద్ధాలలో పాల్గొన్న ఆమె చియాంగ్ చింగ్ స్థితినిగురించి ఏమను కుంటున్నదో...

—ఎరిక్ చో (ఫో. వ. .ఫి)

వార్తలలో వనిత

కాలిఫోర్నియాకి చెందిన శ్రీమతి లూయిస్ ఆర్. ఇవాన్స్ బీహారు క్షామ పీడితుల సహాయార్థం 10 టన్నుల బియ్యం, టన్ను గోధుమ కాలిఫోర్నియాలోని రైతులనుంచి, సహకార సంఘాలనుంచి సేకరించి వాటిని అందజేయడానికి యిటీవల బొంబాయి వచ్చారు.

ఒక భారతీయునిద్వారా శ్రీమతి ఇవాన్స్ బీహార్ క్షామ పరిస్థితి వియాదృచ్ఛికంగా తెలుసుకోవటం జరిగింది. ఆ సంతరం ఆమె ఒక్కరే స్వయంగా పూనుకొని ధాన్యాన్ని సేకరించారు.

బీహర్ అనావృష్టి పీడిత ప్రజల సహాయసంఘం అధ్యక్షులు, సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాష్ నారాయణ్‌ని ఆమె కలుసుకున్నారు.

శ్రీమతి ఇవాన్స్ భర్తృవిహీన. ఈమెకు చిన్న భూమి అభివృద్ధి వ్యాపారం ఉంది. 'ఈ ప్రపంచమంతా ఒకే మానవ కుటుంబం' అన్న భావం ఆమెలో 20 ఏళ్లనాడు శాన్ ఫ్రాన్సిస్కోలో ఐక్యరాజ్యసమితి అవతరించి



నప్పటినుంచీ పెరుగుతూ వచ్చింది. అప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కో మేయర్ ఆ ఉత్సవానికి ఆతిథ్యం ఏర్పాటు చేసి నప్పుడు పనిచేసిన ఉద్యోగులలో శ్రీమతి ఇవాన్స్ ఒకరు.

—తన్మయ్

కె. రామలక్ష్మి

యు. డి, న్యాయశిల్లి

రచయితలలో ఆడ మగ తారతమ్యం లేక ఉన్నది మంచి రచయితలు చెడ్డ రచయితలు—అని నా ఉద్దేశ్యం.

మీరు కైతే కాని 'ఆడవారు' వ్రాయటం లేక, 'వారి పేరు రచనకి జత చేయడం లేక ఆనాడు 'ఆడ' రచయితలని వేరుగా అంటున్నారు.

జి. బి. హెచ్, రాజమండ్రి

'లంకమేత గోదావరి యీత' అంటారు అర్థం ఏమిటి?

ఇది ఆంధ్రభాషా సాంప్రదాయార్థ పదం. పదుల శ్రమకు, తిప్పలు పడిటికి సరిపోయే మాట! మిగిలినదానికి అర్థం పైన మిగిలిన వ్యాఖ్యానాలు దీనికి వాడుతూ ఉంటారు.

. జి, పిఠాపురం

నేడెక్కడ చూసినా రచయితలు, రచయిత్రుల సంఖ్య పెరిగిపోతూంది కారణం?

పత్రికల సంఖ్య పెరగడం. పత్రికల సంఖ్య పెరగడం.

ఎస్. టి. వి, ఖరగ్పూరు

మీరిచ్చే సమాధానాలను బట్టి మీ అభిరుచులని ఆశయాల్ని ఊహించుకోడానికి అవకాశం ఉందంటారా?

అది మీరు చెప్పాలి.

వై. ఆర్. వి. పి, చంద్రపూరు

సమాజం పేదవారికి హాని కల్గిస్తుంది. ధనవంతులకి హాని కల్గించదు. అంటే సమాజంలో డబ్బుకేగాని మనిషికి విలువ ఉండదా?

డబ్బున్నవాళ్ళు, మనుష్యులు కారని మీ ఉద్దేశ్యం? హాని అన్నది అందరికీ సంభవిస్తుంది. సమాజంలో పేదవాడు తన కష్టాలు చెప్పుకోలేక, పెద్దవాడు గొప్పవాడు గుంభనగా అనుభవిస్తాడు. అంతే.

ఎస్. ఎమ్. హెచ్, కడప

మీకు ప్రశ్నలు కార్డు మీద పంపవచ్చా?

నిర్భయంతరంగా పంపవచ్చు.

బి. డి. ఏ, కామారెడ్డి

నేను ఏ పని చేసినా ఎదుటివారు నమ్మేలా చేస్తున్నాను. కాని ఎదుటివారు ససేమిరా నమ్మరు. ఏం చేయాలి?

మీకు నమ్మకం ఉండేలా చేయడం ప్రారంభించండి ముందు.

కె. కె. ఎల్. ఆర్, ఎతెప్పే

మా ఇంట్లో నేను చిన్నవాడిని. మెడిసిన్ చదువుతున్నాను. ఇంట్లో అందరికీ వివాహాలు అయ్యాయి. వారి వివాదాలు చూస్తుంటే వివాహం చేసుకోకూడదనిపిస్తుంది.

వివాహితుల వివాదాలు— ఎవరికి వారికే గాని ఎదుటివారికి సంబంధం ఉండవు. దెబ్బలాడుకోని భార్యాభర్తలు చాలా అరుదు. అంతమాత్రం చేత పెళ్లి అంటే భయపడకూడదు. మీ భార్య అందరి భార్యల లాంటిది ఎలా అవుతుంది?! (ప్రతివాడూ ఇలా అనుకునే యీ బంగారు సంకెళ్లకు, తీయని బంధాలకు, లొంగిపోతుంటాడు తమ్ముడూ.)

వై. వై, కాకినాడ

కట్టింగులు నేర్చుకోవాలని ఉందండి.

బజారులో ఇప్పుడు కట్టింగ్ నేర్పే పుస్తకాలు రకరకాలు దొరుకుతున్నాయి. తెప్పించి పేపరుతో ముందు కట్టింగ్ నేర్చుకోండి. తరవాత బట్ట మీద ప్రయత్నం చేయవచ్చు.

ఎస్. ఎస్, అనకాపల్లి

భార్యా భర్తలు అన్యోన్యంగా ఉంటే తల్లి చూడలేదు. తల్లీ కొడుకులు అన్యోన్యంగా ఉంటే భార్య చూడలేదు. ఏమిటండి ఈ వింత?

విడవమంటే పాముకి, కరవమంటే కప్పకి కోపం అన్న సామెత యీ అవస్థ చూసే వచ్చినట్టుంది. నేర్పరి అయిన అబ్బాయి ఎవరినీ నొప్పించకుండా కాలక్షేపం చేస్తాడు.

ఎస్. ఎల్. ఆర్, మద్రిపాడు

పాఠకుల ప్రశ్నలకు సమాధానం చెప్పడం కంటే వేరు పని లేదా మీకు? 'టైమ్ ఈజ్ మనీ' అన్నారు కదా?

నాకు 'ఆన్సరింగ్ ఈజ్ మనీ' అని ఊహించలేకపోయారు కరణంగారూ! అన్ని పనులలోనూ ఇదీ ఒకటి.

టి. ఎస్. ఆర్, బొబ్బిలి

మీరు చెప్పలేని ప్రశ్న ఏదండీ?

మీరు అడగని ప్రశ్న!

సమాధానాల కోసం రోజూ యింటి దగ్గిర పూజ చేస్తారా?

పూజ చేస్తూ కూర్చుంటే వ్రాయడం ఎప్పుడు?

వై. వి, మహబూబ్ నగరు

జాతిమత విగ్రహయములు దైవనిర్మాణాలా? మానవ నిర్మాణమా?

మానవ నిర్మితాలే. అందుకే అంత సంకుచితంగా ఉంటాయి.

పి. ఎన్, చిట్వేలి

అక్కయ్యా, నాకు రచయితని కావాలని ఉంది. కథలు వ్రాసి కొన్ని పత్రికలకు పంపాను కూడా. కానీ ఒకటీ ప్రచురితం కాలేదు. నాకేదో దిగులుగా ఉంది.

దిగులెందుకు? వ్రాయడం మానకుండా, వ్రాసి పంపిస్తూండడమే, నీ దిగులుకి తగిన విరుగుడు.

కె. ఎమ్, సామిడి

లోకం దుర్మార్గాన్ని మోసాన్ని సహించలేదు. మరి అతిమంచిని కూడా అలాగే సహించలేదెందుకు?

అతి సర్వత్ర వర్జయేత్ అన్నారు— అందుకనే.

ఆర్. బి. యు, కొత్తపల్లి

'శిల్ప' మంటే ఏమిటో? సాహిత్యంలో దాని ప్రాముఖ్యత ఏమిటో?

వ్రాసే పద్ధతి 'శిల్పం' టెక్నిక్. ఎవరికి వారికి ప్రత్యేక తరహా ఒకటుంటుంది. దానికే 'శిల్పం' అని చెప్పుకోవచ్చు. రచనకి హుందాని ఒక వ్యక్తిత్వాన్ని యిస్తుందీ— టెక్నిక్.

ఎమ్. వి. ఆర్. బి, ఉరవకొండ

సమాజం వ్యక్తిని బాధిస్తుందా? వ్యక్తి సమాజాన్ని వేధిస్తున్నాడా?

సమాజమే వ్యక్తి అయితే వ్యక్తే సమాజాన్ని పీడిస్తున్నాడన్నా తప్పులేదు. కాని సమాజం ఏమిటి? ఉండీ కంటికి కనబడనిది కదా! ?

ఆర్. వి. కె, హైదరాబాదు

చింత చచ్చినా పులుపు చావనిదేది?

మధ్యతరగతి!!


వి. ఎన్. ఆర్, నిజాం సాగర్

ఒక ఉన్నత కుటుంబంలో భార్య భర్తను ఎదుటివారి ముందు దూషించితే ఆ ఇల్లాలి నేమనాలి అత్తయ్యా?

నలుగురిలో తమలోని పొరపొచ్చాలు బయట పెట్టి భర్తను అవమానపరిచే భార్య (లేక భార్యను అవమానపరిచే భర్త కూడా కావచ్చు) ఉత్తమ ఇల్లాలూ కాదు, ఉన్నత కుటుంబంలోని వ్యక్తి కాదు అల్లుడూ. ●

మార్పు సహజం

కె. రామలక్ష్మి



అయిదేళ్ల క్రితం నన్ను చూసిన ఓ స్నేహితురాలు ఈ మధ్య రోడ్డు మీద నన్ను చూసి మూర్ఛపోయినంత పని చేసింది. 'అదేమిటోయ్, ఇంతగా మారిపోయావు?' అంటూ ఇది కలా? నిజమా? అన్నట్టు కళ్లు నులుముకొని మళ్లీమళ్లీ చూసింది నన్ను. 'ఏం ఏంమారిపోయాను?' అన్నాను అంతగా మారిపోయానా? అని నాకే అనుమానం వేసింది ఏమో ఎవరు చెప్పకలరు? అయిదేళ్లలో ఆడవానికి పదిహేనుసంవత్సరాల ముదిమి పైబడవచ్చు లేదా, కొందరదృష్టవంతులకి పదేళ్ళు వెనక్కి వెళ్లినా వెళ్లవచ్చు. 'ఇంత ఏం మారిపోయాను అంతగా ఆశ్చర్యం ప్రకటించావు?' అని అడిగాను. 'నెమ్మదిగా అడుగుతున్నావా మైగాడ్'! అని ఆశ్చర్యం ప్రకటించిందా స్నేహితురాలు. 'ఇంతకీ ఆ మార్పు ఏమిటో చెప్పుదూ నస్పెన్సుతో చంపక' అన్నాను విసుగొచ్చి.

'ఇదివరకు రెండు జడలు వేసుకునేదానివి. అంత పొట్టి జుట్టు యిప్పుడు ఒక జడే అల్లేశావు' అంది. 'ఇదా మార్పు' అడిగాను. 'కాదామరి? జాకెట్టు చేతులు పొట్టి అయాయి. పైటచెంగు కురచపడింది. ఇంకా...' అంటూ మార్పుల కోసం వెదకడానికి నన్ను నఖశిఖ పర్యంతం పరీక్షించడం ఆరంభించింది.

నాకీ అమాయకురాలి ఆశ్చర్యానికి నవ్వాలో జాలి పడాలో తెలియలేదు.

కాలంతోపాటు కొద్దిగానో గొప్పగానో ప్రతి జీవీ మారక తప్పదు. మా నాయనమ్మ కాలంలో ముంజేతుల కింద దాకా ఉండేవి జాకెట్టు చేతులు. మళ్లీ ఓ అయిదేళ్ల క్రిందట అదే టాప్ ఫాషనయి కూర్చుంది. జంపరు జాకెట్లు ఈ రోజు కొత్త ఫాషనయినా, అవి చాలా పాతకాలపువని అందరికీ తెలిసినదే. అలాగే మహారాణీ గారి కొంగులాగా నేల జీరాడే పైట చెంగు '45 – 55'ల మధ్య పరమ ఆధునికం అయిపోయింది. రోడ్డు తుడిచే జోకులు కార్టూనులు ఆ రోజుల్లో చాలా వచ్చేవి — ఇలా పైట కొంగుతో. కాని ఈ రోజు చెంగు పొట్టిగా అందంగా వేసుకోవడం ఫాషనయింది. తప్పేముంది?

కాలాన్ని పట్టి మన అలంకరణలో కొద్ది మార్పులు రాక తప్పదు. ఎంత సనాతనాచారపరుడైనా ఆచారం విషయంలో ఈ రోజులలో పర్టుకుపోవడం లేదూ? అలాగే ఫాషన్ల విషయంలోనూ ఉండాలి. అంతేగాని 'నేను పాతకాలపు ఫేషనునే అవలంబిస్తాను' అని నిర్ణయించుకోవడంలో తప్పులేదు గాని, అందరూ అలా ఉండడం లేదని బాధపడకూడదు. రెండు తరాల మధ్య ఈ తేడా ఉండి తీరుతుంది. ఈ మార్పు సహజం అని గుర్తించినప్పుడే మనకీ, మన అమ్మాయిలకీ మధ్య తగువు వుండదు. లేదా ప్రతి క్షణం ప్రతిఘటన తప్పదు.

సహజంగా వచ్చే మార్పులను అసహజ మార్గం ద్వారా (నిరోధించడం) ప్రతిఘటించడం వల్ల చాలా ఇబ్బందులు ఉన్నాయి. అందులో ముఖ్యమైనది పెద్దలకీ పిన్నలకీ మధ్య మనస్పర్థం. 'మా తమ్ముళ్లందరూ జుట్టుపెంచి మన్నగా ముడివేసుకునే వాళ్లు. నువ్వూ 'కుడిమి' పెంచవలసిందే' అని ఏ తల్లి అయినా ఈ రోజు తన కొడుకుని శాసిస్తే — సెలూన్‌కి వెళ్లి క్రాపు చేయించుకోవడం కోసం, సత్యాగ్రహం, నిరసన వ్రతం, ఘెరావో యిత్యాది ఆయుధాలు కుర్రవాళ్లు ఉపయోగిస్తారు. అందులో ఆశ్చర్యంలేదు.

తామరాకుపై నీటిబొట్టులాగా కాలక్షేపం చేయావలసిన పెద్దలు ప్రతి చిన్న విషయంలోనూ కలగజేసుకుని యిటు కించపడటం, అటు పిల్లల అభిమానం కోల్పోడం జరుగుతూంది. చిన్న విషయాలలో కాలానుగుణంగా మసలుతామన్న పిల్లలని అనవసరంగా అడ్డుతగలడం దండుగ. వాళ్లతో మనం వద్దన్నా మార్పు వచ్చి తీరుతుంది. అది మనం రానిస్తే గ్రేస్‌ఫుల్‌గా ఉంటుంది. మనని కాదని వస్తే మనం చేసేది కూడా ఏంలేదు. అందుకే కాలం తెచ్చే మార్పులకి హడలిపోకూడదు. తట్టుకుని నిలబడితే — అవే మళ్లీ మారిపోతాయి. ఏమంటారు?

కుటుంబనియంత్రణ

వనితలు నిర్వహించవలసిన పాత్ర

ఎస్. సరళ

జనాభా సమస్య మనదేశం ఎదుర్కొంటున్నంత తీవ్రంగా ప్రపంచంలో ఇంకే దేశమూ ఎదుర్కోవడం లేదు. మన దేశ వైశాల్యం 12,62,275 చ. మై. అమెరికా దేశపు వైశాల్యం 35,53,890 చ. మై. జనాభా దాదాపు 20 కోట్లు. అమెరికా దేశపు వైశాల్యాన్ని జనాభాను ప్రాతిపదికగా తీసుకుంటే మన దేశపు జనాభా 7 కోట్లకంటె ఎక్కువ వుండడానికి వీలు లేదు. ఇక ఆ దేశ అభివృద్ధి స్థాయిని కూడ ప్రాతిపదికగా తీసుకుంటే ఇంకా ఎన్నో రెట్లు తక్కువగా వుండాలి. కాని ఈనాడు మన దేశ జనాభా 50 కోట్లు. ఈ సంఖ్య క్రీ. శ. 2000 సం. ల నాటికి రెట్టింపవుతుందని అంచనాలు వేస్తున్నారు. అంటే ఇప్పటి 50 కోట్ల మంది నెత్తిన ఇంకో 50 కోట్లమంది ఎక్కి కూర్చుంటారన్న మాట. ఒక్క సంవత్సరం పంటలు పండక పోయేసరికి రష్యావారు విదేశాలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఇక మన దేశ పరిస్థితి ఎంత క్లిష్టంగా వుందో ఊహించుకోవచ్చు. జనాభా సమస్య మనకు విదేశీ దురాక్రమణ కంటె భయంకర సమస్యగా పరిణమించింది.

జనాభా పెరుగుదలను అరికట్టేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటోంది. ఎంతో డబ్బు ఖర్చు పెడుతోంది. కాని మొదట్లో కుటుంబ నియంత్రణ ఉద్యమానికి మన ప్రజలు తగిన ప్రోత్సాహం ఇవ్వలేదు. అందుకు సాంఘికంగా, వైజ్ఞానికంగా మన ప్రజల వెనుకబాటుతనం, ముఖ్యంగా మూఢ విశ్వాసాలు కారణం. దేవుడి మీద భక్తి, మత విశ్వాసాలూ, మూఢ నమ్మకాలు కావు. పాశ్చాత్య దేశాల ప్రజల్లోకూడ యిలాంటి నమ్మకాలు గాఢంగానే వున్నాయి. అయితే ఇట్టి నమ్మకాలు ఆ దేశ ప్రజల అభివృద్ధిని ఎన్నడూ అరికట్టలేదు. ఇవి కాక మన దేశ ప్రజల్లో అనేక గ్రుడ్డి నమ్మకాలు. మూఢ భావాలు వున్నాయి. దేవుడిస్తున్న బిడ్డల్ని కాదనేందుకు మనకు హక్కు లేదని, నారు పోసిన వాడు నీరు పోయక మానడని మనవాళ్ళ నమ్మకం. కాని కోటానుకోట్లుగా పుట్టుకొస్తున్న ఈ దేవుడిచ్చిన బిడ్డలు మన ఆర్థిక వ్యవస్థకు ఎంత భారంగా తయారవుతున్నారో వారు గుర్తించడం లేదు. పిల్లలు పుట్టకుండ వైద్య పద్ధతులు అవలంబించడం 'పాపం' అనే ఒక రకమయిన సెంటిమెంటాలిటీ కూడ మన ప్రజల్లో వుంది. పిల్లలు తక్కువ వుంటే వంశ క్షయం కావచ్చునని కొందరు భయపడతారు. చరిత్రలో మనం చదివే మహారాజులు, చక్రవర్తులు, మహాపురుషుల్లో ఎవరి వంశం శాశ్వతంగా నిలిచింది? ఇవి అర్థం లేని భయాలు. కొందరు కొంటెవారు విశ్వ కవి రవీంద్రనాథ టాగూరు 14 వ వాడుగా పుట్టాడని, మన దేశానికి ఎంతో కీర్తి ప్రతిష్ఠలు తెచ్చాడని, అందువల్ల కుటుంబ నియంత్రణ వల్ల పుట్టవలసిన గొప్పవాళ్ళు పుట్టకపోవచ్చునని, మనదేశానికి గొప్పనష్టం జరగవచ్చునని అంటారు. కాని రవీంద్రుని లాంటి మహామహులు మనదేశానికి ఆర్జించి పెట్టిన కీర్తికంటె మనదేశం సుభిక్షంగా

డాక్టర్ కబుర్లు

ఫెనాసెటిన్ నొప్పిని తగ్గిస్తుందా ?

[illegible] ఫినాసెటిన్ లేక ఎసెటో ఫెనెటిడిన్ అనే మందు గురించి కొంత చర్చ జరిగింది. ఇది చాలా కాలంగా తెలిసిన మందు. ఫినాసెటిన్, కాఫీన్, యాస్పిరిన్‌లు మూడూ ఉన్న మాత్రలనే ఏ. పి. సి. మాత్రలంటారు.

పింక్, తెలుపులాటి, ఆకుపచ్చ రంగులు కూడా వేసి అమ్ముతూ ఉంటారు. మునపటి కాలంలో జ్వరం తగ్గటానికి ఫినాసెటిన్ కలిపేవారు. జలుబుకి కూడా వాడేవారు. అయితే జలుబూ, జ్వరం లేనప్పుడుకూడా ఫెనాసెటిన్ ఉన్న మాత్రలు వాడటం అలవాటయి పోయింది. ఫెనాసెటిన్ నొప్పిని తగ్గించగలదా? సందేహమే. కొంత ఫెనాసెటిన్ కొంత యాస్పిరిన్ కలిపి ఉన్న ఒకమాత్ర పుచ్చుకొనటం కన్నా రెండు యాస్పిరిన్ మాత్రలు తీసుకొనటం మంచిదేమో.

ఫెనాసెటిన్ అధికంగా పుచ్చుకుంటే మూత్ర పిండాలకి హాని కలిగించవచ్చు. ఇది ఇంకా నిర్ధారణ కాలేదు కాని జాగ్రత్తగా ఉండటం మంచిది.

ఎన్నో పేర్లకింద ఏ. పి. సి.



మాత్రలు అమ్ముతారు. పొట్లం మీద చీటి మీద అవుషధాల వివరాలు రాసి ఉంటాయి. చదివి చూడండి!

హెచ్. ఎల్. పార్క్‌సన్ (కాపీరయిటు)


వుండడమే ముఖ్యమని నా అభిప్రాయం. కోట్లానుకోట్ల పసిపాపలు వంటిమీద గుడ్డ, గుక్కెడు పాలు లేక ఘోర దారిద్ర్యం అనుభవించడం కంటె ఒక గొప్ప వ్యక్తి ఆర్జించి పెట్టిన కీర్తి లేకపోవడమే మంచిది. కాని మన దేశజనాభా అదుపులో వుండి దేశపరిస్థితి సుభిక్షంగా మారి పిల్లలందరి అభివృద్ధికి అన్ని అవకాశాలు కలిగినపుడు వారిలో నుంచే ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారు దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొస్తారు. సంతాన నిరోధకపద్ధతులు అవలంబించడంవల్ల శరీర ఆరోగ్యంలో ఏమయినా దుష్పరిణామాలు కలగవచ్చునని కొందరు భయపడతారు ఇట్టి భయాల్ని నివృత్తి చేసేందుకు ప్రభుత్వము వైద్యులు తగిన కృషిచేయాలి. వీరి కృషికి ఇదివరకే సంతాననిరోధక పద్ధతులు అవలంబించిన లక్షలాది ప్రజలు తగు సహకారం ఇవ్వాలి.

మన ప్రజల అసహకార వైఖరివల్ల, వైద్యశాస్త్రంలో వచ్చిన అభివృద్ధివల్ల జనాభా ఇంకా విపరీతంగా పెరిగిపోతూనే వుంది. ఈనాడు మనదేశంలో మరణాల సంఖ్య వెయ్యికి పదహారు కాగా జననాల సంఖ్య 1000 కి నలభై వుంది. పేద దేశంలో పదికోట్లమంది జంటలు (Couples) వున్నారు. వారిలో తొమ్మిది కోట్ల జంటలు (15-45 సం॥ల మధ్య వయస్సువారు) పిల్లల్ని కనగలిగే స్థితిలో వున్నారు. దాదాపు నాలుగుకోట్ల కుటుంబాల్లో ముగ్గురు లేక అంతకంటె ఎక్కువ మంది పిల్లలున్నారు. గర్భనిరోధక ఆపరేషన్లు చేయించుకున్నవారు మొత్తం దేశంలో 20 లక్షలమంది వున్నారు. 20 సం॥ల నిండిన యువతులే పెళ్లి చేసు

కుటుంబనియంత్రణ...

కొనుటకు అర్హులని ప్రభుత్వం శాసనం తీసుకురాబోతోంది. దీన్ని కొందరు ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన పార్లమెంటులోని మహిళాసభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నేటి సమాజంలో కట్నాల బెడదవల్ల, చదువులవల్ల చాలమంది యువతులకు 20 సం॥ల తరువాతగాని వివాహములు అగుటలేదు. అందువల్ల ఈ శాసనాన్ని వ్యతిరేకించవలసిన పనిలేదు. ముగ్గురు పిల్లల తరువాత ప్రభుత్వోద్యోగినులకు ప్రసూతి సౌకర్యం ఇవ్వకూడదనే ప్రభుత్వ ప్రతిపాదన పార్లమెంటులో చర్చకు వచ్చినపుడు దీనిని కూడ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. చదువుకున్నవారు, విజ్ఞానవంతులు అయిన ప్రభుత్వోద్యోగినులే కుటుంబనియంత్రణకు సహకారం ఇవ్వకపోతే ఇంకెవరు ఇస్తారు? ఇలాంటి శాసనం అవసరమేనని నా అభిప్రాయం.

ఈనాడు కుటుంబ నియంత్రణోద్యమ కృషికి ప్రభుత్వమే కాక వ్యక్తులు, అనధికార సంస్థలు కూడ తోడ్పడుతున్నాయి. ఆపరేషన్ చేయించుకున్నవారికి కొంత డబ్బు ఇవ్వడం ప్రభుత్వోద్యోగంలోనివారు ఆపరేషను చేయించుకుంటే వారు విశ్రాంతి తీసుకునే రోజులకు ప్రత్యేక సెలవులు ఇవ్వడం, పత్రికలద్వారాను, సినిమాలద్వారానూ ప్రచారం చేయడం మొదలైన పద్ధతులద్వారా కుటుంబనియంత్రణాన్ని ప్రభుత్వం బాగా ప్రోత్సహిస్తోంది. ఆపరేషన్లు చేయించుకున్నవారికి ట్రాన్సిస్టర్లు ఇచ్చే యోచన కూడ వున్నట్లు వింటున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో సంతాన నిరోధక ఆపరేషన్లు



చేయించుకున్న వారిసంఖ్య 66-67 లో 54,000. రాబోయే 5 సంవత్సరాల్లో భారతదేశంలో ఐదుకోట్లమంది కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించగలరని కేంద్రమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ చెప్పారు. భవిష్యత్తులో జనాభా సమస్య మనదేశానికి గాక మొత్తం ప్రపంచానికే ప్రమాదకరంగా పరిణమించవచ్చు. ఎందుకంటే ప్రపంచంలో ఒక భాగం కరువు కాటకాల్లో మునిగి తేలుతుంటే మరోభాగం చూస్తూ ఊరుకోవడం సాధ్యం కాదు. అందుకే జనాభా పెరుగుదలను అరికట్టడానికి విదేశాలుకూడ సాయం చేస్తున్నాయి.

అమెరికా వారు 100 మిలియన్ల గర్భనిరోధక సాధనాలను (Condoms) ఇవ్వనున్నారు. కుటుంబ నియంత్రణకు తోడ్పడేందుకుగాను 50 మిలియన్ల డాలర్లను అమెరికా కాంగ్రెసు మంజూరు చేయవచ్చునని తెలుస్తోంది. రష్యాకూడ మనకు ఒక కోటి లూప్ లను ఇవ్వబోతోంది.

కుటుంబ నియంత్రణను మధ్య తరగతి వారు, పేదవారే గాక, ధనికులు కూడపాటించాలి. లేనియెడల ఈ నాటి ధనవంతులు, రేపటి మధ్యతరగతివారు, ఆ తరువాత పేదవారుగాను మారవచ్చును. అధిక సంతానం వల్ల పురుషులు ఆర్థికంగా యిబ్బందులకు లోనయితే, స్త్రీలు ఆర్థికంగానే కాక శారీరకంగా కూడ నష్టపోతారు. ఆరోగ్యం కరువవుతుంది. పిల్లలమీద మమత, అనురాగాల స్థానంలో కోపం, విసుగు అలుముకొంటాయి. పిల్లల పెంపకం సరిగా సాగక బిడ్డలు దుర్వర్తనులుగా మారుతారు. అందువల్ల బాధ్యత గల తల్లులుగా స్త్రీలు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించి పాటించాలి. కుటుంబ నియంత్రణ గురించి తోటి స్త్రీలకు బోధించాలి. దానివల్ల కలిగే మేలును గూర్చి నచ్చచెప్పాలి. మహిళాసమాజాల్లో పని చేసేవారు కుటుంబ నియంత్రణ ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు ఉద్దేశించబడ్డ ఏ శాసనాన్నయినా శాసనసభల్లోని మహిళా సభ్యులు బలపర్చాలి. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ వ్యాప్తికి స్త్రీలు సహకరించాలి. జనాభా సమస్యను పరిష్కరించుకోకపోతే మన దేశానికి ముక్తి లేదు. ●

కుమారి యర్రమల్లి సుశీల

కుటుంబనియంత్రణ - దాని ఆవశ్యకత

మన దేశములో ముఖ్యమైన సమస్య కుటుంబ నియంత్రణ. దీనిని పరిష్కరించ వలెనన్న కొన్ని మార్పులు ముఖ్యముగా పల్లెలలో చైతన్యము తీసుకొని రావాలి.

ప్రభుత్వము అమలు జరుపుచున్న కుటుంబ నియంత్రణ పథకములు, కార్యక్రమములకు కొంత అంతరాయము, అవరోధము, పల్లెలలో కనబడుచున్నవి. ఈ పథకములు ప్రభుత్వపు ఉద్యోగస్థులు అమలు జరుపవలెనన్న కొన్ని సమస్యలు ఎదురవుచున్నవి.

మొదటిది 'మూఢ నమ్మకములు.' 2. ఈ కార్యక్రమములపై పూర్తి విశ్వాసము కలుగక పోవుట 3. చదువు వారిలో లేక పోవుట 4. అవమానము 5. ఆర్థిక సమస్య.

1. మూఢ నమ్మకము :— పల్లెలలోని స్త్రీలకు, భగవంతుడు ఇచ్చిన సంతానము అరికట్టుట పాపము అని వారి మూఢ నమ్మకము.

2. విశ్వాసము :— ఆపరేషన్లు చేసిన పురుషులకు, లూపులను ధరింప చేసిన స్త్రీలకు ఇతర్రా ఆనారోగ్యము కలిగిన ఈ కుటుంబ నియంత్రణ కార్యక్రమము మూలమున వచ్చినదని చెడు ప్రచారము.

3. నిరక్షరాస్యత :— ముఖ్యముగా మన పల్లె ప్రజలు నిరాక్షరాస్యులైనందువలన వారికి ఈ ప్రచారమువలని సరియైన జ్ఞానము కలుగుటలేదు.

4. అవమానము :— పల్లెలలోని స్త్రీలు ముఖ్యముగా ఈ కార్యక్రమములు అవలంబించిన గ్రామములో 'అవమానము', సిగ్గు, వచ్చునని ముందుకు రాలేక పోవుచున్నారు.

5. ఆర్థిక సమస్య :— స్త్రీలు యూపులను ధరించికొనిన, పురుషులు ఆపరేషన్లు చేసుకొనిన వారికి కొంతకాలము వరకు వారి కుటుంబమునకు ఆర్థిక స్థోమత కలుగ చేసుకొన లేనని వారి ఉద్దేశ్యము.

ఈ సమస్యలను సరిదిద్ది వారిని విజ్ఞానవంతులుగ మార్చాలి. ప్రస్తుతము ఉన్న పథకములు పట్టణవాసులకు అనుకూలముగ యున్నవి. ఆ విధముగా కాకుండా ప్రతీ మారుమూలల పల్లె గ్రామముల ప్రజలకు ప్రచారము జరిగేటట్లు వారి మూఢ నమ్మకములు పోగొట్టి విశ్వాసము కలిగేటట్లు చేస్తూ వారికి ఆరోగ్య, ఆర్థిక సదుపాయములు చేకూరుస్తూ యుండవలెను. వీటియందు ప్రభుత్వపు ఆరోగ్య సిబ్బంది తగిన ప్రచారము గ్రామ గ్రామములకు, వాడ వాడలకు అందజేయాలి.

ప్రతి పల్లెవాసులకు ఈ రేడియో ప్రసంగములు, చిత్ర ప్రదర్శనములు, కరపత్రములు, పోస్టర్లు, అందుచున్నట్లు చూడవలెను.

నిరక్షరాస్యులకు వీటియందు జ్ఞానము కలుగునట్లు సామూహిక చర్చలు, ప్రత్యక్ష ప్రదర్శనములు విఫలయూవమున, హాస్య సంఘటనల రు సముచ పాటలు, నాటికల రూపమున విజ్ఞాన వంతులుగ చేయుటకు ప్రచారము చేయుటకు గట్టి చర్య తీసుకొనవలెను.




అంతేకాకుండా ఈ కార్యక్రమమును ఎవరు అమలు జరుపుచున్నారో వారికి, నియమిత కాలమునందు, ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ గావించవలెను.

ప్రస్తుతం మహిళలలో జ్ఞానము కలిగించాలంటే ప్రభుత్వం ఉద్యోగినులు, ఉద్యోగస్థులు కాకుండా ప్రతీ గ్రామమునందు గ్రామ పెద్దల సహకారము కావలసి ఉంటుంది. ప్రస్తుతము ఈ గ్రామ పెద్దలు పురుషుల యందు సహకరించుచున్నారు. కాని స్త్రీలకు ప్రత్యేకముగా ప్రతీ గ్రామములో పలుకుబడి గల ఒక స్త్రీకి గౌరవార్థము కొంచెము వేతనము ఇచ్చి ప్రచారమునకు పనికివచ్చే విజ్ఞానము వారిలో కలిగించి ఆమె ద్వారా ఉద్యోగస్థుల సహకారముతో స్త్రీలలో ప్రచారముచేయుటకు వీలగును.

ఇంకను మహిళలకు కుటుంబ నియంత్రణపై జ్ఞానము కలిగించాలంటే ప్రస్తుతపు విధానములేకాకుండా వారికి ప్రత్యేక సమావేశములు, చిత్రప్రదర్శనములు చూపుటకు ఈ ప్రసంగములు చేయుటకు ప్రత్యేక స్థలములు స్త్రీలకు నిర్ణయించి వారికి అందుబాటులోనే ఈ కార్యక్రమములు జరిపించాలి. పైగా ఉద్యోగస్థులు సామూహికముగా గ్రామములకు వెళ్ళి సమాచారమును ఎక్కువమందికి అందచేసేటట్లు చేయవలయును. స్త్రీలు పై గ్రామములకి వచ్చుటకు వీలుపడదు. కనుక ఎచ్చట కచ్చట ప్రచారకేంద్రములు, కుటుంబ నియంత్రణ కేంద్రములు ఏర్పాటు చేయవలెను. ఈ కుటుంబ నియంత్రణ కార్యక్రమములు హెచ్చుగా జరిపించిన ఉద్యోగస్థులకు తగు ప్రోత్సాహము, ప్రమోషన్ల మూలమునగాని, పారితోషికమునగాని ఇచ్చి వారిని ఉత్సాహపరిచి, ప్రోత్సహించవలెను. ఈ పైన పేర్కొనబడిన విధముగా అభివృద్ధి జరగాలంటే ప్రజలకు, ఉద్యోగస్థులకు సన్నిహిత సంబంధం ఏర్పడునటుల ప్రోత్సహించాలి. ●

మీ కుటుంబ ఆరోగ్యముకోసం విటమినులు మరియు ఖనిజములు అవశ్యకం.

ఇవి చాలినన్ని వారికి లభించుచున్నవా?



క్రొత్త విమ్‌గ్రన్® మల్టిపుల్ విటమినులు-ఖనిజముల బిళ్లలు!

విటమినులు మరియు ఖనిజముల లోటు మీ కుటుంబ ఆరోగ్యమును పాడుచేయును. అలసట, జబ్బు, ఆకలి మందం, నీరసము, చర్మ వ్యాధులు మరియు పళ్ల జబ్బులు...ఇవి ముఖ్యావశ్యకమైన విటమినులు మరియు ఖనిజముల లోటు వల్ల సామాన్యంగా సంభవించుచుండును. ఎంతో జాగ్రత్తయైన శ్రద్ధతో యోచించి తయారుచేయబడు ఆహారములందు సహితము ఇంకా ఈ విటమినులు, ఖనిజములను గురించి తరుచు లోపం కలుగును. ఘనమైన, పుష్టికర ఆహారమంతయు సంతులితమైన ఆహారము కానేరదు. అనేక విధాల ఆహారములందు విటమినులు ఖనిజముల లోటు వుండును, అట్టి సందర్భంలో మీ కుటుంబము ముఖ్యావశ్యకమైన విటమినులు, ఖనిజములు అన్నియు — సరియైన మోతాదులలో పొందుచున్నారని మీరు ఎట్లు నిర్ధారణ చేసుకోగలరు ?

మీ కుటుంబములో ప్రతి ఒక్కరికిన్ని ఈ ముఖ్యావశ్యకమైన పుష్టికర పదార్థములను వారికి కావలసిన మోతాదులలో రూఢిగా లభించుచుండుటకు వారికి విమ్‌గ్రన్-స్క్విబ్ మల్టిపుల్ విటమినులు - ఖనిజముల బిళ్లలను ఇవ్వండి. రోజుకి ఒక్కటి ఈ ఆరోగ్యకరమైన అలవాటును నేటి నుండియే ఎందుకు ప్రారంభించగూడదు ?

విమ్‌గ్రన్‌తో పదకొండు ముఖ్యమైన విటమినులు, ఎనిమిది ఖనిజములు సరియైన మోతాదులలో వున్నవి. ఎఱ్ఱని రక్తకణములను వృద్ధిపరచి, శక్తిని కలిగించుటకు ఐరన్, ఎముకలను, పళ్లను దృఢముగా నుంచుటకు కాల్షియమ్, జబ్బును నిరోధించే శక్తిని బలపరచుటకు విటమిను సి, మంచి నేత్ర దృష్టికి మరియు ఆరోగ్యవంతమైన చర్మమునకు విటమిను ఎ, ఆకలిని పుట్టించి అంతర్శక్తిని పెంపొందించుటకు విటమిను బి12, అంతేగాక మీ కుటుంబ ఆరోగ్యము నిమిత్తం అవసరమైన ఇంకా ఇతర ముఖ్యమైన పుష్టికర పదార్థములు గలవు.

విమ్‌గ్రన్ ఒక్క బిళ్ల ఖరీదు సుమారు 13 పైసలు మాత్రమే. మీ కుటుంబ ఆరోగ్యము కోసం నిజంగా బహు స్వల్ప ఖర్చు. ఈ దినమే విమ్‌గ్రన్ కొనండి — ప్రతి దినమూ విమ్‌గ్రన్ తీసుకోండి.

విమ్‌గ్రన్®

విమ్‌గ్రన్ ఒక్క బిళ్లే
దినమునకు
మీకు పుష్టికరం

ఈ. ఆర్. స్క్విబ్ & సన్స్, ఇన్కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు చిహ్నం; దీని రిజిస్టర్డ్ ఉపయోగదారులు కరంచంద్ ప్రేమ్‌చంద్ ప్రైవేట్ లిమిటెడ్.

SQUIBB® SARABHAI CHEMICALS

Shilpi SC 256 TEL

భార్య ఉపదేశం విని దైవభక్తుడైన మహాకవి

మధ్యరాత్రి వేళ. యమునా నదీతీరం వెంబడే ఒక యువకుడు అతివేగంగా నడిచి వెడుతున్నాడు. గ్రామం చేరుకోగానే ఒక మేడ ముందు ఆగాడు. తలుపువేసి ఉంది. లోపల దీపం వెలుగు ఏదీ కనిపించటం లేదు. అందరూ నిద్రలో మునిగి ఉన్నారు.

యువకుడి ముఖం మీద చిరాకు కని పించింది. ఇటూ అటూ చూశాడు. మిద్దె మీది కిటికీ ఒకటి తెరిచి ఉంది. అంతే కాదు, దానిలోనుంచి తాడు ఒకటి వేళ్ళాడు తోంది. ఆత్రంగా దానిని పట్టుకుని పయికి ఎక్కటం ప్రారంభించాడు.

ఈ యువకుడి పేరు తులసీదాసు. ఇది జరిగి నాలుగు శతాబ్దాలు కావస్తోంది. అతను వివాహితుడు. భార్యపేరు రత్నావళి. చాలా అందగత్తె. తులసీదాసు ఆమెని విడిచి పెట్టలేక పోయేవాడు. ఎంత చిన్న ఎడబాటు అయినా సహించలేక పోయేవాడు. రెండు రోజుల క్రితం యమునా దక్షిణ తీరం మీదనున్న గ్రామానికి వెళ్ళవలసి వచ్చింది. అతను లేని సమయంలో మామగారు వచ్చి రత్నావళిని పుట్టింటికి తీసుకుపోయాడు. రాత్రివేళ రాజాపూర్‌కు తిరిగి వచ్చిన తులసీదాసు భార్య ఇంట్లో లేకపోవటం చూసి అప్పటికప్పుడే పక్కనే ఉన్న మామగారి ఊరికి బయలుదేరాడు. ఇంటిలోకి చొరబడిన తులసీదాసు భార్యనిలేపి, 'రత్నావళీ, నువ్వు చాలా తెలివిగలదానివి! నేనొస్తానని తెలిసి కిటికీ బయట తాడు వేళ్ళాడదీశావు!' అన్నాడు ప్రేమతో. రత్నావళి ఆశ్చర్యపోయింది. కిటికీ దగ్గరకి వెళ్ళి చూసింది. అమాంతం ఒక్క కేక వేసింది. అది తాడుకాదు, పాము!

'ఏమిటీ సాహసం! ఇంత రాత్రివేళ ఇక్కడికి రాకపోతే ఏమిటి, ఇలా ఇంట్లోకి చొరబడటం ఏమిటి! శల్య మాంసాలపయిన ఈ వెర్రిప్రేమ ఫలితం ఏమిటో తెలుసా? ఇంత శ్రద్ధ భగవంతుడి మీద చూపిస్తే ఎంతో మంచిది!' అని చివాట్లువేసింది రత్నావళి. ఈ మాటలు తులసీదాసు జీవితాన్నే మార్చి వేశాయి.

తులసీదాసు క్రీ. శ. 1532లో ఒక కనోజ్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. దుర్ముహూర్తంలో జన్మించాడని తల్లిదండ్రులు అతన్ని వదిలివేశారు. ఒక సాధువు అతన్ని పెంచాడు.

రత్నావళి మాటలతో మారిన తులసీదాసు దైవభక్తి క్రమంగా అధికం అవుతూ వచ్చింది. ఒకరాత్రి శ్రీరాముడే అతనికి కలలో కనిపించి వాల్మీకి వలె తనూ రామాయణం రాయాలని చెప్పాడుట. రామాజ్ఞ ప్రకారం తులసీదాసు 1574 సంవత్సరం రామనవమినాడు రామాయణ రచన ప్రారంభించాడు. రచన ప్రారంభం అయోధ్యలో జరిగింది. ముగింపు కాశీలో అయింది. తన కావ్యానికి తులసీదాసు 'రామ చరిత మానస్' అని పేరు పెట్టాడు. అంటే శ్రీరాముని జీవిత మానససరోవరం అని అతని ఉద్దేశం.

—ఎస్.

తల్లులే పిల్లలను హత్య చేస్తారా?...

ఇటీవల ఒక అమెరికన్ మనశ్శాస్త్రజ్ఞుడు డా. స్టీవెన్ ఎ. మియర్స్ చిన్న పిల్లల హత్యల గురించి కొంత పరిశోధన చేశాడు. ఈ పరిశోధన 25 సంవత్సరాలుగా చేసినది. 'శిశువుని చంపటం చాలా తేలిక,' అంటాడు డా. మియర్స్. 'సాధారణంగా ఈ పని గృహంలోనే జరుగుతూ ఉంటుంది. సాక్ష్యాలు ఉండవు. అసలు వారు పుట్టినట్లే ఎవరికీ తెలియని పిల్లలు ఎంతమంది హత్యకి లోనవటం లేదు? నిరుపేద కుటుంబాలలో పుట్టినవారూ, అంగవయికల్యం కలవారూ అధికంగా హత్య చెయ్యబడతారు. ఈ సంగతి తెలిసిన చాలా మంది ఉదాసీనంగా ఉండిపోతూ ఉంటారు.'


ఇవి బయటపడటానికి చాలా కారణాలు ఉంటాయి—పశ్చాత్తాపం. మతి చలించటం వల్ల ఏర్పడిన ఆవేశంలో తమ నేరాన్ని చెప్పుకొనటం, కుటుంబంలో ఇతరుల సాక్ష్యం కొన్ని.

డాక్టర్ మియర్స్ 83 శిశు హత్యలని పరిశోధించాడు. ఈ హత్యలని 71 మంది చేశారు. చనిపోయిన బిడ్డలలో 23 శాతం సంవత్సరంలోపు వారు; 25 శాతం 1–3 సంవత్సరాల మధ్యవారు.

హత్యలలో 60 శాతం తల్లిదండ్రులలో ఒకరు చేసినవి. తల్లులు మాత్రం 83లో 20 బిడ్డలని చంపివేశారు. 'అందరూ తల్లులూ తమ బిడ్డలని గాఢంగా ప్రేమిస్తారనే నమ్మకానికి ఇది విరుద్ధంగా ఉంటుంది. బాధాకరంగా ఉంటుంది,' అన్నారు డా. మియర్స్ ఒకసారి.

ఈ పరిశోధనల వల్ల తెలిసిన మరొక విషయం ఏమిటంటే, పిచ్చివాళ్ళ హత్యకి కారణాలేమిటో సరిగా బయటపడవు. 10 శాతం దాకా హత్యకి హేతువే కనుక్కోలేక పోయారు డా. మియర్స్.

—ఆన్ హోనిగ్ (ఇన్ఫా)



సీరియల్

కె. రామలక్ష్మి

జరిగిన కథ

కళ్యాణి సిద్ధాపురం హాస్పిటల్లో డాక్టరు. ప్రిన్సిపాల్‌కి పేచీ ఆయనకు సంతకాల గొడవే ఎక్కువ. మతి చాంచల్యంతో ఓ పిల్లవాడ్ని హత్య చేసిందన్న నేరారోపణపై, పోలీసు ఉద్యోగి రామయ్య కళ్యాణి దగ్గరకు తీసుకొచ్చాడు. కళ్యాణి ఆమెని పరీక్షించింది. ఆమె పేరు సరళ. పిచ్చిలో సుద్దులవుతూ చిన్నపిల్లలా కబుర్లు చెప్పుకుంటోంది! కళ్యాణి ఆమెమీద ఎంతో జాలిపడింది. స్నేహితురాలు లాయరు శాంత సహాయాన్ని కోరింది. ఇద్దరూ కలిసి సరళని చూడ్డానికి పిచ్చాసుపత్రికి వెళ్లారు. కాని సరళ దగ్గర్నుంచి ఎక్కువ వివరాలు సేకరించలేకపోయారు. శాంత ఆమె తరఫున కోర్టులో వాదించడానికి సన్నాహాలు చేస్తుంటుంది.

3

జనం వెళ్లిపోగానే శాంత, డాక్టరు కలిసి పిచ్చిదానిదగ్గరకి వెళ్లారు.

'నీకేం భయంలేదు. నువ్వు తిరిగి మామూలు మనిషివి అయేలా చేసే భారం మాది. నీ గురించిన వివరాలు చెప్పు.' అని చిన్నపిల్లను బతిమాలినట్లు బతిమాలి అడిగారు. నవ్వని నవ్వు నవ్వింది వెలితి నడిచిన ముఖంలో.

'నాకేం తెలియదు నేనేం చెప్పలేను' అంది. ఆ మాటలు మాతిలోంచి వచ్చినట్టే ఉన్నా స్పష్టంగా ఉన్నాయి నిస్పృహోయిత ధ్వనిమ్స్పాయేగాని అర్థంకాని పిచ్చిమాటల్లాగా లేవు.

'ఈమె పిచ్చిది కాదన్న కళ్యాణి మాటల్లో అర్థం లేకపోలేదు' అనుకుంది శాంత.

'ఇన్నాళ్ళూ జరిగింది మర్చిపో ఇప్పుడు నీ జీవితం కొత్త చిగురు తొడుగుతుంది కొద్దిగానయినా వివరాలు చెప్పకపోతే మేం ఏం చెయ్యగలం చెప్పు' అడిగింది శాంత.

నవ్వుకున్న పమిట చెంగు సరిగ్గా సర్దుకుంది పిచ్చిది. 'జరిగినది మరిచిపోయాను. అందుకే పిచ్చిదాన్నయి హాయిగా బతుకుతున్నాను. నష్టం ఆడక్కండి' అంది.

'పోనీ ఆ పంతులెవరో చెప్పు.' అంది కళ్యాణి.

'అతనా...అతనా...' అంటూనే ఒళ్లో ముఖం దాచేసుకుని ఏడ్వడం ప్రారంభించింది పిచ్చిది.

'నువ్వు చెప్పాలి అతన్ని మేం తీసుకురావాలి అప్పుడే ఈ కేసు మనం గెలవగలం' అంది శాంత.

'మా ఊరు కోవెలకివెళ్లి అడగండి. అక్కడందరికీ తెలుసు' అంది పిచ్చిది.

'నీ పేరేమిటి?' హఠాత్తుగా అడిగింది శాంత దానికి సమాధానంగా నవ్వేసి ఊరుకుంది పిచ్చిది. పిచ్చిదాన్ని తిరిగి హాస్పటల్‌కి తీసుకువెళ్లిపోయారు పోలీసు వాన్‌లో. శాంత, డాక్టరు కళ్యాణి కేసు విషయాలు చర్చించుకుంటూ కోర్టు ఆవరణంలోని కారు దగ్గరికి వచ్చారు.

'ఆ వూరు వెళ్లి మనం ఎలాగేనా పంతులు ఎవరో ఆరాతీసి తీసుకురావాలి' అంది శాంత.

'అదో చిన్న పల్లెటూరు. ఇక్కడకేమంత దూరంకాదు. కార్లో ఒకపూట వెళ్లి వద్దాం' అంది కళ్యాణి.

శుక్రవారం ఉదయం పిక్నిక్‌గా ఆ ఊరు వెళ్లిరావాలని నిర్ణయించుకున్నారు. ఇంకా ఇద్దరు స్నేహితులు కూడా ఉంటే బాగుంటుందని నిశ్చయించుకున్నారు.

ఆ రోజు సాయంత్రం లాయరు శాంత రాజమండ్రికి ప్రయాణం అయింది డాక్టరు కళ్యాణిమటుకు లాయరు దగ్గర అరువు తెచ్చుకుని కేసుని గురించి ఆలోచించడం ప్రారంభించింది నిజానికా పిచ్చిదాన్నిగురించి విన్నది మొదలు ఓ క్షణమైనా ఆమె సంగతి మరిచి తిరగడంలేదు డాక్టరు ప్రతి రోజూ హాస్పిటల్ రౌండ్సులో పిచ్చిదాన్ని ఓసారి చూసిరావడం ముఖ్య కార్యక్రమం అయింది. శాంత ఎప్పుడు తిరిగివస్తుందా: ఎప్పుడా ఊరు వెళ్లివద్దామా అన్న ఆత్రుతతో అసలు కాలంగడవనట్టుగా ఉంది డాక్టరు కళ్యాణికి. సోమవారం వెళ్లిన శాంత లక్ష్మివారానికి తిరిగి రానేవచ్చింది.

'అమ్మాయి, నీ ఫ్రెండు కొన్ని పందల సార్లు ఫోనుచేసి ఉంటుంది నీ కోసం. లక్ష్మివారం వస్తానని చెప్పలేదా?' ఊరు నుంచి తిరిగిరాగానే శాంత తల్లి అడగడంతో నవ్వుకుంది.

'తెలుసమ్మా. అయినా ఒక ముఖ్యమైన కేసు జరుగుతూందిక్కడ. దానివిషయమై చేసిఉంటుంది' అంది నవ్వుతూ.

స్నానాదులు ముగించి కళ్యాణికి ఫోను చేసింది 'ఏమైంది? అన్నిసార్లు ఫోను చేశావుట?' అడిగింది. 'నువ్వు అన్న

కైమకి వస్తావో లేదో అని' అంటూ నవ్వేసింది కళ్యాణి.

'అంతేకదా. మరి ఉండనా?' అని ఫోను పెట్టేయబోయిన శాంతను ఆపి,

'మూడు రేపు ఏడున్నరకల్లా బయలుదేరుదాం. నువ్వు సిద్ధంగా ఉండు. నేను మన ఫ్రెండ్సుని ఎక్కించుకుని వచ్చేస్తాను. సరేనా?' అడిగింది. 'అలాగే. అయితే ఆమెని చూశావా?' అడిగింది శాంత. 'చూశాను. రోజూ వెడుతూనే ఉన్నాను. బాగానే ఉంది. ఏమిటో మరీ అంత వేకెంట్‌గా కనపడ్డం లేదిప్పుడు... బహుశా నాకు అలవాటై పోయిందంటావా?' అడిగింది కళ్యాణి.

'వేకెంట్ ఏమిటి నీ ముఖం. ఏదో పరిస్థితుల ప్రభావం వల్ల అలా తయారైంది గాని, ఆవిడ పిచ్చిది కానే కాదు కళ్యాణీ. పిచ్చిదైతే అలా మాట్లాడగలదంటావా?... ఎందుకూ రేపు ఏదో ఒకటి తేలుతుందిగా. బై...' అంటూ శాంత ఫోను పెట్టేసింది.

ఉదయం ఎప్పుడవుతుందా అని యెదురు చూస్తూ కూర్చుంది కళ్యాణి. 'అమ్మాయి నీకోసం ఎవరో వచ్చారు' అనేదాకా అలా ఊహల్లో మునిగి కూర్చుంది కళ్యాణి.

* * *

తారు రోడ్డు అయిపోయింది. కంకర రోడ్డూ అయిపోయింది. కారు మట్టి రోడ్డునుపట్టి పోతూంది. ఏ ఒక్క బస్సు కారుని దాటి వెళ్ళినా దుమ్ము మేఘం లేచి ఊపిరి సలపనివ్వడం లేదు. తొమ్మిది దాటుతూంది. కాని ఎండ అప్పటికే తీక్ష్ణంగా వుంది. దారిలో అందరినీ అడుగుతూ ప్రయాణం సాగించడంవల్ల టైము కలిసి రావడం లేదు. తుని దాటి పది మైళ్ళు వచ్చేసరికి సన్నటి ఏరు వస్తుంది. ఆ రోడ్డు వెంట బస్సులు వెడతాయి. ఆ ఏరు దాటి మరపనపడి పోతే అదే నందూరు అని చెప్పాడో ఆసామీ. అవే కొండగుర్తులు పెట్టుకుని కారు తోలుతూ౦ది కళ్యాణి. పశువుల మందలు, రెండెడ్ల బళ్ళు, జట్కాలూ, ఉండీ ఉండీ బస్సులు ఇంకా ఎదురవుతూనే వున్నాయి.

ఏరు వచ్చింది. కాని అది ఏరా కాదా అన్న అనుమానం ఎవరికేనా కలిగితీరుతుంది. మందులోకి కూడా నీళ్ళులేవు ఆ ఏటిలో. కారుని సునాయాసంగా దాటించేసింది కళ్యాణి. అందరిలోనూ కొత్త ఉత్సాహం పుంజుకుంది. ఏదో సాధించబోతున్నాం అన్న నరదాతో ముందుకి సాగారు.

నందూరు చాలా చిన్న ఊరు. ఈ రోజుల్లో చాలా చిన్న చిన్న ఊళ్ళలో ఉంటున్న పాటి సౌకర్యాలు కూడా ఉన్నట్లు లేదు! సన్నని మట్టి వుంటే రోడ్డు. పశువులూ, రెండెడ్ల బళ్ళూ నడిచి నడిచి ఈ రోడ్డు మెత్త పడిపోయింది. మెత్తని పొడిమట్టిలోకి కారుచక్రాలు దిగేసరికి ఎక్కడలేని దుమ్ము పైకి లేచింది. నిండుగా జేబురుమాళ్ళు ముక్కుకి అడ్డు పెట్టుకున్నారు కారులో వాళ్ళు.

'ఈ లేటున ఇక ఊరెలా వుంటుందో?' అంది తల తిప్పకుండానే కళ్యాణి

'పొలిమేర ఇలా వుంటుంది. బహుశా ఊరు క్లీన్‌గానే ఉంటుందేమో!' అంది శాంత.

కారు ఇంకా కొంత దూరం పోయేసరికి మనుషులు ఎదురు రావడం ప్రారంభం అయింది.

'ఈ పందుల మందలు తోలడం చూస్తూంటే నాకు 'లాంబ్' పద్యం జ్ఞాపకం వస్తుంది' అంది శాంత.

'బాగుంది లాయరుకి కవిత్వం కూడానా!' దారిమీద నుంచి కన్ను తిప్పించకుండానే వేళాకోళం చేసింది కళ్యాణి.

'క[illegible] రోజాలో' కళ్యాణి



ఆడది

కూడా కవిత్వం చెప్పేది శాంతా' అంది డాక్టరు స్నేహితురాలు.

'ఆ రోజులు పోయాయి...' అంటూనే బలం అంతా ఉపయోగించి బ్రేకు వేసింది కళ్యాణి. దారి ప్రక్కగా పోతున్న పందుల మంద హఠాత్తుగా రోడ్డుకి అడ్డంతిరిగింది.

'ఏమిటే అంతా పొగ కమ్మినట్టు కనిపిస్తోంది. ఇళ్లు కాని అంటుకుపోలేదు కదా కొంప తీసి!' అంది శాంత పక్క కూర్చున్న ఒక స్నేహితురాలు.

రోడ్డుకి అటూ ఇటూ పాకలు రావడం ప్రారంభం అయింది. ఒకచోట అయిదారు పాకలు వలయంలాగా వున్నాయి. మధ్యన ఆవంలో కుండలు కాలుతున్నాయి.

'కుమ్మరి కుండలు కాలుస్తున్నాడు. అదే ఆ పొగ.' అంది శాంత.

'అయితే పల్లెటూరులాగా వుంది కదూ!' అంది స్నేహితురాలు రోడ్డు పక్కల కన్పిస్తున్న పాకల తిన్నెల మీద సాగుతున్న పనులు ఆసక్తంగా చూస్తూ.

గాజుల సెట్టి మల్లారం సర్దుకుని బుజానికి ఎత్తుకుంటున్నాడు.

కోళ్ల కావిడి బుజానికివేసుకుని ఆత్రంగా పరుగెడుతున్నట్టు నడుస్తూ పోతున్నాడో మనిషి.

ఇవేమీ పట్టనట్టు పిల్లలు హాయిగా మట్టిలో ఆడుకుంటున్నారు. వాళ్ల తల మీద నూని నిగనిగ మెరుస్తోంది, ఆ ఉదయపు ఎండలో.

కారు కెదురుగా మర్రిచెట్టు వచ్చింది. దానితో కారు ఓ పక్కకి ఆపింది కళ్యాణి. మర్రిచెట్టు చుట్టూ గచ్చుతిన్నె ఉంది. ఎవరెవరో కూర్చుని కబుర్లు చెప్పుకొంటున్నారు. ఒక పక్కగా ఊరిమంగలి కూర్చుని తన పని తాను కానిస్తున్నాడు. మర్రిచెట్టు ఎదురుదారి తిన్నగా సాగి కన్పిస్తోంది. ఆ పుంత చివరంటా చూస్తే ఎత్తుగా ఉన్న కొండలు కన్పిస్తున్నాయి. వాటిని పొగ మేఘం కప్పింది.

పలకరిస్తే పలుకుతాడని తోచిన ఒకాయన దగ్గరకి వెళ్ళి ఆగింది కళ్యాణి.

'ఏమండీ ఈ ఊళ్లో దేవాలయం ఎటు ఉంది?' ఎంతో మర్యాదగా అడిగింది.

'ఎటునుంచి తమరి రాక?' ఎదురు ప్రశ్న వేశాడాయన.

'మేం వైజాగ్‌నుంచి వస్తున్నాం.' సమాధానం చెప్పింది కళ్యాణి ఇంతట్లో కార్లోని అందరూ దిగి కళ్యాణి పక్కకి చేరారు. ఇంతమంది ఆడవాళ్లని చూసి ఏమను కున్నాడో ఏమో,

'ఇప్పుడు కోవెలలో ఎవరూ ఉండరు' అన్నాడు.

'అదేమిటీ? ఉదయం పూజా పునస్కారాలు జరిపించరా?' శాంత అడిగింది.

దీనికి ఏం సమాధానం చెప్పాలో తెలియు లేదు ఆయనకి. 'మన కెందుకోయ్. వెళ్ళి నరసింహంగారిని చూడమను' అని సలహా యిచ్చాడు మంగలి ఇచ్చిన అద్దంలో ఓపక్క నుంచి ముఖం చూసుకుంటున్న యింకో పెద్దమనిషి.

'కోవెలకి సంబంధించిన విషయాలన్నీ తెలిసినవారు ఈ ఊళ్లో నరసింహంగారని ఉన్నారు. ఇలా తిన్నగా వెళ్ళి పుంత ఎడం వైపు తిరుగుతుంది. ఆ పక్కనే పెద్ద మండువా లోగిలి. అక్కడికివెళ్ళి వాకబు చెయ్యండి' అని సలహా యిచ్చాడు మొదటాయన. కారు అద్దాలన్నీ మూసింది కళ్యాణి.

జోళ్లువిప్పి వెనకపక్క పడేసి తలుపులు తాళాలు వేసింది. అంతా కలిసి కబుర్లు చెప్పుకుంటూ ముందుకి సాగారు. తిన్నె మీద ఇప్పటిదాకా ఎవరి పనుల్లో వాళ్లున్న వాళ్లు -- కళ్లు అప్పగించి అటే చూడ్డం ప్రారంభించారు.

'నరసింహంగారంటే కోవెల ధర్మకర్త అయివుంటాడు. నువ్వు పంతులుకోసం అడిగి ఉండవలసింది' అంది శాంత.


'కోవెల అని అడిగాం కనక అమాత్రమైనా బదులు చెప్పారు. పంతులుకోసం అంటే తెలియదనేవారేమో అనిపించింది' అంది కళ్యాణి.

ఆ పెద్దమనిషి చెప్పినట్టు పుంతమలుపు తిరగ్గానే పెద్ద మండువా ఇల్లు కనిపించింది. కాని దాని కెదురుగుండా ఎత్తరుగుల డాబాయిల్లు ఒకటి కూడా కనిపించింది. ఆ ఇంటివైపు చూరిచేసింది కళ్యాణి.

'అదెందుకు ఇక్కడికే వెడదాం' అంది శాంత.

'ఏదో డాబాయిల్లో గిట్టా కట్టారు. కొంచెం సంగతులు తెలుసుకుని వెడదాం' అంది కళ్యాణి.

(ఇంకా వుంది)


"జలుబును పోగొట్టుటకు నేను విక్స్ వేపొరబ్‌ను నమ్ముకొంటాను"
"ఈమధ్య మా అబ్బాయికి ఎక్కువ జలుబు చేసి సులువుగా ఊపిరితీసుకోలేక పోయేవాడు. నేను వానికి ఎన్నో రకాల మందులను వాడేను. కాని వాటివలన ఏమీ తగ్గలేదు. అప్పుడు, విదేశాలనుండి తిరిగి వచ్చిన మా డాక్టరుగారి చిన్న అబ్బాయి గోపాలం విక్స్ వేపొరబ్ సీసాను యిచ్చి నన్ను వాడమన్నాడు. పాపం, అతను మా యింట్లోకి వచ్చి దానిని మా అబ్బాయి ముక్కుమీద, గొంతుకమీద, ఛాతీమీద ఎలా రుద్దాలో కూడ చెప్పేడు. మర్నాడు ఉదయానికి మా అబ్బాయి జలుబు పూర్తిగా పోయి, హాయిగా ఊపిరి పీల్చుకొంటూ లేచేడు.
ఆ అనుభవము తరువాత, జలుబును పోగొట్టుటకు విక్స్ వేపొరబ్ మహా మంచి మందని నేను నమ్ముకొంటున్నాను. నేను ఎల్లప్పుడూ ఒక విక్స్ వేపొరబ్ సీసాను అందుబాటులో ఉంచుకొంటాను."
VICKS VapoRub
5 గ్రాముల ఆకుపచ్చని డబ్బీలలో కూడ లభిస్తోంది.
వాడుటకు సూచనలు: విక్స్ వేపొరబ్‌ను వాడు పడుకోబోయేముందు రుద్దండి
దానిని వాని ముక్కుమీద, రెండు వైపులా రుద్దండి
....వాని గొంతుక మీద, ఛాతీమీద రుద్దండి
....వాని వీపు అంతటి మీద రుద్దండి. కంబళీ కప్పి పడుకోబెట్టండి
"జలుబును పోగొట్టుటకు మీరూ విక్స్ వేపొరబ్‌ను నమ్ముకోండి"



(త) ఎక్కడ కలుసుకుంటారు?


ఒక పడుచువాడూ, ఒక ముసలివాడు ఒక గదిలో ఉండేవారు. ఒకే మిల్లులో పనిచేసేవారు. ఇంటినుంచి మిల్లుకి పడుచువాడు 20 నిమిషాలలోనూ, ముసలివాడు 30 నిమిషాలలోనూ నడువగలరు. ఒకరోజున ముసలివాడు ఇంటిదగ్గర బయలుదేరిన 5 నిమిషాల తరువాత పడుచువాడు బయలుదేరేడు. వాళ్ళిద్దరూ ఎప్పుడు, ఎక్కడ కలుసుకుంటారు?


* * *



(థ) కత్తిరింపులు:

ఈ చదరాన్ని నాలుగు తిన్నని కోతలు






కోసి ఐదు సరిసమానమైన చదరాలు తయారు చేయడం ఎల్లాగ?

* * *

త్రిభుజంలో అంకెలు:

(ట) 1 నుంచి 9 వరకూ ఉన్న తొమ్మిది అంకెలనూ ఇక్కడి త్రిభుజంలోని



సున్నలలో వాడినది మళ్ళీ వాడకుండా వ్రాసి, ఏ భుజం కూడినా మొత్తం 20 వచ్చేటట్లు చేయగలరా?

ఇదే త్రిభుజంలో ఇదే తొమ్మిది అంకెలూ వాడిన అంకె మళ్ళీ వాడకుండా వ్రాసి, ఏ భుజం కూడినా మొత్తం 17 వచ్చేటట్లుగా వ్రాయడం ఎల్లాగ?


* * *



(ఠ) పేషెన్సు:

యూరప్‌లో పూర్వకాలంలో ఈ ఆట చాలా ప్రచారంలో ఉండేది. ఊబుసుపోకకు ఒక్కరూ కూర్చుని ఆడదగ్గ ఆట ఇది. ఒక విధంగా సమస్యకూడానూ.

ఈ ఆకారంలో సుద్దముక్కతో బల్లమీద పెద్ద బొమ్మగీసి, 32 చింతగింజలతో ఆడవచ్చు. మధ్యలోఉన్న 17 వ గదిలో తప్ప మిగిలిన అన్నిగదులలోనూ తలొక చింతగింజనూ ఉంచాలి. ఏదో ఒక గదిలోని చింతగింజను తీసుకుని పక్కగదిలో ఉన్న గింజమీదుగా గంతువేసి,— ఖాళీగా ఉన్న అవతలి గదిలో గింజను ఉంచాలి. ఏ గింజ మీదుగా ఎగిరేవో ఆ గింజను ఆటలో నుంచి తీసెయ్యాలి. ఎడమకుగాని, కుడికిగాని, పైకిగాని, కిందికిగాని గంతువెయ్యవచ్చు. గంతు వేయడానికి కావలసినదల్లా పక్కగదిలో ఒక గింజ ఉండడమూ, దాని తరువాతి గది ఖాళీగా ఉండడమూనూ, గంతు వెయ్యకుండా కొయ్యను కదపడానికే వీలులేదు. గంతువేసిన తరువాత ఆగకుండా మరోగంతు వేసే అవకాశం ఉంటే (డ్రాట్స్ ఆటలో లాగే) ఎన్నిసార్లు అయినా గంతులు వెయ్యవచ్చు. ఆగకుండా ఒకే గింజతో వేసే గంతులన్నీ ఒక్క ఎత్తు క్రిందనే జమ. ఈ విధంగా ఎత్తులువేస్తూ బల్లమీది 32 గింజలలోనూ 31 గింజలను తీసివేయగలగాలి. ఆఖరిగింజ మధ్యలో ఉన్న 17 వ



గదిలో మిగిలిపోవాలి ఆట పూర్తి అయేసరికి. దీనిని సాధ్యమైనన్ని తక్కువ ఎత్తులలో చేయగలగాలి. ఒక ఉదాహరణ చూపిస్తాను: ఏ గదిలో ఉన్న గింజను 10 వ గదిలోని గింజమీదుగా గంతు వేయించి, 17 వ గదిలో ఉంచవచ్చు. అప్పుడు 10 వ గదిలోని గింజ పండిపోతుంది. దానిని ఆటలోనుంచి తీసెయ్యాలి. దీనినే హ్రస్వంగా (5—17) అని వ్రాద్దాం. ఇది ఒక ఎత్తు.

తరువాత (12—10), (26—12), (24—26), (13—11, 11—25), (9—11), (26—24, 24—10, 10—12),......

బ్రాకెట్లలో వ్రాసిన గంతులన్నీ ఒక్క ఎత్తు కిందనే లెక్క.

ఇంక మొదలుపెట్టండి.

* *


జ వా బు లు

(క) సమీకరణాలు వ్రాయనవసరం లేకుండానే దీనిని సాధించవచ్చు.

ఇంటినుంచి మిల్లుకి నడవాలంటే, పడుచువాడికన్న ముసలివాడికి 10 నిమిషాలు ఎక్కువ పడుతుంది. ముసలివాడు 10 నిమిషాలు ముందుగా బయలుదేరి ఉంటే ఇద్దరూ మిల్లుదగ్గర కలుసుకుని ఉందురు. అతడు 5 ని. మాత్రమే ముందుగా బయలుదేరితే, పడుచువాడు సరిగ్గా సగందూరంలో కలుసుకుంటాడు. పడుచువాడు మొత్తందూరం 20 ని. లు నడుస్తాడు కనుక సగం దూరం 10 ని.లో నడుస్తాడు. కనుక పడుచువాడు బయలుదేరిన 10 ని.ల తరువాత సరిగ్గా సగందారిలో ముసలివాడిని కలుసుకుంటాడు.

* * *


(వ) ఇక్కడ చూపినట్లు నాలుగు తిన్నని కోతలుకోసి, ముక్కలను సరిగ్గా




అమరిస్తే, ఐదు సరిసమానమైన చదరాలు ఏర్పడుతాయి.

* * *

(ట)





ఎటు కూడినా 20

ఎటు కూడినా 17

(త) 19 ఎత్తులలో ఆట ముగించే పద్ధతి ఇక్కడ చూపిస్తున్నాం. ఇంతకన్నా తక్కువ ఎత్తులలో మీకు సాధ్యమవుతుందేమో ప్రయత్నించండి.

(19—17), (16—18), (29—17, 17—19), (30—18), (27—25), (22—24, 24—26), 31—23 (4—16, 16—28), (7—9), (10—8), (12—10), (3—11), (18—6), (1—3), (3—11), (13—27, 27—25), (21—7, 7—9), (33—31, 31—23), (10—8, 8—22, 22—24, 24—26, 26—12, 12—10), (5—17.)

17—11—67

అభియోగాలలో వింతలు

ప్రేయసీ ప్రియులను కనికరించిన న్యాయమూర్తులు

విశ్వ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థి గ్రాహమ్ బేషర్. అతని పది హేను సంవత్సరాల వయస్సు ప్రియు రాలూ చెప్పిన ప్రేమ కథ ముగ్గురు న్యాయమూర్తుల హృదయాలను కద లించినది. వివాహ వయస్సురాని బాలి కతో పరారి అయిన నేరానికి గ్రాహ మ్‌కు విధించిన 2 నెలల జైలుశిక్షను అప్పీలు న్యాయస్థానం న్యాయమూర్తులు రద్దు చేశారు.

గ్రాహమ్ వయస్సు 25 సంవత్సరాలు. జైలునుంచి బయటికి వచ్చాడు. కాని ఏడు వరకూ ప్రియురాలిని కలుసుకోవద్దని న్యాయమూర్తులు ఆదేశించారు. అంత వరకూ జాబులు వ్రాసుకోవచ్చు నన్నారు. వచ్చే మేనాటికి ఆమె 16 సంవత్సరాలు వయస్సు యువతి అవుతుంది 16 వ పుట్టిన రోజు తరువాత ఆమె పెండ్లి చేసుకోడానికి తల్లిదండ్రులు ఆమెకు అను మతి ఇచ్చారు.

ఈ బాలిక 14 సంవత్సరాల వయస్సు దిగా ఉన్నప్పుడే ప్రారంభ మయినది ఈ ప్రేమకథ. వయస్సుకు మించిన పెరుగు దల వచ్చినది ఆమె శరీరంలో. కార్డిఫ్‌లోని దవిబివాలోని గ్రాహమ్‌తో ఆమె ప్రేమచెలిమి చెయ్యడానికి తల్లి అనుమతించినది. అంత మాత్రాన నేరం కొంప లంటుకు పోయినదని తాను అనడం లేదని న్యాయమూర్తి లార్డ్ పార్కర్ అన్నారు. ప్రేమలో పడిన ఈ జంట ఐర్‌లెండ్ కు పారిపోయినది. ఒక యువతిని ఒక యువకుడు లేవదీసుకు పోయిన అభి యోగంగా ఈ కథను పరిగణించరాదు. బాలిక శరీరం పరిణతి పొందినది. వయస్సు మాత్రం రాలేదు. అందుచేత ప్రియుడి వలెనే ఈ యువతికూడా పెరపెర లాడిన దని గమనించడ మవసరమని న్యాయమూర్తి స్పష్టంచేశారు.

జేబు ఖాళీ అయినప్పుడల్లా ఈ ప్రేమి కుల జంట ఇంగ్లండ్ కు తిరిగి వస్తూండేది. కొన్నివారాల తరువాత మళ్లీ ఐర్లండ్ కు పరారీ అవుతూండేవారు.

ఈ ప్రేమాయణంతో గ్రాహమ్ జీవితం కొత్త మలుపు తిరిగినది. నిజాయితీ పరు డుగా, మర్యాదస్థుడుగా పేరొందిన గ్రాహమ్ తిరిగి చెల్లించలేనని తెలిసికూడా డొంక తిరుగుడు పద్ధతులద్వారా అప్పు చేశాడు. ప్రియురాలిని వదులుకోవడం యిష్టంలేకనే ఇట్లా చేశాడని గమనించడ మవసరమని న్యాయమూర్తి అన్నారు. 'ఇది హృదయ విదారకమయిన కథ: కాని హృదయాలను కదలించే మానవగాథ' అన్నారు న్యాయ మూర్తి.

బాలికను ఎత్తుకు పోయినందుకూ, చట్టవిరుద్ధంగా ఆమెతో 'ప్రేమాయణం' జరిపినందుకూ గ్రాహమ్‌కు జైలుశిక్ష విధిం చారు. కానీ గ్రాహమ్‌ను పంపించవలసినది జైలుకుకాదని న్యాయమూర్తి లార్డ్ పార్కర్ వ్యాఖ్యానించారు.

హాల్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో శిక్షణ పొందుతున్నాడు గ్రాహమ్. సెలవులలోనయినా హాల్‌నుంచి మరొక చోటికి గ్రాహమ్ వెళ్ళరాదని న్యాయమూర్తి ఆదేశించారు. ప్రియురాలికి 16 వ యేడు వచ్చేవరకూ ఆమెను చూడనయినా చూడరా దన్నారు. ఇంకా యిట్లా చెప్పారు: 'అబ్బాయీ, నీ మేలుకోసము, సమాజ శ్రేయస్సు దృష్ట్యానూ నీ ప్రియురాలి మేలు దృష్ట్యానూ కూడా కొన్ని నెలలు నువ్వు ఓపిక పట్టడ మవసరం. ఇది చాలా కష్టమే నీకు. కానీ, తప్పదు.'

విచారణ పూర్తయిన తరువాత గ్రాహమ్ ఇట్లా చెప్పాడు: 'ఎంత సానుభూతిగల, దయార్ద్ర హృదయు లయిన న్యాయ మూర్తులు నా అభియోగాన్ని విచారించడం నా అదృష్టం. నేను జైలులో ఉండగా నా ప్రియురాలికి జాబు వ్రాయలేదనుకున్నాను. ఇప్పుడు నేను చేసే మొదటిపని విన్నే ప్రేమ స్తున్నా అంటూ నా ప్రియురాలికి జాబు వ్రాయడం.'

వి. ఎస్. అవధాని



పాత్రలకి ప్రాణంవస్తే?



ద్విభాష్యం సూరీడు

'అలా చూడు రాధా! అక్కడో సెలయేరు కనిపిస్తోందికదా? దానిపక్కనే ఓ పెద్ద బండ వుంది చూడు! సమంగా దానిమీద కూర్చునే రాశాను నే రాసిన మొట్టమొదటి కథ!' అంటూ రాధకు ఆ ప్రదేశాన్ని పరిచయం చేశాను, వేగంగా పోతున్న మా కారులోనుంచి.

'మహాప్రభో ఇంతమంచి ప్రకృతి సౌందర్యం ఉండబట్టే, ఆ కథ అంత బాగా వచ్చింది. ఇంతకీ, ఆ కథ రాయడంలో మీ గొప్పతనం ఏమీ లేదన్నమాట!' అంటూ నా భుజాన్ని పట్టుకోబోయి, ఎదురుగా నున్న అద్దంలోనుంచి డ్రైవర్ చూస్తోన్నాడన్న భయంతో ఆగిపోయింది రాధ!

సమయం చిక్కిందని సంతోషిస్తూ 'అప్రసన్నము! ఏ గొప్పతనమూ నాలోలేదనే కాబోలు వరించి మరీ పెళ్ళాడేవు నన్ను!' అనేశాను రాధ చెయ్యి గట్టిగా నొక్కుతూ.

'డ్రైవర్ వింటాడు! ఏంటంత చొరవ మీరూనూ?' అనే అర్థం స్ఫురించేలా, నాలుక కరుచుకుని, ముక్కుమీద వేలేసుకుంటూ కళ్ళతో కోపపడింది రాధ! అటువైపు తిరిగి ఆకాశంలో కనిపించే మేఘాలను పరిశీలిస్తోంది.

మహాప్రభో కనుపించే ప్రకృతి శోభను ఆస్వాదించడంలో కొద్ది క్షణాలు నిమగ్నుల మయ్యాము.

మా కారు 'కొడైకెనాల్' సమీపిస్తోంది. ఎటువైపు చూచినా ఏదో ఒక అందమైన దృశ్యమే! నే చూసిన ఒక వింత అందాన్ని రాధకు చూపిద్దామని ఆమెను పిలిస్తే ఆమె కనుగొన్న మరో దృశ్యాన్ని చూడమంటూ ఆమె నన్ను పిలిచేది. కన్నులకు విశ్రాంతి లేకుండా ఆ ప్రకృతి సౌందర్యాన్ని చూస్తున్నాము.

నే నా ప్రాంతాల్లో ఉద్యోగంచేసే రోజులన్నీ జ్ఞాపకం వచ్చాయి. ఆ రోజుల్లో అక్కడున్న ముఖ్యమైన ప్రదేశాలన్నింటినీ నే చూసేశాను. ఒక్కొక్క స్థలం నాలో ఒక్కొక్క నూతన చైతన్యాన్ని కలిగించేది. ఆ ఉత్సాహంలో, ఏవేవో కథలు రాసేవాడిని. ఉద్యోగరీత్యా ఆ ప్రదేశాన్ని వదిలి దూరంగా వెళ్ళవలసి వచ్చినప్పుడు చాలా బాధ పడ్డాను. ఆ ప్రాంతాలన్నీ మళ్ళా కళ్ళబడుతూంటే, ఆ కథలూ, ఆ కథల్లోని పాత్రలూ కళ్ళకుకట్టినట్లుగుపిస్తున్నాయి. అన్నికథలు రాయడానికీ, అన్ని బహుమతులు పొందగలగడానికీ నా గొప్పతనం కంటె, రాధ చెప్పినట్లు ఇచ్చటి ప్రకృతిమాత యిచ్చిన దోహదమే కారణమేమో ననిపించింది.

కిటికీకానుకుని, ఆలోచనల్లో తేలుతూ, అలా బయటకు చూస్తున్నాను, హాయిగా సాగిపోయే మా కారులోనుంచి! వింత ఆకారంలోనున్న పెద్ద మామిడిచెట్టొకటి ఓ అర ఫర్లాంగు దూరంలో కనిపించింది. ఆ చెట్టుక్రింద కూర్చుని నే రాసిన కథ ఒకటి చటుక్కున జ్ఞాపకం వచ్చింది. ఒక్క క్షణం పాటు నన్ను నేను మరిచాను. ఏదో నూతనానుభవం!! అది ఎలాంటిదో చెప్పలేను. ఆ కథలోని నాయిక, సరోజ (ఆమె రూపం బహుశా నాకొక్కడికే తెలుసు!) నయ్యారంగా రెండడుగులేసి, ఆ చెట్టుక్రిందనుండి మావైపు వస్తున్నట్లయింది. తేరిపారి అటువైపు చూశాను. సరోజ అక్కడ ఆగి, చిరునవ్వు నవ్వుతూ వంగి నాకు నమస్కరించింది. ఆనాడు ఆమెను నే వర్ణించిన దానికంటె అందంగా, మెరుగుపెట్టిన బంగారంలా తళతళలాడుతూ కనిపించిన ఆ రూపాన్ని వింతగా చూసి, చిన్నగా నవ్వాను. ఆ చెట్టునుండి మా కారు దూరంగా వచ్చేయడం సహించలేక, అప్రయత్నంగా, కిటికీలోనుండి బుర్రదూర్చి వెనక్కు తిరిగి చూశాను.

'స్వామీ! ఏమీవింత? మీ మందహాసంబున కేమి కారణంబు?' అంటూ హేళనగా అడిగేసింది రాధ నా భుజం పట్టుకొని, నాబుర్రని కారులోకి తీస్తూ, ఒక్కసారిగా షాక్ తిన్నట్లయింది నాకు. కారులో వెళుతున్నట్టుగాని, ప్రక్కన రాధ వున్నట్టుగాని ఒక్కక్షణం క్రితం నాకు

తెలీదు !!

రాధని విడుచుకుని మళ్ళీ ఆ చెట్టు వైపు చూశాను. సరోజ కనిపించలేదు. మనసదోలాగయింది. ఆ అనుభవం ఏదో చాలా కొత్తగా కనిపించింది. నేనూహించిన 'సరోజ' కేవలం నా ఊహాగానాల్లో కనిపించే వ్యక్తిలా కాకుండా, చాలా సహజంగా, చాలా నిజంగా, నా ఎదురుగా ఉన్నట్లే కనిపించింది. 'సరోజ' బహుశా ఇక్కడ నివసిస్తోందేమో!' అనుకున్నాను చాలా యాదాలాపంగా!

'అదెలా సాధ్యం?' అని నా మనసడుగనూ లేదు, దానికి సమాధాన మివ్వడానికి నే యాతన పడనూ లేదు!

రాధ నా సమాధానం కోసం ఎదురు చూస్తోంది. ఏం జెప్పాలో తెలీలేదు. ఎంత మరచి పోదామనుకున్నా ఆ సంఘటన జ్ఞాపకం వస్తోంది. నే సృష్టించిన పాత్ర నిజంగానే ఓ రూపం దాల్చి, ఇక్కడ నివసిస్తోందేమో అని ఓ కొత్త ఆలోచన పట్టింది. గుండెలు గతుక్కుమన్నాయి. మరీ దూరంగా పోయిన ఆ మామిడిచెట్టు వైపు మరోసారి చూశాను. నాలో ఏదో కలవరం బయల్దేరింది. నా ముఖ కవళికల్లో మార్పు గ్రహించిన రాధ.

'ఇంతవరకూ బాగానే వున్నారు, ఇంతలోనే ఏమయింది? ఏదైనా చూసి భయపడ్డారా?' అడిగింది.

అద్దంలో కనిపించిన నా ముఖం చూసుకుని నేనే ఆశ్చర్యపోయాను! ఒక్క క్షణంలో ఏమిటీ మార్పు? చెప్పలేని నీరసం ఏదో నన్నావరించింది. కారొకసారి ఆపమన్నాను. 'ఎందుకూ?' అని నా చెయ్యి పట్టుకున్న రాధను కూడా నాతోపాటు క్రిందకు దింపాను. ఆ మామిడిచెట్టు వైపు మరోసారి చూశాను. ఏమీ కనిపించలేదు. కారెక్కి, డ్రైవర్ని వచ్చిన దారమ్మటే మళ్ళీ కొంత దూరం వెళ్ళమని అడిగాను. కారు ఆ మామిడిచెట్టు వైపు వెళ్తోంది. పరీక్షగా అటు వైపు చూశాను.

'ఆ చెట్టు క్రింద ఎవరైనా వున్నట్టు నీకు తెలుస్తోందా రాధా?' అనడిగాను, కారాపు చేయిస్తూ!

'లేదే! ఏమీ తెలియడం లేదే' అంది రాధ వింతగా! నాకు కూడా ఏమీ కనిపించలేదు. నాలో పట్టుకున్న అనుమానం కాస్త వదిలిపోయింది. మనసు ధైర్యం పడింది.

'సారీ రాధా! అక్కడెవరో వున్నట్టయింది ఇందాకా మనం ఆ దారిన వెళ్ళినప్పుడు. ఎవరో కాదు - సరోజ కనిపించినట్లయింది. అందుకే వెనక్కు తీసుకొచ్చాను!' అంటూ రాధను కార్లో కూర్చోపెట్టాను.

సరోజ యెవరో రాధకు మొదట్లో అర్థం కాక తికమకపడింది. నాకు కలిగిన ఆ వింత అనుభూతి విని పకపకా నవ్వేసింది. 'నే పక్కనుండగా రోజాలయినాదికీ సరోజల మీదకీ ఎందుకండీ మీ మనసు!' అనేసింది తేలిగ్గా! 'సారీ. మీకలా అనిపిస్తే మాత్రం ఆ ఆలోచన కంత ప్రాధాన్యత యిచ్చి, కారు వెనక్కు తీసుకురావడం బలే బావుంది. అయినా ఒక కథలో పాత్ర నివసించడమేమిటండీ, మీ పిచ్చిగానీ?!' రాధ పకపకా నవ్వుతోంది. సిగ్గుపడి పోయాను. నే చేసిన పని నాకే చిరాగ్గా తోచింది, 'ఒకవేళ సరోజ జ్ఞాపకం వస్తే వచ్చింది. ఆమె నిజంగా అక్కడ వుంటుందని భ్రమపడి, కారును వెనక్కు తీసికెళ్ళమనడం — ఛ—చాలా సిల్లీగావుంది!' అని నాలో నేనే తిట్టుకున్నాను.

ఆ ఆలోచనలు మరచి పోడానికి ఎంతో సేపు పట్టలేదు! నా మనసు కొంచెం పాడయిందని తేలిగ్గా పసిగట్టిన రాధ నన్ను ఉత్సాహ పరచడానికి కొంచెం శ్రమ తీసుకుంది. కొద్ది క్షణాల్లోనే ఆ వింత సంఘటనని మరచిపోయి, ప్రకృతి సౌందర్యాన్ని—వింత వింత దృశ్యాల్ని మార్గంలోనూ, ఆనందించడంలోనూ, నిమగ్నుల మయ్యాము. వంకర టింకర రోడ్లన్నీ దాటుకుని. మధ్యాహ్నం ఒంటిగంటయేసరికల్లా కొడైకెనాల్‌లో మా లాడ్జికి చేరుకున్నాం.

వరుసగా ఆరుగంటలు ప్రయాణం చేసి రావడంతో వొళ్ళంతా బడలికగా వుంది. భోంచేసి పడుకున్నాము.

* * *

సాయంత్రం నాలుగ్గంటలు కాకుండానే రాధకి మెలకువ వచ్చేసింది. నన్ను కూడా లేపేసింది. నాకింకా నిద్రమత్తు వదల్లేదు. బద్ధకంగాలేచి పడక్కుర్చీలో కూర్చున్నాను.

'అలా ఊరు చూడ్డానికెళ్దామన్నారుగా? అప్పుడే నాలుగయింది. మరి తయారవండి!' అంటూ రాధ నాకు బాగా మెలకువ రప్పించడానికి ప్రయత్నించింది!

'నీ ముస్తాబింకా అవ్వలేదుగా! అప్పుడే నన్నెందుకు లేపేశావు?' అంటూ కుర్చీలో తాపీగా పడుక్కున్నాను.

'ఈ పేంటు బాగానే వుందిలెండి. ఈ స్లాకు వేసుకోండి దానిమీదకి బాగా మేచవుతుంది నా టాయిలెట్ ఎంత, జస్ట్ టెన్ మినిట్స్!' అంటూ, ఓ స్లాక్‌షర్ట్ నా వొళ్ళో పడేసి, 'టాయిలెట్'లోకి దారి తీసింది రాధ.

నా రాధ టాయిలెట్ – స్నానంతో మొదలవుతుంది. ఆమె ముస్తాబయి రాడానికి అధమం ఓ అరగంటయినా పడుతుంది. 'థేంక్, గాడ్!' నిద్రపోడానికింకా ఓ అరగంట టయిముంది!' అనుకుంటూ తాపీగా పడుకున్నాను.

బాల్కనీలోనుంచి చల్లని గాలి వీస్తోంది. ప్రాణానికెంతో హాయిగా వుంది. ఇంక నిద్ర వచ్చేటట్టు లేదు. అయినా, అలాగే సుఖంగా పడుకోవాలనిపించింది. చల్లని ఆ పిల్ల వాయువులు నన్ను తగల్తుంటే నా వళ్ళు నే మరచిపోయిన ఆ క్షణంలో...

తలుపు తెరచుకొని ఎవరో లోపలికి వచ్చారు. ఆ అలికిడి విని. ఎవరోనని అటు వైపు చూశాను. ఎవరోకాదు...రాధిక!

'అరే, ఎన్నాళ్ళకు మళ్ళీ నిన్ను చూడగలిగేను రాధికా!' అనుకుంటూ వింతగా ఆమెవైపు చూశాను.

మౌనంగా గుమ్మందగ్గర నిలబడ్డ రాధిక చిన్నగా నవ్వింది. చక్కని పట్టుచీరలో పెళ్ళికూతురు ముస్తాబుతోనున్న రాధిక, 'ఇలా రండి, ఓ చిన్నమాట!' అనిపించేటట్టు సంజ్ఞచేస్తూ, మాట్లాడకుండానే నన్నాహ్వానించింది, 'రాధ చూస్తే బావుండదని అనుకుంటూ ఓ మాటు బాత్‌రూమ్‌వైపు చూసి. రాధ ఇంకా రాదని ధైర్యం తెచ్చుకుని, వొళ్ళోవున్న స్లాక్‌షర్ట్ అప్రయత్నంగానే తొడిగేసుకుని, మెల్లిగాలేచి గుమ్మం దగ్గరకెళ్ళాను. ఏమీ మాట్లాడకుండానే రాధిక నన్ను నడిపిస్తోంది. ఏదో మంత్రించబడ్డవాణ్ణిలా, ఎందుకో ఎక్కడికో కూడా అడక్కుండానే ఆమె వెంట నడిచేస్తున్నాను. ఎదురుగానున్న ఒక చక్కని పూలతోటలోకి తీసికెళ్ళింది రాధిక ఆ పూలతోటతో నాకు పరిచయమున్నట్టు జ్ఞాపకం వచ్చింది. నా జ్ఞాపకం ప్రకారం అటువారగా ఒకసిమ్మెంటు

సోఫాలాంటిది వుండాలి! అది అక్కడుంది. రాధిక పక్కనక్కడికి తీసికెళ్ళింది. సోఫాలో కూర్చోమని చూపించింది. అయోమయంగా కూర్చుని రెప్పవాల్చకుండా ఆమె వైపు చూస్తున్నాను. ఆమె నెలా పలకరించాలో అర్థంకాలేదు.

తన చక్కని కంఠం విప్పింది రాధిక. 'ఇలా చూడండి మోహన్! నన్ను చూస్తే మీకు జాలి వెయ్యడం లేదూ? ఇంత అందంగా ఇన్ని కోరికలతో నన్ను సృష్టించారు. ఓ చక్కని అబ్బాయిని చూపించి ప్రేమించమన్నారు. తీరా నేనతన్ని ప్రేమించి, పెళ్ళాడుదామనుకున్న సందర్భంలో, బాల్యవస్థలో నే భర్తను పోగొట్టుకున్న విధవ్యాగ్యురాలిని నేనని అందరికీ చెప్పి, నన్నూ మిమ్మల్నీ అందరూ మెచ్చుకుంటారని నే ప్రేమించినవాణ్ణి నాకు కాకుండా చేసేశారు. ఈ పెళ్లి దుమ్మల్లోనే, ఇలాగే నన్ను జీవితాంతం ఉండిపొమ్మని నాకు శిక్ష విధించారు. నాకు మరో పెళ్ళి కావడం మీకిష్టం లేకపోతే, కనీసం ఆనాడే నన్ను కూడా చంపేయాల్సింది. ఈ పూలతోటలోనే నన్ను సృష్టించి, ఇక్కడే నాకిన్ని కోరికలు కల్పించి, ఇక్కడే నాకీగతి కల్పించారు! నా పాతివ్రత్యానికి ఏ భంగమూ రాకుండా ఉండాలని మీ ఇష్టం అయితే, మనోయాసంగా, ఏ విషమో పెట్టి నన్నారోజునే మీరు చంపవలసింది. అందాన్నీ, వయసునీ, అన్నింటినీ ఇచ్చి, ఇలాగే ఉండిపొమ్మని కఠినశిక్ష విధించారు! నా పరిస్థితి చూస్తే మీకు ఏడుపు రావడంలేదూ?' అంది రాధిక! ఆమె కను

పాత్రలకి ప్రాణంవస్తే?

కొలకులనుండి రెండుమూడు కన్నీటి బిందువులు రాలాయి.

రాధిక చెప్పింది అక్షరాలా నిజం! ఆమెను చూస్తే నాకే ఏడుపొచ్చింది. ఆనాడామెను అలా చేశాను గనకే, ఆనాక ప్రఖ్యాత రచయితనని ప్రజలందరూ తెలుసుకున్నారు. అందరూ నాకు భరతం పట్టేరు!!

ఆమె కెలా సమాధాన మివ్వాలో అర్థంకాలేదు. తడిసిపోయిన కళ్ళనుమాత్రం తుడుచుకుంటూ అయోమయంగా ఆమె వైపు చూస్తున్నాను.


'జరిగిందేదో జరిగింది. నాకు మీరు ప్రసాదించిన పవిత్రతను నేనిలాగే కాపాడుకోడం కోసం నాకో ఉపకారం చెయ్యండి. ఈ పిస్టల్‌తో నన్ను పేల్చి చంపేయండి. చిన్ననాటి నాభర్త ఎలా గుండెనారో చెప్పండి. ఆయన్ను తల్చుకుంటూ ఈ దేహాన్ని విడుస్తాను' అంటూ నా చేతిలో ఓ పిస్టల్ ఉంచింది రాధ.

నా చేతులు గజగజలాడాయి! 'వద్దు. నేనీ పని చేయలేను. ఆయినా — నువ్వు చస్తే ఎలా? సినిమాలవాళ్ళు ఈపాటు సంఘానికి ఉత్తమమైన పాఠాలు నేర్పాలని నిన్నలా ఉంచేశాను. అయినా, ఇప్పుడు నాకీ గొడవంతా అనవసరం! నే వెళ్తాను అవతల రాధ నాకోసం వెయిట్ చేస్తూంటుంది!' అంటూ ఆ పిస్టల్ అక్కడే పారేసి, గబగబా పూలతోట దాటుకుని మా లాడ్జివైపు వచ్చేస్తున్నాను. వెనుకనుంచి ఏదో ఘోరమైన శబ్దం వినిపించింది' చూడ్డానికి భయమేసింది. గబగబా నడుచుకుంటూ అక్కడనుంచి దూరంగా వచ్చేశాను.

మా లాడ్జివైపు మళ్ళబోయే నన్ను మరోవైపు కొంచెం దూరంగా కనిపించిన ఒక స్త్రీ ఆకర్షించింది. ఆమెకు ఏభై యేళ్లుండవచ్చు. వయసు కుతగని సయ్యారం పలకబోస్తూ, నన్ను చూసి, మందహాసంతో పమిట సర్దుకుంది! ఆశ్చర్యంగా అటువైపు చూశాను. అప్రయత్నంగా నా కాళ్ళు అటువైపు నడిచాయి. చిరునవ్వుతో ఆమె నన్నాహ్వానించింది. అది తనుండే యిల్లులాగుంది. లోపలకు రమ్మని దారి చూపించింది. వెళ్లకూడదనుకుంటూనే లోపల అడుగుపెట్టాను.

ఆమె నాకెంతో గౌరవం చేసింది. 'మీ దయవల్ల నే కోరుకున్న వరుడికిచ్చి పెళ్ళి చేశావు. ఇప్పుడు మా కిద్దరు పిల్లలు. మీ ఋణం ఎలా తీర్చుకోవాలో అర్థంకాకుండా వుంది. ఆయనలా బయటికి వెళ్ళారు మీకోసం... పిల్లలిద్దరూ!' అంటూ దబ్బపండులా మెరిసిపోతున్న తన పిల్లలిద్దర్నీ నాదగ్గరికి పంపించింది. తృప్తిగా వాళ్ళను దగ్గరకు తీసుకున్నాను. ఒకసారి ఆమెవైపు చూశాను. మొట్టమొదటిసారిగా ఆమెను నే చూసినప్పుడామెలో ఎంత సయ్యారం వుందో అంత సయ్యారమూ ఆమెలో కనిపించింది. వయసుతో ఆమెకు సంబంధంలేదు. ఆమె కళాజీవి! కళలో పుట్టి, కళలో పెరిగింది. తన కళారూపాన్ని ఆస్వాదించే ఒక చక్కని నాయకుణ్ని ఏరుకుని పెళ్ళిచెయ్యమంది. అతను కూడా ఆమె కోరికకేమీ అడ్డుచెప్పకపోయేసరికి, ఆ యిద్దరికీ పెళ్లిచేశాను. అప్పుడే ఓ పదేళ్ళక్రితం అప్పుడు నాకు సరిగ్గా ఓ యిరవైయేళ్ళుండవచ్చు. ఈ కళాజీవు లిద్దర్నీ సృష్టించి వారి కథ సుఖాంతం చేశాను. ట్రాజెడీ అంటేనే ఆ రోజుల్లో నాకు భయం. పైగా ఏ కథనైనా దుఃఖాంతం చెయ్యాలంటే చాలా బాధపడేవాణ్ణి. పరమసంతోషంతో ఆమె తన జీవితాన్ని గురించి చెప్పుకుపోతుంటే వాళ్లంత అదృష్టవంతులీ ప్రపంచంలో మరెవ్వరూ లేనట్టనిపించింది!


అవతల రాధమాట జ్ఞాపకం వచ్చి, కుర్చీలోంచి లేచి. 'మరి నే వస్తాను!'



తలనొప్పా?

సారిడన్ 'రోష్' వేసుకోండి


నొప్పి మటుమాయమై...



...మీకు నవోత్సాహము కలుగుతుంది

అదే సారిడన్ యొక్క ప్రత్యేకత! నొప్పిని, దాని వలన కలిగే శ్రమను పోగొట్టుటయేగాక, హాయి నవోత్సాహములనుకూడ కలిగించుటకై సారిడన్ ఒక ప్రత్యేక సూత్రముతో తయారు చేయబడినది. దానిని వేసుకోగానే మీలో ఎంత మార్పు వస్తుంది! నొప్పి, శ్రమ మటుమాయమై, సరిగ్గా ఆలోచించ కలుగుతారు ... పని యందు ఆసక్తి కలుగుతుంది ... స్నేహితులతో సరదాగా వుండగలుగుతారు ... ఒకే ఒక సారిడన్ నొప్పిని పోగొట్టును, సేద దేర్చును, నవోత్సాహమును కలిగించును. ఎల్లప్పుడు సారిడన్‌ను మీ దగ్గర వుంచుకోండి. పిల్లలకు ½ నుంచి 1 బిళ్ల వరకు మాత్రమే చాలును.

VT. 5626 A



తలనొప్పి
పంటినొప్పి
ఒంటినొప్పి
బహిష్టునొప్పి
ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమవుతాయి!

'రోష్' తయారు
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

అంటూ ఆమెనుండి సెలవు తీసుకున్నాము. 'వెళ్ళి రండి,—మా యింటికి వచ్చినందుకు చాలా ధన్యవాదాలు!' అనేలా ఆమె నవ్వుతూ తన పిల్లి బిడ్డల్ని దగ్గరకు తీసుకుంది.

గడియారం చూసుకున్నాను. అప్పుడే రాధ స్నానంచేయడాని కెళ్ళి పదినిముషా లయింది. మరో పది, పదిహేను నిముషాల్లో టాయిలెట్ అయివచ్చేస్తుంది. చప్పున నే లాడ్జి చేరుకోవాలి అనుకుంటూ అటువైపు నడుస్తున్నాను.

వీనులకు విందుగొలిపే వీణానాదం. ఎక్కణ్ణించో వచ్చి నా చెవుల్లో పడింది! తేరి పారి అటూ యిటూ కలయజూశాను. ఎదురుగా వున్న పార్కులో, కొంచెం దూరంగా, ఆ ఎర్రరంగు పూల మొక్కలమధ్య—'కృష్ణారావు'—చక్కని గ్లాస్కో దుస్తుల్లో మిల మిలా మెరిసిపోతున్న కృష్ణారావు వీణ వాయించడం కనిపించి ఆశ్చర్యపోయాను! అతని కెదురుగా ఓ అయిదు గజాల దూరంలో—అతని 'భామ'—కన్నులకు మిరి మిట్లుగొలిపేలా చక్కగా నృత్యం చేస్తోంది! ఆమె వంటిమీదున్నవన్నీ తళుకు. ఆమె ప్రతి కదలికనూ ఆమె కొక కొత్త అందాన్ని స్తోంది. అనుకోకుండానే అటువైపు నడ చాను. అతని వీణపాట, ఆమె నృత్యమూ, పరాకాష్ట నందుకున్న ఆ సమయంలో—మరీ దగ్గరగా వెళ్ళి చూడడం బావుండదని, ఓ ఇరవై గజాల దూరం నుంచి ఓచెట్టు చాటుగా నిలబడి ఆనందంగా ఆ దృశ్యం చూస్తున్నాను. రెండు మూడు నిముషాలు కాకుండానే అతని పాట, ఆ 'భామ' నృత్యం కూడా ఆగిపోయాయి.


గిల్లు గిల్లున గజ్జెల చప్పుడు చేసు

పాత్రలకి ప్రాణంవస్తే?

కుంటూ, ఆమె నావైపు వస్తోంది. కృష్ణారావు ఆమె ననుసరిస్తున్నాడు వీణ అక్కడే వదిలేసి! 'కొంపదీసి వాళ్ళు నన్ను చూడలేదుకదా!' అని భయపడుతూ, చెట్టు చాటుగా పక్కి పక్కి నిలబడ్డాను. వాళ్ళిద్దరూ లిన్నగా నాదగ్గరకే వచ్చారు.

'పరవాలేదు. మీరు మమ్మల్ని చూసి నందుకు మేమేమీ అనుకోలేదు. మిమ్మల్ని చూసిపోదామనే వచ్చాము. కులాసాగా వున్నారా? వివాకిస్పుడు పెళ్ళయిందా? పిల్ల లేవన్నారా? మందస్మిత వదనంతో ఆ 'భామ' నాపై ప్రశ్నల వర్షం కురిపించింది. చక్కని దుస్తుల్లో చక్కని విలాస పురుషుడిలా మెరిసిపోతున్న కృష్ణారావు కూడా చమత్కారంగా నవ్వుతూ, నా సమాధానం కోసం ఎదురు చూశాడు!

జవులు పలకకుండావుంటే బాగుండ దనుకుని, 'ఓ! బాగానే వున్నాను. 'రాధ' అనే ఓ చక్కని అమ్మాయిని ప్రేమించి పెళ్ళాడేను. లేదు — ముందు రాధే నన్ను ప్రేమించిందనుకోండి! ఈ మధ్యనే మా పెళ్ళయింది. ఇప్పుడిద్దరం కలిసే వచ్చాం! ఎదురుగా కనిపిస్తోంది చూడండి ఓ పెద్ద మేడ! అదే మా లాడ్జి! రూమ్ నెంబర్ నాలుగులో వుంటున్నాం సాయంత్రం ఏడు గంటలకల్లా తిరిగి, రూమ్‌కి వచ్చేస్తాం. ఆ తర్వాత ఏ నిమిషంలో మీరొచ్చినా, నా రాధని కలుసుకోవచ్చు. తప్పకుండా రండి. మీకోసం మేమిద్దరం వెయిట్ చేస్తాం! మీ కింకా, పిల్లా పీచూ ఏమీ బయల్దేరలేదా?' అనేశాను గబగబా!



సిగ్గుగా వాళ్ళిద్దరూ ఒకరిముఖాలొకరు చూసుకున్నారు. వాళ్ళకు పిల్లా పీచూ బయల్దేరకూడదని, జీవితాంతం వాళ్ళలాగే నిత్య నూతన వధూవరులుగా, నృత్యగానాల్లో తేలుతూ వుండాలని ఆనాడు — వాళ్ళను సృష్టించిననాడు నే కోరుకున్న కోరిక జ్ఞాపకం వచ్చి, నే వేసిన ప్రశ్నకి నన్ను నేనే మందలించుకున్నాను. వాళ్ళలాగే వున్నందుకు తృప్తిగా, ఆనందంగా వాళ్ళ వైపు చూశాను!

'తప్పక వస్తాము! సాయంత్రం ఏడున్నర కల్లా మీ లాడ్జికి వస్తాము. మరి సెలవా?' అంటూ వాళ్ళిద్దరూ సెలవు పుచ్చుకుని మళ్ళీ అటువైపు వెళ్ళిపోయారు. అతను ఒడిలోకి వీణ తీసుకున్నాడు. ఆమె కాలిగజ్జెలు సవరించుకుంటోంది! 'పరిపూర్ణ కళాజీవులు! అదృష్టవంతులు!!' అనుకుంటూ, రాధ మాట జ్ఞాపకం వచ్చి వెంటనే మా లాడ్జి వైపు బయల్దేరాను.

చేతి గడియారం వైపు చూసుకున్నాను. రాధ టాయిలెట్ చాలావరకూ పూర్తయి వుంటుంది. మరో అయిదునిముషాల్లో పడక గదిలోకివచ్చి, నాకోసం వెతుకుతుంది. ఆ లోపున నే వెళ్ళి, ఏమీ ఎరగనివాడిలా, ఆ కుర్చీలో పడుక్కోవాలి! అనుకుంటూ వేగం హెచ్చించి మా లాడ్జివైపు నడుస్తున్నాను.

నా వెనకాలే ఎవరో వస్తున్నట్లయింది. వెనక్కు తిరిగిచూశాను. ఎవరూ కనిపించ లేదు. ఎవరూ లేరని తెలుసుకుని మళ్ళీ నడుస్తున్నాను. ఎవరో నన్ననుసరిస్తున్నట్లు మళ్ళీ అనిపించి, చిరాగ్గా వెనుదిరిగి చూశాను. మళ్ళీ ఎవరూ కనిపించకపోయే సరికి నా అనుమానానికి నాలో నేనే కోప్పడి ముందుకు నడిచాను. ఈసారి నిజంగానే ఎవరో నన్ను తరుముతున్నట్టయింది. అలాగే నిలబడి గట్టిగా వెనక్కి చూశాను. మసకగా, 'వాసంతి' రూపం నన్నువెంటాడు తున్నట్టు తెలిసింది. గుండెలు గతుక్కు మన్నాయి! ఆమె రూపం నన్ను సమీపిస్తోంది. అయినా, ఆమె నా కళ్ళకి సమంగా కనిపించడంలేదు. సమంగా చూద్దా మని నే చేసే ప్రయత్నంలో నా కళ్ళు నొప్పి పెడుతున్నాయి.

'హలో! మిస్టర్ మోహన్, నేనెవర్నో జ్ఞాపకం వుందా?' అంది ఆమె కంఠం.

'జ్ఞాపకం లేకేమి! వాసంతివి! సమంగా

కనిపించవేం? ఎందుకిలా తరుముకొస్తావు?' అన్నాను.

'దుర్మార్గుడా!' అంది ఆ రూపం కొంచెం కోపంగా! మరింత కోపంగా ఆమె వైపు చూశాను. ఆమె అంతతో ఆగలేదు. 'సమంగా నేనిలా కనిపిస్తానని అనుకున్నావు?' ఎన్నో తీరని కోరికలున్న యౌవనంలో, నీ కథాగమనం కోసమని — నలుగురూ నిన్ను మెచ్చుకుంటారని – నిష్కారణంగా నన్ను చంపేశావు. దెయ్యాన్నయి ఇలా మసులుతున్నాను. నాకింత అన్యాయం జెయ్యడం వల్ల నీకేమిటొచ్చింది?' అని నిలదీసి అడిగింది.

చప్పున లాడ్జికి వెళ్ళిపోదామంటే ఏమిటీ అడ్డంకులన్నీ అని నా వాళ్ళు మండింది. 'మరే సమయమూ లేనట్టు — ఈవిడ కూడ నాకిప్పుడే కనిపించాలా!' అనుకొంటూ చాలా అలక్ష్యంగా ఆమెకు సమాధాన మిచ్చాను. 'ఏమిటొచ్చిందని ఇంకా మెల్లిగా అడుగుతావేం? నిన్ను చంపడంతోనే, ఆ కథ యొక్క పవిత్రత అంతా నిలబడిందని ప్రజలందరూ నన్ను వేనోళ్ళ పొగిడేరు! సినిమా వాళ్ళు ఆ కథకి ఒక చక్కని రూప కల్పన చేసి లక్షలు సంపాదించుకున్నారు!! అంత మంచి కథ రాసినందుకు నాకు రాష్ట్రపతి బహుమానం కూడా ఇచ్చారు!!! ఇంత కంటె ఏం కావాలి?!'

'అవున్లే! అంతే! నువ్వెంతో మంచి వాడి వనుకున్నాను మోహన్! నువ్వందరు రచయితల్లాంటి వాడివి కాదని, నాకు నీ దగ్గర చక్కని ఆదరణ లభిస్తుందని, వెతుక్కుంటూ నీ కల్పనా ప్రపంచంలోకి వచ్చి నీకు దర్శనమిచ్చి, నిన్నాకర్షించాను. మొదట్లో నీవు నాకు చూపించిన మర్యాద గౌరవం చూసి ఎంతో సంతోషించాను. సమంగా జ్ఞాపకంతెచ్చుకో! నన్ను చంపుదామనే ఉద్దేశం నీకు మొదట్లో ఏమాత్రమూ లేదు. నీవు రాస్తున్న నా కథని నీ స్నేహితుడికి చూపించావు. ఆ పాడు స్నేహితుడు నీకీ బుద్ధి కలిగించాడు. కామెడీ కంటె ట్రాజెడీకి వెయిటెక్కువుంటుందని. నన్ను చంపేస్తే నీకు పెద్ద భవిష్యత్తుంటుందని, నిన్ను రెచ్చగొట్టేడు. వాడి మాటలకు లొంగి, ఎంతో భయపడుతూనే నీవీ పాపపు పనికి దారితీశావు. చిన్న వయసులోనే నన్ను చంపేశావు! దెయ్యాన్నై ఇలా నే నింకా ఎంతకాలం వుండాలి? మోహన్! ఇన్నాళ్ళు నువ్వు నా చేతుల్లో ఇరుక్కున్నావు. ఎలా వెళ్తావో నేనూ చూస్తాను. ఒక్క అడుగు ముందుకేశావో నీ భరతం పడ్తాను!' అంటూ జడిపించింది వాసంతి! నావొళ్ళంతా చెమటలు పోశాయి.

చేసేదిలేక, బ్రతిమాలుకోడం మొదలెట్టాను. 'వద్దు వాసంతీ! వద్దు! నన్నేమీ చేయకు! అవతల పాపం, రాధ! నాకోసం నిరీక్షిస్తూ వుంటుంది! నే కుర్చీలో కనిపించకపోతే దడుసుకుంటుంది. నన్ను వెళ్ళనియ్యి! సుఖంగా నా నాలుగు రోజులు గడపొచ్చని, యిద్దరమూ మొట్టమొదటి సారిగా ఇక్కడికి హనీమూన్‌కి వచ్చాము! నీ కింత అన్యాయం జరుగుతుందని ఆనాడు నే ననుకోలేదు! రాష్ట్రపతి యిచ్చినబంగారు పతకం నాకు వద్దు. దాన్ని చూసి యిక మీదట నేనెవిూ గర్వపడను. నన్ను వెళ్ళనియ్ వాసంతీ!' నా కళ్ళనుండి నీళ్ళు కారుతున్నాయి.

వాసంతి నన్ను వెళ్ళనివ్వలేదు!
దగ్గరగా వచ్చేస్తోంది.
గట్టిగా నన్ను కావలించుకుంది!!
హడలిపోయాను!!

'రాధా,' అంటూ బిగ్గరగా పిలుద్దామనుకున్నాను. నోటినుండి మాటరాలేదు.!

శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను — 'రాధా! రాధా! రాధా!......' అనడానికి......

......నా రాధ,....నా పాలిటి రాధ – నిజంగానే వచ్చి, ఆ వాసంతి కౌగిలినుండి నన్ను రక్షించింది!!

భుజంమీద గట్టిగా తట్టి, 'ఏమిటది, మాటేమైనా పడిపోయిందా? ఏదీ మళ్ళీ పిలవండి 'రాధా' అని!' అంది పడక కుర్చీ పక్కన కూర్చుంటూ.

పడక కుర్చీలోకి నే నెలా వచ్చానో ఎప్పు డొచ్చానో అర్థం కాలేదు. వొళ్ళో రాధ పడేసిన స్లాకు షర్టు అక్కడే వుంది. వంటినిండా చెమటలు! బుర్ర ఒక్కసారి విదిలించాను! జరిగిందంతా కలలాంటిదని తెలుసుకుని ధైర్యపడ్డాను. ఇది నిర్ధారణ చేసుకోడానికి 'రాధా' అని పిలిచాను. చాలా తేలిగ్గానే పిలవగలిగాను. నాకేం జరిగిందో అర్థం కాక, అయోమయంగా నా వైపు చూసింది రాధ! రాధ నిజంగానే తన ముస్తాబు పూర్తి చేసుకుంది!


'నిద్ర మత్తు ఇంకా వదల్లేనట్టుంది. వదల్చమంటారా?' అంటూ రెండుచేతులూ పట్టుకుని కుర్చీలోంచి నన్ను లేవదీసింది రాధ.

నే సృష్టించిన కళాజీవుల్ని నే నెలా చూడగలిగానో విన్న రాధ, మొదట్లో తేలిగ్గా నవ్వేసినా, నా పాత్రలకూ నాకూ వున్న సంబంధం చూసి జాలిపడింది.

'అందుకే మీరు సృష్టించిన ప్రతి పాత్రలోనూ జీవం ఉట్టిపడుతుంది!' అంది నా రాధ.

'కృష్ణారావునూ భామనూ నిజంగానే మీరు చూశారండీ? వాళ్ళిద్దరు మనకు లాగానే వున్నారా? లేకపోతే వేరుగా వున్నారా?' అని కూడా అడిగేసింది. నా కథ అంటే రాధ కెంతో యిష్టం!

తప్పక వస్తామన్న కృష్ణారావూ భామల కోసం ఆ రాత్రి ఏడున్నరకి నే నెదురు చూడక పోలేదు! వారు రాకపోయేసరికి, ఆ మధ్యాహ్నం ఆ అరగంటలోనూ జరిగినది నిజంగా కలేనని నిర్ధారణ చేసుకున్నాను! ●



వారఫలం

17-11-67 శుక్రవారం మొదలు
23-11-67 గురువారం వరకు

మేషం: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో పోటీదారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పోటీదారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగ ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిథునం: వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదముంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకుంటారు.

కర్కాటకం: వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ప్రారంభంలో లాభించగలవు. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో యెవరినీ పూర్తిగా నమ్మడం తగదు. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం. ఆదాయం మామూలుగా ఉన్నా, అన్నివ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వారం ఆఖరులో అనుకోని చికాకులకు గురికాగలరు. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

కన్య: వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సమయానికి యేదో విధంగా డబ్బు చేతికి వస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలు క్రమంగా క్రమమీద ఫలిస్తాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

తుల: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. మిత్రుల సహాయం లభిస్తుంది. ప్రయాణ సోధనలు చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృశ్చికం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్త గలవు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు: వ్యాపారంలో పోటీదారితో పోటీ యేర్పడుతుంది. రావలసిన డబ్బుమీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పోటీదారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

మకరం: వృత్తిలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగలవు. ప్రయాణాలు క్రమమీద ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంఘర్షణ పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. పోటీదారితో మాట పట్టింపులు తగవు.


కుంభం: వృత్తి వ్యాపారాల్లో ఆదాయంకంటే ఖర్చులు అధికంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

మీనం: మీకు యిష్టం లేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

—మహేష్



జీవనరాగం

ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

ఇద్దరు అన్నయ్యలకీ, ఇద్దరు అక్కయ్యలకీ ముద్దుల తమ్ముడు నిరంజనం. అందరిలోకీ ఒద్దిగ్గావున్నవాడు అతను. అతనికి భార్య పోవడంతో అత్తగారు సీతమ్మగారిదే యజమాయిషీ. పెద్దక్కయ్యకి జబ్బుగావుందని టెలిగ్రాం వస్తుంది. పెద్దక్కయ్యంటే నిరంజనానికి ప్రాణం. వెంటనే బయలుదేరి వెళ్ళాడు. వసంత నిరంజనం కూతురు ఆమెకి చాలా గొప్ప సంబంధం చేయాలని సీతమ్మగారి వాంఛ. వసంతని చూడ్డానికి పెళ్ళివారు వస్తున్న సమయంలోనే ఈ వివాహాంతరం రావడంవల్ల సీతమ్మగారికి చెప్పమందులుండి అన్నీ క్రమంగానే జరిగి, వసంత పెళ్ళి అయిపోతుంది నిరంజనం పెద కొడుకు సుధ పెళ్ళి చదువుకూ లోపం అతని వాళ్ళు చెప్తాంటే ఎవరూ ఒప్పుకోరు.

3

మధుకి కాలేజీలో ఉద్యోగం దొరికింది. పండుగలనీ వేడుకలనీ వసంత పుట్టింటికి వస్తూపోతూ వుంది. ఆడపిల్లలుగల తల్లిదండ్రులు పోటీలుపడి మరీ మధు విలువని పెంచేస్తున్నారు. అయితే అది వారి భ్రమ కాని నిరంజనం అయినా మధు అయినా కట్నానికి ఎంతమాత్రం ప్రాముఖ్యం ఇవ్వలేదు - చివరికి అన్నీ బాగున్నాయనుకున్న సంబంధం కలిసివచ్చింది దానిలో కూడ సీతమ్మగారికి నచ్చని అంశం ఒకటుంది ఆదే సుధ గ్రాడ్యుయేట్ కావటం. సంసారం చేసుకోవలసిన ఆడదానికి అంతంత చదువెందుకూ అనేది ఆవిడ అభిప్రాయం. కాని సుధ సౌందర్యము, మంచిపడి మక్కువ చూసి ఆవిడకూడ, 'ఈ రోజుల్లో అంతా చదువుకుంటూనే వున్నారు.' అని సరిపెట్టుకుంది.

శ్రావణమాసం వచ్చిందీ అంటే పుణ్యస్త్రీలకి కొంపలంటుకునేంత హడావిడి. మంగళగౌరీవ్రతం, వరలక్ష్మీవ్రతం అంటూ ఆనెల పొడుగునా ఏదో కోలాహలం వుంటూనే వుంటుంది.

ఉదయం పూజ హడావిడి అయిపోగానే తృప్తిగా పిండివంటలతో భోజనంచేసి ఆ భుక్తాయాసం పూర్తిగా తీరకుండానే సాయంకాలం పేరంటం ఏర్పాట్లతో మునిగిపోతారు. వచ్చినవాళ్ళని సత్కరించి పంపించటానికి ఇంట్లో ఒకరుండిపోయినా, మిగతా అందరూ కలిగినంతలోనే పండుగ ముస్తాబయి నలుగురైదుగురు కి. జట్టుగా చిన్న గొంతుతో లోకాభిరామాయణం పారాయణ చేస్తూ పేరంటానికి బయలుదేరుతారు. ఓ చేత్తో శెనగల మూట పుచ్చుకుని మరో చేత్తో చీర కుచ్చెళ్ళో పమిట పెంగో సవరించుకుంటూ మెల్లిగా అడుగులు వేస్తూ, దారిలో తెలిసిన మొగవాళ్ళెవరైనా ఎదురు పడేసరికి చటుక్కున మాటలు ఆపి తల యింకా క్రిందికి దించేసుకుంటారు. సిగ్గుతో ముడుచుకుపోతూ అలా ఒదిగి ఒదిగి పిదికి ఓ ప్రక్కగా నడిచే ఆ అబలలని చూస్తే ఎదురుదెబ్బడికి కూడ కాస్త లోకువగానే వుంటుందేమో మరి ఉప్పట్లుండి నాలుగు జల్లులు కురిపించి వాళ్ళ గుండెలు ఝల్లుమనేలా చేస్తాడు. మాటలు చాలించి దగ్గరలో వున్న యింటి చూరు క్రిందికో, చెట్టుక్రిందికో చేరుకో బోతారు కుర్రకారు ఒక్క పరుగు తీస్తే పిల్లల తల్లులు చంకలో చంటివాడిబరువు దిగలాగుతూండగా, చెయ్యి పట్టుకు నడుస్తున్న ఎడ పిల్లకాళ్ళకి అడ్డం పడుతూంటే ఒక్కసారి విసుక్కుని మళ్ళీ అంతలోనే ముసిముసిగా నవ్వుకుంటూ ఏ యింటి అరుగుమీదికో చేరుకుంటారు నెమ్మదిగా. ఆకాశానికి ముచ్చటదీరిన మేఘమాలికలు ముడుచుకు కూర్చోటంతో నవ్వుకుంటూ మళ్ళీ బయలుదేరుతారు. నాలుగుపేట్లకి తిరిగి యింటికి చేరుకొనేలోగా ఇలా ఎప్పిసార్లో చిలిపిగా పలకరించిపోయిన వాన జల్లులకి చిరునవ్వుతోనే సమాధానం చెప్తూ సరదాగా సంతోషంగా తిరుగుతూండే ముత్తయిదువులతో వీధులన్నీ కళకళలాడుతుంటాయి— అయితే రానురాను ఆ ఉత్సాహం సరదాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. అయినా పూర్తిగా పూజమాత్రం మానుకోలేకపోతున్నారు. ముఖ్యంగా కొత్తకోడళ్ళు ఉన్న ఇళ్ళల్లో ఆ సందడి తప్పనిసరిగా వుంటుంది.

సీతమ్మగారి ఆజ్ఞ మేరకు చీకటితో లేచి తలంటుకుని పట్టుచీర కట్టుకుని బుద్ధిగా పూజ చేసుకుంది సుధ.

కోర్టునించి వచ్చి మళ్ళీ ఎక్కడికో వెళ్ళిన నిరంజనం పేరంటాళ్ళ హడావిడి వుంటుందని కాస్త చీకటిపడ్డాకనే ఇంటికి చేరుకున్నాడు. అప్పటికీ ఎవరో ఇద్దరు సీతమ్మగారితో కబుర్లు చెప్తూ హాల్లోనే వున్నారింకా నిరంజనం వరండాలోంచే తన గదిలోకి వెళ్ళిపోయాడు. బట్టలు మార్చుకుని కాళ్ళయినా కడుక్కోకుండా కుర్చీలో కూర్చున్న నిరంజనానికి ఏనాటిదో ఓ సంఘటన గుర్తు వచ్చింది. దాంతోపాటు అనేకమైన జ్ఞాపకాలు—

ఆవేళ శ్రావణ శుక్రవారం. షికారు ముగించుకుని చీకటిపడ్డాక ఇంటికి వచ్చిన నిరంజనం కొత్త గొంతు వినిపించి పేరంటం ఇంకా అవలేదులావుంది అనుకున్నాడు. 'సాయంకాలమే వచ్చి వెళ్ళిపోవాలి కాని, రాత్రయినా వాళ్ళు కదలకపోతే ఇంట్లో మొగవాళ్ళు ఎంతసేపని వీధుల్లో తిరుగుతారు' అని లోలోపలే విసుక్కుంటూ గదిలోకి వెళ్ళిపోబోయిన నిరంజనం అప్రయత్నంగానే అక్కడ కూర్చున్న వారివైపు ఓసారి చూశాడు తల్లితో మాట్లాడుతున్న ఓ పూర్వసువాసిని, ఆవిడ ప్రక్కనే తల కొద్దిగా వంచుకుని చాప చివర్లో మెలిపెడుతున్న ఓ చక్కని అమ్మాయి— ఆరక్షణం క్రితం అలా విసుక్కున్నందుకు చాలా నొచ్చుకున్నాడు. ఆ పశ్చాత్తాపంతో పాటు వాళ్ళని గురించిన వివరాలు తెలుసుకుంటే బాగుండును అన్న కుతూహలం కూడ పెరిగింది - పట్టుపరికిణీ ఓణీల్లో,

తల్లో బుట్టెడు చామంతి పువ్వులతో కుందనపు బొమ్మలా కుదురుగా కూర్చున్న ఆ అమ్మాయికి పెళ్ళి అయిపోయి వుంటుందనుకునేందుకు అతని మనస్సు అంగీకరించటంలేదు—

బి. ఏ., అయిపోయాక ఏం చేయాలో నిర్ణయించుకోలేని నిరంజనం ఆ ఏడు పూరికేనే వుండిపోయాడు. ఉద్యోగం కోసం పెట్టిన రెండుమూడు అప్లికేషన్ల ఆచూకీ తెలియలేదు.

'ఉద్యోగానికేం, ఇవాళ కాకపోతే రేపయినా వస్తుంది. నా మాట విని...' అంటూ మొదలు పెట్టబోయిన తల్లితో.

'నువ్వు చెప్పబోయేది నాకు తెలుసులే నేను అన్నయ్యల్లాగ నీకు లొంగను పాపం వాళ్ళని అమాయకుల్నిచేసి పద్దెనిమిదేళ్ళకే ఆడపిల్లల్లాగి పెళ్ళిళ్ళు చేసి కూర్చోబెట్టావు.' అన్నాడు నిరంజనం.

ఆవిడ ఏదో అనబోతూంటే, అటుగా వచ్చిన పెద్ద కొడుకు, 'కాలం మారుతోందమ్మా. అంతా మాలాగే వుంటారనుకుంటున్నావా? నీ ముద్దులకొడుకుని పెళ్ళికి ఒప్పించటం కోడల్ని ఎన్నిక చేయటం అంత సులభంకాదు' అన్నాడు నవ్వుతూ—

తల్లిదండ్రులమాట కాదనలేక పెళ్ళిచూపులయినా చూడకుండానే అతను పెళ్ళికి అంగీకరించాడు. పెళ్ళిపీటల మీదే మొదటిసారి అతను పెళ్ళికూతుర్ని చూశాడు.

'ముద్దుల కొడుకేమిటే? నా కందరూ ఒక్కటే. అడగ్గానే ఔనన్నావని నీకేం తక్కువచేశాను. లక్షణమైన పిల్లనే చేశాను అది నీకూ తెలుసు.' అంటూ అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది శ్యామలమ్మగారు.

ఆఖరివాడనో ఏమో, అందరిలోకీ తనంటే తల్లికి అభిమానం ఎక్కువని నిరంజనానికి కూడ తెలుసు—అయితే ఆ మాటే ఇంకొకరెవరైనా అంటేమాత్రం ఆవిడ సహించలేదు. తన మనస్సు బయటపడిపోయినందుకు రోషంకూడా వస్తుంది.

ఆవిడ ఎన్నిసార్లు ప్రయత్నించినా నిరంజనం అలాగే సమాధానం ఇస్తూవచ్చాడు. కాని ఇవాళ మళ్ళీ అమ్మ అలా అడిగితే బాగుండుననిపించిందతనికి.

అతని లెక్కలో ఎన్నిగంటలో గడిచిపోయాయి. టేబిలుమీద హారికేన్‌లాంతరు పెట్టుకుని ఏదో చదువుతున్నట్లు కూర్చున్న కొడుకు దగ్గరికివచ్చి,

'నువ్వు వెళ్ళలేదేం. వదిన వడ్డించేసిందట్లుంది అన్నయ్యవాళ్ళు వెళ్ళికూర్చున్నారు.' అంది శ్యామలమ్మగారు. కాని, ఆవిడ వచ్చి టేబిలు ప్రక్కన నిలబడినతీరు, ఆమె ముఖం కవళికలు ఆవిడ కేవలం అతన్ని భోజనానికి వెళ్ళమని చెప్పటానికి రాలేదని చుట్టుప్రక్కల ఎవరూ లేనప్పుడు కొడుకుతో ఏదో చెప్పాలని వచ్చిందని స్పష్టంగా చెప్తున్నాయి.

నిరంజనం హృదయం ఎగిరి గంతేసింది



ఏమీ ఎరగనట్లు. 'ఏం కావాలి' అన్నాడు కుర్చీలోంచి లేస్తూ.

'అబ్బే ఏమీ అక్కర్లేదు. అన్నం తిందురా' అందావిడ అలాగే నిలబడి.

'సరే పద.' అని పుస్తకంమూసి, 'ఇందాక వచ్చిన వాళ్ళెవరు' అన్నాడు ఆసక్తిని దాచుకుంటూ.

తను చెప్పబోయే దానివిషయమై అతనే అడిగినందుకు కాబోలు ఒక్క క్షణం తెల్లబోయి అంతలోనే సర్దుకుంది.

'ఆబ్బే చాలదూరపు బంధుత్వంలే—మా జామ్మ పెత్తల్లి మనవడికి బావమరిది మరదలు—రామనాథంగారింట్లో పెళ్ళికి వచ్చారుట. వదిన మధ్యాహ్నం వెళ్ళి మాటల సందర్భంలో ఫలానా అని తెలిసిందిట. ఆ పరిచయంతోటే వచ్చిందిందాక—పిల్ల కుదురుగా బాగుందికదూ. సంబంధం కలుపుకుంటే బాగుంటుందనిపిస్తోంది. వదిన కూడ ఆ మాటే అంటోంది' అంది అది కేవలం తన ఒక్కదాని ప్రతిపాదనే అని తెలిస్తే అన్నింటిలాగే కొడుకు 'దీన్నికూడ కాదనేస్తాడేమో'నని మరోమనిషి సాయం తెచ్చుకున్నట్లు. కాని అప్పటికే నిరంజనం తనమాట శిరసావహించటానికి సిద్ధంగా ఉన్నాడని ఆవిడకి తెలియదు పాపం.

ఆసక్తిగా తన మొహంలోకే చూస్తున్న తల్లివంక చూసి నవ్వి 'నీ ఇష్టం.'అన్నాడు నిరంజనం.

మరుసటి సంవత్సరం లా చదవటానికి అతను మద్రాసు వెళ్ళిపోయాడు.

తన సర్వస్వం అయిన ఓ జవ్వని తన కోసం నిరీక్షిస్తూ ఎక్కడో దూరంగా మరో ఊళ్ళో వుండిపోయింది అన్న ఊహ

మాత్రం అతన్ని నిలవనీయకుండా చేసేది. వెరకపోయి ఈ చదువులో చేరాను అనుకున్న సమయాలు కూడ ఉన్నాయి. వివాహం విద్యానాశనం అని మనవాళ్ళెందుకన్నారో అర్థమయింది. కాని ఆ మాటని మాత్రం నిజం చెయ్యకూడదనుకున్నాడు.

జీవనరాగం

చివరి సెలవలలో స్నేహితులంతా మైసూరు బెంగుళూరు టూర్ ప్రోగ్రాం వేశారు. నిరంజనం అభిప్రాయం తెలుసుకోకుండానే అతని పేరు ఇచ్చేసిన మూర్తి తీరా అతను రాననేసరికి తెల్లబోయి,

'ఏమిటోయ్ అమ్మకోసం బెంగపెట్టుకున్న పాపాయిలా శలవలివ్వగానే ఇంటికి పరుగెడతానంటావు. సరదాగా పదిమందీ కలిసి వెళ్ళివద్దాం' అన్నాడు.

'నీకు తెలియదులే అతను రాడేమోనని నేను ముందునుంచీ అనుకుంటూనే వున్నాను' అన్నాడు రావు.

'ఏం?'

'ఏం అంటే అంతే కొన్నాళ్ళుపోతేకాని నీకు తెలియదు.' అన్నాడు రావు, నువ్వు వట్టి అమాయకుడివి సుమా అన్నట్లు మూర్తి వంక చూస్తూ.

'అక్కర్లేదులే ఆ మాత్రం గ్రహించుకోగలను భార్య, సంసారం, బతికున్నాళ్ళూ వుండేవే — కాస్త సరదాగా గడిపేది స్టూడెంటు లైఫ్‌లోనే..'

'నాకా సరదా లక్కర్లేదు కాని నేను సామాను సర్దుకోవాలి దయచేసి వెళ్తారూ...'

'వెళ్ళిపొమ్మంటావు'

'వెళ్ళక్కర్లేదు. నా పనికి అడ్డం రాకుండా వుంటే చాలు.' అంటూ హోల్డాలు పరిచాడు.

'ఇంతకీ నువ్వు వస్తున్నట్లేగదూ' ఏదో అనుమానం వచ్చి రావుని అడిగాడు మూర్తి.

'ఈ ఒక్కసారికీ నాకూ అదే రూలు వర్తిస్తుంది'

'మిమ్మల్ని నమ్ముకుని ప్రోగ్రాం వెయ్యటం నాదే తప్పు.' అంటూ మూర్తి వెళ్ళిపోయాడు.

'దసరాకి క్రిస్మస్‌కి శలవలు అట్టే వుండవు కనక ఎల్లా అంటూ పరుగెత్తేవాడివి ఇప్పుడు తొందరేముంది ఈ శలవలు ఎలా గడుస్తాయా అని భయం వేస్తోంది. ఒక్క పదిరోజులు అందరం కలిసి సరదాగా ఎక్కడి కయినా వెళ్ళివద్దాం.' అన్నాడు రావు ఎఫ్ ఎల్. పరీక్షలయిపోయిన రోజు రాత్రి—

'అయ్య బాబోయ్, ఇప్పుడా?' అనుకున్న నిరంజనం కళ్ళల్లోకి చిత్రమైన కాంతి లాంటిది వచ్చింది. అది స్నేహితుడికి కనిపించకుండా ప్రక్కకి తిరిగి పుస్తకాలు తొత్తిపెడుతూ, 'సారీ రావ్. వీలయితే ఇవాళే వెళ్ళిపోదాం అనుకున్నా అసలు. ఈ చాకలివెధవ గుడ్డలు తేలేదు. బజారులో కొనాల్సినవి కూడ వున్నాయనుకో... నెక్స్టియరు కలుస్తాంగా.' అన్నాడు.

'సరేలే అప్పటికింకెన్ని ఆటంకాలు వస్తాయో. నేను వేరే యిల్లు తీసుకుని ఏకంగా ఫామిలీని తెచ్చుకుందా మనుకుంటున్నాను. చదువయిపోగానే ఇక్కడే యేదో వుద్యోగం యిప్పిస్తా నంటున్నారు మామగారు. నాకూ ప్రాక్టీసు చెయ్యాలని లేదు. అందుకే కాలేజీ తెరవగానే ఇల్లు చూసుకుందా మనుకుంటున్నాను.'


'నువ్వు ఇల్లు వెతుక్కునేటప్పుడు ఎక్కడయినా ఓ గది కనిపిస్తే నాకు చెప్పు, నేనూ ఈ హాస్టలు మార్చేయాలనుకొంటున్నాను.'

'ఇంతకీ నువ్వు రానంటావు—ఆ సంగతి వదిలేసి ఇంకేదో మాట్లాడుతున్నాం మనం' అన్నాడు రావు నవ్వుతూ.

ఇంటి ముందు జట్కా దిగుతూంటే ఏమిటో బిడియంగానూ, చెప్పలేనంత సంతోషంగానూ కూడ వున్నట్లనిపించింది నిరంజనానికి. లోపలికి వస్తూ మీనాక్షి కోసం వెతుక్కుంటున్నట్లు ఇటూ అటూ చూస్తూనే సామాను తెచ్చిపెట్టిన బండివాడికి డబ్బులిచ్చి పంపించాడు. ఇల్లంతా ఇంత నిశ్శబ్దంగా వుందేమిటి ఎవరూ కనిపించరేం అనుకుంటూ లోపలికి వెళ్ళాడు. తులసి పూజ ముగించుకుని లోపలికివస్తున్న శ్యామలమ్మగారు కొడుకుని చూసి యింత మొహం చేసుకుని 'అబ్బాయొచ్చాడురా— ఎక్కడా జట్కా ఆగినట్లయినా లేదేం— ఆలశ్యం అయిపోయింది ఇవాళ్టికి రావేమో అనుకుంటున్నా.' అంది ఆప్యాయంగా.

'కాస్త ఆలశ్యమయిందిలే — అన్నయ్యేడీ. పిల్లలంతా ఎక్కడికి పోయారు.' అన్నాడు. వంటింట్లో అటు తిరిగి కూర్చుని ఏమిటో చేస్తున్న మీనాక్షినే చూస్తూ తల కొద్దిగా తిప్పి ఓరగా వెనక్కి చూడబోయిన మీనాక్షి నిరంజనం తనవంకే చూస్తూండటం వల్ల పట్టుబడిపోయినదానిలా చటుక్కున తల తిప్పేసుకొంది నవ్వుకుంటూ. నిరంజనానికి కూడ నవ్వు వచ్చింది.

అదేమీ గమనించని శ్యామలమ్మగారు 'అన్నయ్యిప్పుడే ఎక్కడికో వెళ్ళినట్లున్నాడు. పిల్లలందరికీ ప్రొద్దుటిపూట స్కూళ్ళు



మెష్కాలరా! శోధించి చూశాను. మీకు ఇప్పట్లో గండాలేం లేవు. మీ ఆయుస్సు గట్టిదే. కాని ఎటువంటి శంకలుగాని లేకుండా మీరు నా దగ్గర నిరభ్యంతరంగా వైద్యం చేయించుకోవచ్చు.

ఏదీ మీ చెయ్యి నాడి ఎలాగానే వుంది. నాలిక?— ఆరోగ్యంగానే వుంది గుండె?— కొట్టుకుంటూంది, మరేమీ భయంలేదు.

ఇక— మీ రోగమేమిటో మీరేమీ చెప్ప నక్కర్లేదు దొరికేసింది, పట్టు, మీ వ్యాధి ఏమిటో కనిపెట్టేశాను.

ఇప్పుడు—నేనడిగే వాటికి అవును లేదా కాదు - ఉంది, లేదు అనేమాత్రం సమాధానం చెప్పండి.

రోజూ ఆకలి బాగా వేస్తుందా?

మలబద్ధకం వుంటుందా?

కళ్ళు చికట్లు కమ్మటం?

నోటమ్మట ఊట నీళ్ళూరుతాయా?

తిన్నది సరిగా జీర్ణమవుతుందా?

కీళ్ళనొప్పులూ, కళ్ళ మంటలూ?

నీరసం, ఆయాసం?

దగ్గు, రొంప?

వ్యసనాలో?— చుట్ట, బీడీ, సిగరెట్, తాంబూలం?

పొగాకు, జరదా, కాదా?

సుఖ వ్యాధుల్లాంటివి?

మీకీ బాధ ఎంతకాలం నించీ వుంది?— ఇంతవరకూ ఆయుర్వేద, హోమియోపతి, ఊనానీ పద్ధతుల్లో ఏవి మందులు వాడారు?— ఏఏ డాక్టర్లను చూశారు?— ఎన్ని నెలలు?

మీ కుటుంబంలో మీ వారికి గాని, మీ పూర్వీకులకు గాని ఇటువంటి వ్యాధులు వుండేవా?— ఉన్నట్టు చెప్పుకునే వారా?

మీ వాళ్ళు ప్రస్తుతం మీతోనే ఉన్నారా? - ఊళ్ళో ఉన్నారా?

మీకు పిల్లలెందరు?

వేసక్టమీ చేయించుకున్నారా?

మీ బరువెంత?— ఎత్తు? ఛాతీ?— నడుమెంత?

ఇంకేం ఇంక ప్రశ్నలేం లేవు. మీకు బొత్తిగా ఓపిక లేనట్టుందే. సరే అంత నీరసంగా ఉంటే ఇలాగండి?

ఈ మాత్రలు ప్రతి పూటకు రెండేసి వేసుకోవాలి. అలాగే ప్రతి మూడు గంటలకి ఒక్కొక్క చెంచా మందు అరపావు నీళ్ళతో కలిపి పుచ్చుకోవాలి. ఈ పొట్లాలు ప్రతి రెండు గంటలకి ఒక పొట్లం తేనెతో వేసుకోండి. ఉదయం లేవగానే ఈ ఘృతం, రాత్రి పడుకోబోయేటప్పుడు ఈ కషాయం పుచ్చుకోవాలి.

ఇక పథ్యం—

కాఫీ, టీ ఫలహారాలు పనికిరావు.

ఆకు, కాయ, దుంప కూరలు మీకు పడవు. పప్పులు కల్లో కూడా తలపకూడదు. కారం, పులుపు, ఉప్పు అస్సలు స్మరించనే కూడదు. బెల్లం, పాలు ఈ రోగానికి పరమశత్రువులు. ఆవకాయల్లాంటి ఊరగాయలు, ఉప్పుగాయలు— నీటి వూసే ఎత్తటానికి వీల్లేదు.

పంచదార, నెయ్యి, పాలు— ఈ పేర్లు మీరు మరిచి పోవాల్సిందే

ఈ ప్రకారం పథ్యం చేస్తూ, మందులు సక్రమంగానే వాడితే అంతవరకూ సేవించండి. మొదట్లో మీకు కొంచెం కష్టంగా ఉండవచ్చు కాని, కొంతకాలం తరవాత మీకే అలవాటు అయిపోతుంది.

జీవనరాగం

కదూ వెళ్ళారు.— నువ్వు కాళ్ళు కడుక్కురా కాఫీ తాగుదువుగాని' అని, 'ఆ కూర నేను తరుక్కుంటాను కాని నువ్వు లేచి కాస్త కాఫీ కలిపియ్యమ్మా' అంది వంటింట్లో వున్న కోడలి నుద్దేశించి.

'శాఖ మాకు సెలవు.' అంటూ గెంతుతూ వచ్చిన పాప 'ఎప్పుడొచ్చావు బాబాయి' అంటూ సంబరంగా పలకరించి పుస్తకాలు అలమారులో సర్దేసింది. స్నానం చేసి వస్తున్న వదినగారు ఓసారి నవ్వుతూ మరిదిని పలకరించి 'బొట్టు పెట్టుకు వస్తా,' అంటూ గదిలోకి వెళ్ళిపోయింది.

అందరూ పలకరించటం అయింది. బజారుకి వెళ్ళిన అన్నయ్యా, బడికి వెళ్ళిన మిగతా పిల్లలూ వచ్చేస్తారేమో కాని అసలు మనిషి మాత్రం ఆ వంటిల్లు వదిలి రావడం లేదు. ఇక్కడ మాట్లాడుతున్న వాళ్ళందర్నీ వదిలేసి తనే లోపలికి పరుగెత్తితే ఏం బాగుంటుంది— తల్లి అడుగుతున్న వాటికి సమాధానాలు చెపుతున్నాడే కాని అతని దృష్టి మాత్రం అక్కడ లేదు.

'పాపా, ఓసారిలా రా,' పిన్ని పిలుపు విని పాప పరుగెత్తుకు వెళ్ళింది. కాస్సేపటి తరువాత వేడి వేడి కాఫీ గ్లాసు బాబాయి ముందు వుంచి రెండు చేతులూ చూసుకుంటూంటే,

'నువ్వేం తీసుకు రాక పోయావమ్మా. చెయ్యి కాలి ఉంది ఏదేమును' అంది శ్యామలమ్మగారు.

'నేనెందుకు పడేస్తాను. చెయ్యి కాలితే పరికిణీతో పట్టుకునేదాన్ని.' అంది పాప పౌరుషంగా. ఆవిడ నవ్వుకుని, 'అబ్బాయి స్నానం చేస్తాడేమో. నీళ్ళు కాగాయో లేదో చూడు' అని కోడలికి చెప్తూనే వంట గదిలోకి వెళ్ళిపోయింది. పాపతో కబుర్లు చెపుతూ కాఫీ తాగుతున్న నిరంజనం మీనాక్షి కోసం చూసి చూసి లేచి వంటింటి వేపు వెళ్ళబోయాడు. అక్కడ అదివరకు మీనాక్షి కూర్చున్న దగ్గర వదినగారు కూర్చుని కూర తరుగుతోంది. 'సంగీనా ఇలా పెరటి గుమ్మంలోంచి జారుకొంది కాబోలు' అనుకుని, ఏవో అడుగుతున్న పాప మాటలకి జవాబు చెప్పకుండా గదిలోకి వెళ్ళాడు.

(ఇంకా ఉంది)



బల్లివైద్యం

మల్లన్న మంత్రి రాజ్యానికి కొంత దూరంలో ఒక రాజు ఉన్నాడు. ఆ రాజుకు పది పన్నెండేళ్ల వయస్సుగల కిశోరుడు అనే కొడుకు ఉన్నాడు. ఒకనాడు కిశోరుడు గ్లాసుతో మంచి నీళ్లు తాగుతూ పక్కగా ఉన్న అద్దం వైపు చూసేడు. సరిగ్గా అదే సమయంలో ఒకబల్లి మీద నుంచి కిందకు పడింది. కిందకు పడుతున్న బల్లి, రాజకుమారుడు తాగుతున్న గ్లాసు, ఆ అద్దం ఒకే కోణంలో ఉండడం వలన కిశోరుడికి తాను మంచి నీళ్లతో పాటు బల్లిని కూడా మింగి వేసినట్లు కనిపించింది.

కిశోరుడు తాను బల్లిని మింగి వేశాననుకొని భయపడ్డాడు. వెంటనే వైద్యులు వచ్చి అతనికి చికిత్స చేశారు. అతను బల్లిని మింగలేదని వైద్యులు యెంతగా నచ్చ చెప్పినా, అతనికి నమ్మకం కుదరలేదు. క్రమంగా అది మానసిక వ్యాధిగా పరిణమించి కిశోరుడు మంచం పట్టాడు. ఎవరు యెన్ని విధాల వైద్యం చేసినా గుణం కన్పించలేదు.

దానితో రాజుకు చాలా కోపం వచ్చి రాజ వైద్యుణ్ణి దేశం నుంచి బహిష్కరించాడు. రాజ వైద్యుడు ఆ రాజ్యాన్ని విడిచిపెట్టి వెళ్లిపోతూ దారిలో ఒక సత్రంలో మకాం చేశాడు.

ఆ సమయంలోనే మల్లన్న మంత్రి మారు వేషంలో దేశాటన చేస్తూ ఆ సత్రానికే చేరుకొన్నాడు. విచారంగా ఉన్న రాజ వైద్యుణ్ణి చూసి మల్లన్న మంత్రి అతని విచారానికి కారణం అడిగేడు మొదట్నుంచి జరిగిదంతా రాజ వైద్యుడు మల్లన్న మంత్రికి చెప్పాడు. మల్లన్న మంత్రి తాను ఆ వ్యాధిని నయం చేయగలనని చెప్పగానే రాజ వైద్యుడు మల్లన్న మంత్రిని తీసికొని తిరిగి రాజు వద్దకు వెళ్లి, యిలాగ అన్నాడు.

'ప్రభూ! వీరు మా గురువులు వైద్య శాస్త్రంలో నిధులు, కిశోరుని వ్యాధిని గురించి చెప్పగానే వైద్యంచేయడానికి సమ్మతించి యిక్కడకువచ్చేరు'

రాజు ఆందుకు సంతోషించి, మల్లన్న మంత్రి కిశోరుడికి వైద్యం చేయడానికి సమ్మతించాడు. మల్లన్న మంత్రి రాజకుమారుణ్ణి ఒకచోట నిలువబెట్టి అతనికి కొంచెం దూరంలో ఒక అద్దాన్ని ఉంచాడు. ఆ అద్దానికి యేదో ఒక పసరు రాసి అందులో చూస్తూ, యిలాగ అన్నాడు.

'అబ్బాయీ! నీవు ఒక తెల్లని బల్లిని మింగేవు ఈ పసరు మహత్తు వలన ఆ బల్లి యీ అద్దంలో కన్పిస్తూ ఉంది. అది యిప్పుడు నీ కడుపులో యెడమవైపున తిరుగుతుంది'

దానితో కిశోరుడికి మల్లన్న మంత్రి మీద నమ్మకం కలిగింది వెంటనే మల్లన్న మంత్రితో యిలాగ అన్నాడు.

'వైద్యుడుగారూ! వీళ్లందరూ నేను బల్లిని మింగలేదని అంటున్నారు. లోపల బల్లి ఉందని వాళ్లతో చెప్పండి వాళ్లు నా మాట అసలు నమ్మడం లేదు, అయినా, నేను మింగిన బల్లి అంత తెల్లగా లేదు.'

'కాని యిన్నాళ్ళ నుంచీ కడుపులో ఉండి పోవడం వలన ఆ బల్లి పాలి పోయిందని నచ్చజెప్పి మల్లన్న మంత్రి కిశోరుడికి వైద్యం చేయడం ప్రారంభించాడు. మల్లన్న మంత్రి కిశోరుడికి వాంతుల్ని కలిగించే మందు యిచ్చాడు.

కిశోరుడు వాంతులు చేసికొనడం ప్రారంభించాడు. ఆ సమయంలో మల్లన్నమంత్రి యెవరూ చూడకుండా, తాను రహస్యంగా ఒక చిన్న పెట్టెలో దాచి ఉంచిన తెల్ల బల్లిని ఆ వాంతిలో పడవేసి యిలాగ అన్నాడు.

'అబ్బాయీ! యిదిగో యిలాగ చూడు నీవు మింగిన బల్లి పైకి వచ్చి వేసింది'

కిశోరుడు ఆ మాటలను విని తాను చేసికొన్న వాంతిని చూశాడు. అందులో బల్లి కన్పించింది. దానితో తన కడుపులో ఉన్న బల్లి బయటకు వచ్చి వేసిందన్న నమ్మకం కలిగి క్రమంగా కిశోరుడు ఆరోగ్యవంతుడయ్యేడు. రాజూ, రాజ వైద్యుడూ కూడా మల్లన్న మంత్రిని యెంతగానో గౌరవించారు.

మల్లన్న మంత్రి

కౌటిల్య

ఇప్పుడు మీరు కాల్చబోతున్న సిగరెట్టు అమ్మకంలో ఇతర రకాలన్నిటిని దాటిపోయింది...



పొగాకు ఎంతశ్రేష్ఠమో, రుచి అంతశ్రేష్ఠము



మొట్టమొదటి పీల్పుతోనే అది చార్మినార్ అని తెలుసుకుంటారు. రుచిలో ఒక ప్రత్యేకత ఉన్న సిగరెట్టు అది. శ్రేష్ఠమైన పొగాకులను ఏరికూర్చి, వజీర్ సుల్తాన్ వారు మెరుగు జేసిన రుచి యిది. ఆ ప్రసిద్ధమైన రుచిని కలుగ జేయడానికి జాగ్రత్తగా పొగాకులను బాగుచేసి, ముమ్మారు పరిపక్వం గావించినారు.

అసమానమైనది

చార్మినార్

ఇండియాలోకెల్లా గొప్ప సిగరెట్టు

వజీర్ సుల్తాన్ తయారీ

GMYS-24 Tl

రాధామాధవ తత్త్వం





ధర్మపథం

బులుసు వెంకటరమణయ్య

ప్రేమించటమనేది ప్రతి ప్రాణికి సహజం!

పశు పక్ష్యాదులున్నూ తమ జాతినీ, తమ సంతానాన్నీ ప్రేమిస్తూ వుండడం మనం చూస్తున్నాము.

తన లేగ దూడ కానరాకపోతే ఆవు 'అంబా' అంటూ తన కలతపాటును వెల్లడిస్తుంది కాకి, తాను గూడుకట్టి గుడ్లు పెట్టిన ప్రాంతాలకి ఎవ్వరినీ చేరనివ్వదు.

జ్ఞానం వున్న మానవుల సంగతి చెప్ప నక్కరలేదు. వారి ప్రేమ పెక్కు విధాలుగా ఉంటుంది. తలిదండ్రులకు బిడ్డల మీద ఎంతో ప్రేమ ఉంటుంది. బిడ్డలకున్నూ పితరులపైని ప్రేమ అధికమే! దేవుని మీద ప్రేమ లేకుంటే గుడికి పోవడం జరగదు. పెళ్ళి అయాక భార్యాభర్తలకు పరస్పరం ప్రేమ లేకపోతే వారి సంసారం బాగుపడదు.

పిన్నలకు పెద్దలయందు ఉండే ప్రేమనే భక్తి అంటారు. పెద్దలకు పిన్నలయందు ఉండే ప్రేమ వాత్సల్యం! భార్యాభర్తలకు అన్యోన్యంగా ఉండే ప్రేమ మాత్రమే ప్రేమగా వెలాసిల్లే అవుతున్నది. అందుకే దేవుని యందు వుండే ప్రేమ భక్తిగా ప్రసిద్ధమై ఉన్నది

అయితే—ఈ ప్రేమల్లో తారతమ్యాలు లేకపోలేదు.

కొందరు పిన్నలకు పెద్దలయందూ, దైవమునందూ భక్తి లేక పోవచ్చును. కొందరు పెద్దలకు పిన్నలయందు వాత్సల్యం లేకపోవచ్చును. ప్రేమ విషయంలోనూ ఆ రీతినే ఉండవచ్చును. కాని, యిది చాలా అరుదు.

వాస్తవానికి-భక్తి, వాత్సల్య, ప్రేమలలో చివరిదే బలవత్తరమైంది. కని పెంచిన వాళ్ళయందుండే ప్రేమకన్నా కట్టుకున్న వాళ్ళయందు ఉండే ప్రేమ అధికమనే మాట పరంపరంగా వస్తూ ఉన్నది.

పెండ్లికాగానే కన్యక ప్రేమ భర్తవైపూ, అత్తవారివైపూ మొగ్గుతుంది. భార్యను ప్రేమిస్తున్న యువకుడు తల్లిదండ్రులను ఎదిరించడానికీ, అవసరమైతే వేరుగా వుండడానికీ సిద్ధమే!

ప్రేమలో యిట్టి మహత్తర శక్తి వున్నందువల్లనే భగవంతుడినే సర్వస్వంగా నమ్ముకున్న భక్తుడు భక్తిని చూపడం కంటే అనురాగాన్ని చూపడానికే ఆశపడతాడు. దేవుని పతిగా భావించి, తన్ను భార్యగా ఊహించుని ప్రేమను వెల్లడిస్తాడు; సేవలు చేస్తాడు.

రవీంద్ర కవీంద్రుని గీతాంజలిలో ఈ భావమే కానవస్తుంది.

పదహారు వేలమంది గోపికలూ శ్రీకృష్ణ భగవానుని ప్రేమించారంటే ఆ ప్రేమ యిట్టిదేకాని, భౌతికమైనదికాదు.


వారి ప్రేమను శ్రీకృష్ణుడు అంగీకరించడానికి-వారికి తన యెడల ఉన్న — అపారమైన - అనిర్వాచ్యమైన ఉదాత్తభావమే కారణం! రాధామాధవుల ప్రేమతత్త్వం యిట్టిదే!

మొదట్లో రాధాదేవి ప్రసక్తి కానరాదు. మాధవుని యందు జనసామాన్యానికి వుండే భక్తి పరిణతమైన తర్వాత ఆ సంబంధం ఏర్పడింది!

రాధామాధవుల ప్రణయం భగవంతునిపై పరమభక్తుడికి వుండే అపారమైన ప్రేమనే వెల్లడిస్తుంది.

దాన్ని లౌకిక సంబంధంగా గ్రహించరాదు.





■ 'నీకీ జన్మలో పెళ్ళయ్యే యోగంలేదు' ఉసూరుమంటూ కుర్చీలో కూలబడ్డాడు మోహన్.

'వెరీగుడ్' పకపక నవ్వసాగింది గీత.

'నోరు మూసుకో నాకు ఒళ్ళు మండుతోంది'

'సార్. ఒక్కక్షణం...వదినా! ఐస్‌వాటర్' అని లోపలికు అరచి లేచి వచ్చి అన్న కూర్చున్న కుర్చీ చేతి మీద కూర్చుంది గీత

'నోరు మూసుకుంటాను గాని, ఈ విషయం చెప్పు. నా కెందుకు పెళ్ళయ్యే యోగం లేదు' ఆమె కళ్ళు చిలిపిగా నవ్వుతున్నాయి.

కాసేపు నిశ్శబ్దంగా వుండి నిట్టూరుస్తూ అన్నాడు మోహన్.

'నువ్వే విషయాన్ని సీరియస్‌గా తీసుకోవడం ఎప్పుడు నేర్చుకుంటావు గీతా!'

అన్నయ్య భుజాల చుట్టూ చేతులువేసి అతన్ని కుదిపేస్తూ అంది గీత 'నా విషయాలన్నీ చూచి పెట్టడానికి మా అన్నయ్య వున్నాడుగా.' అతను మాట్లాడకుండా చెల్లెలి కళ్ళల్లోకి ఆప్యాయంగా చూస్తూ కూర్చున్నాడు. ఒక్క క్షణం మౌనంగా వున్న గీత వదిన ఐస్‌వాటర్ తేవడం చూచి పకపక నవ్వసాగింది.

'అయ్యో! వదినా...ఇప్పుడు అన్నయ్య ఒళ్ళు మండడం మానేసింది. చూడు ఎంత చల్లగా అయిపోయిందో!...వెంటనే కాఫీ అర్జంట్...'

శారద సన్నగా నవ్వుకుంటూ కాఫీ తీసుకురావడానికి వెళ్ళింది. అన్నా చెల్లెళ్ళిద్దరూ మేడమీద కెళ్ళారు పిట్టగోడమీద ఎక్కి కాళ్ళూపుతూ కూర్చుంది గీత

'ఏయ్ మొద్దా! పడ్తావు' దగ్గిరకొచ్చి చెల్లెలిని పట్టుకుంటూ కసురుకున్నాడు మోహన్ కానీ గోడ దిగలేదు. శారద కాఫీలతో వచ్చింది. అంతా సర్దుకున్నాక అడిగింది గీత.

'ఇప్పుడు చెప్పు ఎందుకంత విసుక్కున్నావు నామీద'

మోహన్ శారద వైపు తిరిగి నవ్వుతూ అన్నాడు.

'చూశావా శారదా! గీతకు పెళ్ళియోగం లేదే అని ఎంత బెంగో'

చటుక్కున గోడదిగి అన్న వెనక్కి వచ్చి అతని మెడను రెండు చేతులతో చుట్టేస్తూ 'అన్నయ్యా! పెళ్ళికాకపోతే అంతబెంగగా వుంటుందా?' అంది తమాషాగా నవ్వుతూ. ఒక్కక్షణం నిశ్శబ్దం తర్వాత అన్నాడు మోహన్.

'చూడు గీతా! నా దగ్గర నీకు రహస్యాలెందుకు చెప్పు, ఇలారా నీ మనసులో ఏముందో నాకు చెప్పు'

అన్నయ్య స్వరంలో మార్పుకు గీత ఉలిక్కిపడింది. మౌనంగా అన్న ప్రక్కన వచ్చి కూర్చుని, అతని వేళ్ళు ముడుస్తూ అంది. 'నాకు నీ దగ్గర రహస్యాలేముంటాయన్నయా!'

'అదికాదు చెల్లెమ్మా...నువ్వు ఎందుకని అందర్నీ కాదంటున్నావో నాకర్థం కావడం లేదు. నీకు నచ్చుతాడనే నమ్మకం వుంటేనే నీకు చూపిస్తున్నాను. నువ్వో, అతనో, ఎవరో ఒకరు కాదనేస్తున్నారు. ఇంటర్వ్యూ పేరిట పూర్ — ఫెలోస్ వాళ్ళను హడలు కొట్టేయడంలేదు కదా నువ్వు' కొద్దిగా నవ్వాడు మోహన్.

'ఆడదాని ఇంటర్వ్యూకే హడలి పోయేవాడు పెళ్ళి చేసుకోకపోతే నేమంట?'

'సరే ఆ విషయాన్ని వదిలెయ్. నీ మనసులో ఎవరైనా వుంటె చెప్పు ... నేను

నీ మాట ఎప్పుడైనా కాదన్నానా?'

అంతవరకు మౌనంగా తలవంచుకుని కూర్చున్న గీత నిటారుగా కూర్చుంది.

'నా మనసులో వుండేది నాకు తెలియడం లేదన్నా, నీకేమన్నా తెలుస్తోందా? ఏం వదినా! నా మనసులో ఎవరైనా వున్నారేంటి?' అన్న వైపు కొంటెగా చూస్తూ అంది గీత. శారద సన్నగా నవ్వుకుంది.

'నిజం చెప్పు గీతా! తమాషాకు కాదు' మోహన్ నవ్వలేదు.

'నిజం చెప్తే నమ్మవు కదా! సరే వుండు వెంటనే ఎవరో ఒకర్ని ప్రేమించేస్తాను. వదినా! నువ్వు చెప్పు ఎవరిని ప్రేమించను? కాలేజీ మానేసినాయె! మనింట్లో పనిచేసే రాఘవులు తప్ప వాకిటికెవరూ మగపురుషులు కన్పించడం లేదు. వాడు మరీ ముసలివాడై పోయాడు వదినా!' ఈ మారు కొద్దిగా నవ్వింది శారద ఆడబడచు జాలి గొలిపే మొహం చూసి. ఇక ఏమీ చెయ్యలేక తనూ నవ్వేసాడు మోహన్. అందరి నవ్వులూ ఆగిపోయాక మెల్లగా అడిగాడు.

'సరే. నీకెటువంటి వాడు కావాలో చెప్పు గాలిస్తాను'

గీత జవాబు చెప్పలేదు.

'చూడు గీతమ్మా! ఎప్పుడూ మాతో వుండిపోలేవు. అది నువ్వు — పైకి చెప్పకపోయినా నీకూ తెలుసు అటువంటప్పుడు నువ్విప్పుడు సిగ్గుపడి నిన్ను నువ్వు దాచుకుంటె తర్వాత గతించిపోయిన దానికి అందరం చింతించాల్సివుంటుంది'

'లేదన్నయ్యా. నేను సిగ్గుపడడంలేదు' వేలమూపులు చూస్తూ అంది గీత.

'అయితే చెప్పు. నీ మనస్సు విప్పి మాట్లాడు. నీకెటువంటి డిగ్రీ వున్న వాడు కావాలి?'

'ఏ డిగ్రీ అయినా సరే. ఒక డిగ్రీ వుంటేచాలు పొట్ట గడవడానికి'

'ఎంత ఆస్తి వుండాలి'-

'అవసరాలు తీరేంత'

'ఇంటికి ఏ కోడలు కావాలనుంది?'

'అటువంటి అభ్యంతరాలేం లేవు'

'అత్తా, ఆడబిడ్డలుండచ్చా?'

'నిరభ్యంతరంగా'

'ఎటువంటి అందాన్ని నువ్వు కోరుకునేది?'

'అందమా?...నీలా వున్నా చాలు' అంతవరకు సీరియస్‌గా వున్న గీత ఇక ఆగలేనట్టు పక్కున నవ్వేసింది. మోహన్ కూడా నవ్వుతూ శారదవైపు చూచాడు.

ఆమె సంతృప్తిగా తల వంచుకుంది.

కొద్దిసేపు ముగ్గురూ నిశ్శబ్దంగా కూర్చున్నారు. తనతో ప్రమేయంలేని ఆ అన్నా చెల్లెళ్ల మధ్య కూర్చోలేక లేచి వెళ్లిపోయింది శారద. తను అక్కడ వుండడంమూలంగా గీత ఫ్రీగా మాట్లాడలేకపోతోందని కూడా ఆమెకు అనుమానం కలిగింది. వెళ్లిపోయే ఆమెను ఇద్దరూ వారించలేదు. గీత కోరుకుంది కూడా అదే. ఆమెకు వదిన అంటే ఇష్టమేగాని ముభావంగా వుండే వదినదగ్గర తన మనస్సును విప్పుకోవాలనిపించలేదు. ఇప్పుడు తల్లీ, తండ్రీ, ఆడదిక్కూ, మొగదిక్కూ అన్నీ అన్నయ్యే. వదిన పూర్తిగా వెళ్లిపోయేవరకు ఆగి మొదలెట్టింది గీత.

'అన్నయ్యా! నువ్వు అన్నీ మామూలు విషయాల గురించి అడిగావు కానీ అంతకంటె భిన్నమైన వేవో కోరుకుంటాను నేను. ఆ కోరికలు నీకు వాస్తవానికి దూరంగా అన్పించవచ్చు చిత్రమైనవి అనుకోవచ్చు ఈరోజు అన్నీ నీకు చెప్తాను. విని హేళన చేయకు.'

'గీతమ్మా! నేను నిన్ను హేళన చేస్తానని నువ్వనుకుంటున్నావా?'

ఆమె అన్నకు జవాబు చెప్పకుండా తన ధోరణిలో మొదలెట్టింది.

'నాకు మొదటి నుండీ అశాంతి అంటె భయం. మన బాల్యమంతా అందులోనే గడచిపోయింది... చిన్న విషయాలను పెద్దవి చేసుకుని అశాంతిని కొని తెచ్చుకునే మనుష్యులకు నేను సానుభూతిని చూపించలేను. లోపల ఏడ్చినా, పైకి నవ్వగలగాలి. తను నవ్వుతూ ఎదుటివారిని నవ్వించగలగాలి...' చెల్లెలిని మధ్యలోనే ఆపుతూ అన్నాడు మోహన్,

'చూడు చెల్లెమ్మా! మనిషికి బాధలంటూ వుండకపోవు. వాటిని తన ఆప్తులకు చెప్పుకుని తృప్తి పడతాడు, తన భారం తీర్చుకుంటాడు. ఒక రకంగా ఈ బాంధవ్యం భార్యాభర్తలలో ఎక్కువగా వుండాలి. ఒకరి బాధలు ఒకరు పంచుకోకపోతే వాళ్లు భార్యాభర్తలయి లాభమేమిటి?'

'దానిని నేను కాదనడం లేదన్నయ్యా! అన్నిటిని సమంగా పంచుకున్న భార్య అతని కష్టాలనుకూడా సమంగా పంచుకోవల్సిందే... కానీ...కాని దానికీ ఒకగిరి గీసుకోవాలి. జీవితంలో సుఖాలకంటె కష్టాల శాతం ఎక్కువ. మనం కష్టాలలో జీవిస్తున్నామని పదేపదే అనుకోకూడదు భార్యతో ఇరవయి నాలుగు గంటలూ చర్చించకూడదు. కష్టాలలోనే సుఖాన్ని వెతుక్కుని నవ్వగలగాలి. నా భయం ఏమంటే భర్త కొరకు అన్నీ వదులుకున్నట్టే భార్య కొద్దికొద్దిగా తన వ్యక్తిత్వాన్నికూడా వదులుకోవడం మొదలెడుతుంది. క్రొత్తలో భర్తను ఓదార్చిన భార్య, భర్త మనస్తత్వానికి అలవాటుపడిపోయి తనను తను ఓదార్చుకోవలసిన స్థితికివస్తుంది భర్త సాహచర్యంలో ఆమెకూ జీవితమంతా కష్టాలమయంగా అన్పిస్తుంది. తనను ఓదార్చుకోలేక, భర్తను ఓదార్చలేక స్త్రీ మానసికంగా కృంగిపోతుంది. దాని ఫలితం కలతలు, అశాంతి. అటువంటి వాతావరణంలో పెరిగే పిల్లలకు ఎంత మానసికానందముంటుందో నువ్వే ఆలోచించు.'

ఆవేశంగా చెప్పుకుపోతున్న చెల్లెలిని కొత్తగా, వింతగా చూస్తున్నాడు మోహన్.

'అనారోగ్యం మనుష్యులకు రాక మానుకురాదు. 'నాకు జబ్బువచ్చిందే' అని పదేపదే గొణుక్కోవడంవల్ల లాభంలేదు అది పోయేమార్గం చూచుకోవాలిగాని భార్య ఎదురుగా కూర్చుని 'నాకు సరిగ్గా జీర్ణం కావడంలేదు, కళ్ళు మంటలు, ఒంట్లో వేడిగావుంటోంది' అంటూవుండే అతనికి జబ్బుపోదు సరిగదా ఆమెకు మనోవ్యాధి పట్టుకుంటుంది. ఈ రకం మనుష్యులు డాక్టర్ల దగ్గరకు వెళ్లడానికి ఇష్టపడరు. బహుశ వీళ్లు ఈ సానుభూతిని కోరుకుంటారేమో ఎక్కువగా అన్పిస్తుంది నాకు. నిజమే. ఆమె సానుభూతి చూపిస్తుందిగాని మందిచ్చి జబ్బును మాయం చేయలేదుకదా! తలనొప్పి అయితే అమృతాంజనం వ్రాయగలదు. కాళ్ళనొప్పులయితే కాళ్ళు పట్టగలదు లోపల జీర్ణాశయంలో వుండే అవకతవకలను ఆమేం చేయగలదు సానుభూతి చూపించడం తప్ప. ఆ తర్వాత ఆమె మనోవ్యాధికి ఎవరు సానుభూతి చూపించాలి?...సాధ్యం అయ్యేపనిని సాధించుకోవాలి. సాధ్యం కాని దాని గురించి మర్చిపోవాలి. అంతేకాని చేతులు ముడ్చుకుని

నీకీజన్మలో పెళ్లికాదు

దిగులుపడుతూ కూర్చుంటే ఆయననుట్టి ఏడుస్తూ, భార్యాబిడ్డలు.. అంతకంటే వేరే ఎక్కడా నరకం చూడాల్సిన అవసరంలేదు.'

'ఇంకొక రకం మనుష్యులుంటారు చీటికి మాటికి కోపం తెచ్చుకుంటూ. కానీ వీళ్ళలో సుగుణం కాని సుగుణం ఏమంటే వెంటనే తను కోప్పడ్డ విషయం కూడా మర్చిపోతారు. వీళ్ళకు ఆమధ్య కాలంలో పిల్లలు బిక్కు బిక్కుమని పోయి ఎంతగా భయపడిందీ తెలియదు భార్య మనస్సు ఎంత గాయపడిందీ తెలియదు. మరు నిముషంలో వాళ్ళు మామూలుగా మాట్లాడ గలరు తిట్లు భరించిన భార్య కూడా అలాగే మాట్లాడాలనుకుంటారు. ఆవిడ కంటూ కాస్త ఆత్మాభిమానం వుంటుందని ఆలోచించరు. అల్పసంతోషి యైన స్త్రీ అయితే అతనితోపాటు నవ్వుతుంది. కానీ మరలా ఏ నిముషంలో అతనికి కోపం వస్తుందోనని లోపల భయపడుతూనే వుంటుంది. ఆ గృహిణి ఎంతకాలం అలా భయాలమధ్య బ్రతగ్గలదు? ఆ ఇంట్లో ఆమెకు ఆత్మ సంతృప్తి వుంటుందేమో గాని శాంతిమాత్రం కాగడాపెట్టి వెతికినా కన్పించదు.'

ఎప్పుడూ గలగల నవ్వడమే తెలిసిన చెల్లెలు ఇన్ని విషయాలు చెప్తుంటే ఆశ్చర్యంగా వింటున్నాడు మోహన్.

'నా భర్త నా వ్యక్తిత్వానికి కాస్త విలువ నివ్వాలి. నన్ను భార్యగా ప్రేమించాలి మనిషిగా గౌరవించాలి నన్ను ఆజ్ఞాపించవచ్చు. కానీ అవమానించకూడదు భార్యాభర్తలమైనా నాదు సర్వం అతనికి అర్పణ అయి పోతుంది అలా అవ్వాలనే నేనూ కోరేది కానీ నా మనస్సు చంపి పెట్టి బలవంతంగా నానుండి ఏదైనా సాధించదలచుకుంటే మాత్రం అతనేమీ పొందలేడు. ఆ విషయం అతనికి తెలియాలి

'ముఖ్యంగా అతను 'మంచివాడు' అయి వుండాలి కానీ మంచితనాన్ని ప్రదర్శించుకోవాలని తాపత్రయపడకూడదు ఎటువంటి వ్యక్తులతోనైనా కలసి మెలగ గలగాలి పొగడ్తనైనా, అవమానాన్నైనా, విమర్శనైనా ఎదుటి మనిషికి పట్టుపడకుండా లోపల దాచుకుని పైకి ఏమీ కానట్టు నటించగలగాలి. జీవితాన్ని సమస్యలమయం కాకుండా దేవుడిచ్చిన వరంగా తీసుకోవాలి.'

ఆమె చెప్పడం ఆపింది. మోహన్ కన్నార్పకుండా చెల్లెలివైపే చూడసాగాడు. ఆమె అంత ఎత్తులో వున్నట్లనిపిస్తోందతనికి. మామూలు చెల్లెలుగాక అపూర్వమైన వ్యక్తిత్వంగల స్త్రీలా అగుపిస్తోంది. అతని మార్పుకు తట్టుకోలేకపోతున్నాడు. అన్న కళ్ళల్లోకి చూచిన గీత ఉలిక్కిపడింది. మరునిముషంలోనే తన ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకుంటూ అంది.

'ఏమిటిలా మొహమూ నువ్వూనూ, నేనేదో నీకు తోచడంలేదని తమాషాగా అల్లిబిల్లి కబుర్లు చెప్తుంటే వాటిని సీరియస్‌గా తీసుకుంటున్నావా? భలేవాడివే.'

అతను మాట్లాడలేదు. ఆలోచిస్తూ వున్నాడు. 'తన చెల్లెలు కోరేలాటి వ్యక్తిని తను వెతకగలడా?'

'అన్నయ్యా!' గలగల నవ్వుతున్న చెల్లెలి వైపు వింతగా చూసాడు మోహన్.

'భలే ఫూల్‌వయిపోయావన్నయ్యా' ఇంకా నవ్వుతోందామె.

'ఏమిటి గీతమ్మా' సీరవంగా విసుక్కున్నాడు మోహన్.

గీత నవ్వు ఆపి అక్కడనుండి లేచింది. మెట్లుదిగి వెళ్ళి పొగగూడు దగ్గరనిల్చుంది. వెంటనే తిరిగివచ్చి అన్నఎదురుగా నిల్చుంటూ అంది.

'అన్నయ్యా! ఇలారా వదిన ఏదో మంచి కూరచేస్తోంది. ఘుమాయిస్తోందనుకో వాసన' చెయ్యి పట్టుకుని లాక్కుపోయింది అతనిని గూటివరకు క్రిందనుండి వచ్చే మధురమైన సొంపు వాసన అతనిని కదలించలేకపోయింది.

* * *

ఆ రాత్రి పదకొండుగంటల ప్రాంతంలో గదిలో ఒంటరిగా నిద్రరాక అటూ ఇటూ పొర్లుతూవుంది గీత. ఆమెకు అశాంతిగా వుంది. మనస్సు నిండు కున్నట్లయింది. కాలేజి మానేసి తను ఇంట్లో ఏమి చేస్తున్నట్లు? తను జీవితంలో స్థిరపడేదెప్పుడు? తను ఉద్యోగం చేయదల్చుకోలేదు. స్త్రీకి గొప్ప ఉద్యోగం మరొకటుంది. దాన్ని సరిగాచేయగలిగితే అంతకంటే ఔన్నత్యం మరెక్కడుంది? తను పరిపూర్ణ స్త్రీగా భర్తకు భార్యగా, బిడ్డలకు తల్లిగా, తను కోరుకునేవి సాధించగలదా?

సైంటిస్టులు

(నొప్పిని అతి శీఘ్రంగా తొలగించునట్టి విధానమును)

కనుగొన్నారు

క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రో

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టబడినది.

బాధ మీ సమస్య: "ఆస్ప్రో" యొక్క పరిశోధన సంస్థలో, బాధ యొక్క సమస్య మీద పని చేస్తున్న సైంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రోను కనుగొన్నారు — ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము.

మైక్రొఫైన్డ్ అంటే ఏమిటి: మైక్రొఫైన్డ్ అంటే, ఆస్ప్రోలోని నొప్పిని పోగొట్టే పదార్థము ముప్పది రెట్లు సన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది. ప్రతి మాత్రలోను ఇప్పుడు ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పని చేసి, మూడు రెట్లు శీఘ్రంగా నొప్పిని తొలగించును.

అతి శీఘ్రంగా పని చేస్తుంది-చాలా సేపు వుంటుంది: క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రోలోని చురుకైన, పదార్థము సునాయాసంగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 6 నుండి 7 గంటల దాకా వుంటుంది. ఇందువల్లనే, మైక్రొఫైన్డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలా సేపు వుంటుంది.

తీసుకోవడం చాలా సులభము: క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రోను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును. అలాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లలో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును.


వీటికోసం క్రొత్త మైక్రొఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి, తల నొప్పి, ఒళ్లు నొప్పి, పంటి పోటు, కీళ్ల నొప్పి, జ్వరముతో కూడిన జలుబు, ఫ్లూ, కీళ్ల నొప్పులతో కూడిన జ్వరము, గొంతుకనొప్పి.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రొఫైన్డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది



బిళ్లలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది—అందువల్ల మీరు, నొప్పి తగ్గడానికి చాలా సేపు ఆగాలి.



ఇది మైక్రొఫైన్డ్ చెయ్యబడుట వలన, ప్రతి క్రొత్త మైక్రొఫైన్డ్ ఆస్ప్రో, బిళ్లలోను ఇంచుమించు 15 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, అవి అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును

క్రొత్త మైక్రొఫైన్డ్ 'ఆస్ప్రో', నొప్పిని, నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.





క్రొత్త

మైక్రొఫైన్డ్

ఆస్ప్రో

అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

(నికోలస్ ఉత్పత్తి)

నీకీజన్మలో పెళ్ళికాదు

మొన్న భోజనాల సమయంలో అన్నయ్య చెప్పిన శ్రీధర్ గుర్తుకొచ్చాడు. అన్నా, వదినల దృష్టిలో అతను తనను పెళ్ళి చేసుకోవడానికి అంగీకరిస్తే తనకంటె అదృష్టవంతులు మరొకరుండరు. వెంటనే ఒక ఆలోచన తట్టిందామెకు. చప్పుడుకాకుండా లేచి గదిలో లైటు పైకి కన్పించకుండా తలుపులన్నీ వేసి బెడ్‌లైట్ తీసేసి టేబిల్ లైట్ వెలిగించింది. కాగితం, పెన్ తెచ్చుకుని మొదలెట్టింది ఆమె. తనకూ, అన్నకూ జరిగిన సంభాషణంతా అందులో ఎక్కించేసరికి ఆమె అలసిపోయింది. ఇంకా వ్రాయవలసింది వుంది. కానీ తేలికపడిన గుండె విశ్రాంతిని కోరుతోంది. నిద్ర ముంచుకొచ్చింది. సగం సగంలో ఆపేసిన ఉత్తరంమీద ఒరిగిపోయి సుఖంగా నిద్రపోయింది. తెలతెలవారుతూండగా మెల్కువ వచ్చి, ఆ ఉత్తరం పూర్తిచేసి, బరువైన ఆ ఉత్తరానికి ఎక్కువగా స్టాంపులంటించి వీధి చివరనున్న 'పోస్ట్‌బాక్స్'లో వేసివచ్చి గట్టిగా గాలి పీల్చుకుంది గీత.

* * *

దూకుడుగా గదిలో కొచ్చిన షకీలా, శ్రీధర్ దీర్ఘంగా ఉత్తరం చదువుకోవడం గమనించి నిశ్శబ్దంగా కూర్చుంది. ఎంత సేపటికీ ఉత్తరంలోనుండి తలెత్తని శ్రీధర్‌ను విసుగ్గా పిలుస్తూ అంది,

'ఆ ఉత్తరం తర్వాత చదువుకుందువుగాని. ముందు నా విషయం చెప్పు. మావారికి కావలసిన సర్టిఫికేట్ తెచ్చావా లేదా?'

శ్రీధర్ ఉత్తరంలోనుండి తలెత్తి అన్నాడు.

'నీకు సర్టిఫికేట్ తెచ్చానుగాని, కాసేపు కూర్చో షకీలా నీతో పనుంది'

ఆమె మౌనంగా కూర్చుంది ఫిలిం ఫేర్ తిరగేస్తూ.

శ్రీధర్‌కు గీత వ్రాసిన ఉత్తరం లేటుగా ఈరోజు వచ్చి చేరింది. సగంవరకు చదివిన శ్రీధర్ షకీలా రాకతో ఉత్తరం ఆపాడు. మిగతాది చదవబోయేముందు ఒక్కక్షణం ఆలోచించాడు.

'ఎందుకిలా వరదలో గోదారిలా ఆకర్షిస్తోంది అమ్మాయి!'

'మీకు నా అభిమతాలన్నీ వ్రాశాను. ఇందులో సిగ్గుపడాల్సిందేమీ నా కగుపించ లేదు. నా జీవిత భాగస్వామిని ఎన్నుకోవడంలో నేను తప్పటడుగు వెయ్యకూడదనే నా కోరిక.

అన్నయ్య చెప్పారు. మన రెండు కుటుంబాలమధ్య మన వివాహవిషయమై మాటలు జరిగాయని, మనిద్దరం ఒప్పుకుంటే జరగడమే తరువాయని. అందుకే ఇంత ధైర్యంగా మీకు ఉత్తరం వ్రాయగలుగుతున్నాను. నా విషయాలేవీ తెలియని మీరు సమ్మతి తెలియజేస్తారని నా భయం. ఒకవేళ అలాగే జరిగితే ఇప్పుడు సిగ్గుపడేందుకు అప్పుడు నేను చింతించాల్సివుంటుంది.'

మీకు కొన్ని విషయాలు చెప్పాలి. ఆ విషయాలు నా భాగస్వామి మనసులో ఎటువంటి అనుమానాలకూ దారితీయకూడదనే ముందుగా చెప్తున్నాను.

'కాలేజీలో అడుగుపెట్టి నేను బెరుగ్గా దిక్కులు చూస్తున్న సమయంలో నాకు ఒకతనితో పరిచయమయింది. నా కష్టాలలో నన్ను సోదర్య సుఖంలో సంతోషించిన అతను నాకు స్నేహితుడయ్యాడు. ఆ స్నేహం బలపడిందే కాని, తరగలేదు. ఇప్పటికీ మా ఇంటికి వస్తుంటాడు. ఒకసారి వదిన అంది 'అతనిని నువ్వెందుకు పెళ్ళి చేసుకోకూడదు?' అని 'ఇన్నిసంవత్సరాలలో ఒక్కక్షణమైనా అతనిమీద నా కటువంటి ఊహ కలగలేదు వదినా' అని చెప్పాను. 'అయితే అతను నీకేమవుతాడు?' అంది.

కుతూహలంగా 'స్నేహితుడు' అన్నాను. వదిన నవ్వి అంది 'ఆత చెప్పినట్టు మన భారతదేశం పర పురుషుడితో స్నేహం చేస్తే అతను సోదరుడయినా అవ్వాలి ప్రియుడైనా అవ్వాలి — అంతకంటె మరేమీ కాదు. ఒకవేళ అయినా సఫలం కానివ్వదు. నువ్వు ఇంటి మాటికీ బహిష్కరిస్తూ నీలో అదే భావనను కలుగజేస్తుంది' — అని. నిజమే వదిన చెప్పినదాంట్లో అబద్ధంలేదు కానీ నామీద నాకు నమ్మకముంది. భార్యాభర్తల బాంధవ్యంకంటే, అన్నాచెల్లెళ్ల బాంధవ్యం కంటె స్నేహంలో మరేదో బాంధవ్యముంది. దాని స్వరూపాదులు నాకయితే తెలియవు కాని స్నేహానికున్న బాంధవ్యం, దానికున్న విలువ దానికున్నాయి. స్నేహాన్ని ఏదో బాంధవ్యంగా ఎందుకు మార్చుకోవాలి? మార్చి దాని విలువ ఎందుకు నాశనం చేయాలి?...మీరు నాతో అంగీకరించలేరా?...'

'[illegible] ఆలోచించడం నేర్చుకున్నాక ఒకఅబ్బాయిని కలుసుకోవడం తటస్థించింది. అతిమామూలుగా మాట్లాడేదానిని. అతనూ అలాగే మాట్లాడేవాడు. దానిని నేను స్నేహం అనను. ఉత్త పరిచయం మాత్రమే. కానీ తమాషా ఏమంటే ఒకరోజు అతను హఠాత్తుగా 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అన్నాడు. మొదట కోపమొచ్చినా, నిదానంగా ఆలోచిస్తే అందులో అతని అపరాధమేమీ లేదనిపించింది. అతనికి మెల్లగా నచ్చచెప్పడానికి ప్రయత్నించాను. అతనికి అర్థం కాలేదు. ఆఖరకు చెప్పాను.

'మీ మనస్తత్వానికీ, నా మనస్తత్వానికీ సరిపడదు. ఇప్పుడు సర్దుకుపోతామని ప్రమాణాలు చేసుకున్నా తర్వాత జీవితంలో పశ్చాత్తాపపడాల్సివుంటుంది. క్షమించండి' అని. అయినా అతను నన్నర్థం చేసుకోవడానికి ప్రయత్నించలేదు. మా ఇద్దరిదీ ఒక కులం కానందున నేను నిరాకరిస్తున్నానని నిర్ధారణ చేసుకున్నాడు. అదేమాట నాతో అన్నాడు. నేనేమని చెప్పి నమ్మించను? నాకు కులమత తారతమ్యాలంటే అసహ్యమని ఆ అమాయకుడికెలా తెలుస్తుంది?... అతను అప్పుడప్పుడు కన్పిస్తాడు. ఎదురుగా మాట్లాడే అతని కళ్లలో ఉద్వేగాలు నేను చదవగలను... నా మనసును మోసం చేసుకునేకంటే ఇంకెవరినో మోసం చేయడం మేలనిపిస్తుంది నాకు. కానీ ఒకటే భయం, అతని 'ప్రేమ' నా జీవితభాగస్వామిలో అనుమానం మొలకెత్తించదు కదా!' అని.

'ఇవన్నీ మీకు వ్రాయడంలో నా ఉద్దేశం ఇప్పటికే మీకు అర్థమయిందనుకుంటాను. నన్ను శాసించగల మనిషికొరకు, నన్ను నడిపించగల మనిషికొఱకు, నన్ను తనలో ఐక్యం చేసుకోగల మనిషికొఱకు నా అన్వేషణ. అందుకే ఈ ప్రయత్నం. ఈ అన్వేషణలో, ఈ నిరీక్షణలో నేను గెలవకపోయినా పర్వాలేదు. కానీ గెలిచి ఓడిపోతే మాత్రం భరించలేను.

'మీరు సహృదయులని విని నా వ్యక్తిగత విషయాలు మీతో చెప్పుకున్నాను. నేను మీ కేదో అయినప్పుడు ఇందుకు చింతించను నేను. ఒకవేళ ఏమీ కాలేకపోతే నేను చింతించేలా మీరు ప్రవర్తించరు కదూ?—గీత.

పూర్తిగా ఉత్తరం చదివి [illegible] నిట్టూర్చాడు శ్రీధర్.

[illegible] షకీలా.

'ఏమిటి శ్రీధర్!'

'చదువు' ఆమె చేతికి ఉత్తరం అందించి రెండుచేతులూ వెనక్కు కట్టుకుని [illegible] చూసుకున్నాడు శ్రీధర్. ఆ ఉత్తరం పూర్తిగా చదివాక అంతా అయోమయంగా వుంది. అది తేటగా అందడంవల్ల ఆ అమ్మాయి ఇచ్చిన గడువు కొన్ని గంటలు

నీకీజన్మలో పెళ్లికాదు

మాత్రమే వుంది. ఆ కొద్దికాలంలోనే తన జీవితాన్ని నిర్ణయించుకోవాలి.

అంత పెద్ద ఉద్యోగస్థుడికి ఒక్కమారు తన అంతస్థు మెట్లన్నీ చరచర దిగిపోయి నట్లనిపించింది. ఆమె అంత ఎత్తులో నిల్చుని ప్రేమగా పిలుస్తున్నట్లనిపిస్తోంది. ఆ ఎత్తుకు ప్రేమకు సామ్యం కుదుర్చుకో లేకపోతున్నాడు. కళ్లు మూసుకుని నుదుట నొక్కుకున్నాడు శ్రీధర్.

'తను ఇష్టపడని ఆమె వ్యక్తిత్వం తన నెందుకిలా ఆకర్షిస్తోంది?'

ఉత్తరంలోనుండి తలెత్తింది షకీలా. ఉత్తరం మడచి కవరులోవుంచి అతని కిచ్చింది. ఆమె పెదవులమీద సన్నగా హాసరేఖ మెరిసింది.

'జవాబేం వ్రాద్దామనుకుంటున్నావు శ్రీధర్!'

అతను నిట్టూర్చి మెల్లగా అన్నాడు.

'ఆమెను నేను భరించలేననిపిస్తోంది షకీలా'

ఆమె ఆశ్చర్యపోలేదు. మృదువుగా అంది.

'నాకు తెలుసు నువ్వు భరించలేవని'

'ఎందుకని అలా అనుకున్నావు?' కాతర స్వరాన అడిగాడు.

'ఆ అమ్మాయి నిన్ను ఆకర్షిస్తోంది. అదే క్షణాన తన వ్యక్తిత్వం నిన్ను భయ పెడుతుంది కూడా. స్త్రీ అమాయికంగా తనలో ఐక్యం కావాలని కోరుకునే మగ జాతికి ప్రతినిధివి నువ్వు. ఆమె వ్యక్తి త్వాన్ని నీ అహంకారం ఒప్పుకోదు. నాతో స్నేహంచేసే నీకు ఆమె స్నేహితుడిమీద అసూయ అని నేను అనుకోను. గీత చేసిన పొరపాటల్లా తాను తన గురించి నీకు వ్రాసుకోవడమే. అలా వ్రాసుకుని దుర దృష్టవంతురాలైంది. నీకు తెలియదు శ్రీధర్. స్త్రీ తనను తాను అర్పణ చేసు కోవడంలోనే ఆనందం అనుభవిస్తుంది. అప్పుడామె తన వ్యక్తిత్వాన్ని ఏవగించు కుంటుంది కూడా. ఈ విషయం ఆ అమా యకురాలికి ఏనాడో ఒకనాడు అనుభవాని కొస్తుంది.' ఆమె చెప్పడం ఆపి వాత్స ల్యంగా శ్రీధర్ కళ్లలోకి చూడసాగింది. అతని కనుపాపలు ఏదీ నిర్ధారణ చేసుకో లేనట్లు వేగంగా చలించాయి.

మరలా ఆమే అంది.

'చూడు శ్రీధర్. నీ మనస్సు నీకు తెలుసు. నీకు పరిపాలించడమే తెలుసు గాని పాలించబడడం తెలియదు. బహుశ ఆ అమ్మాయి నిన్ను లాలించి సమర్థించుకో లేదేమో. ఆలోచించిచూడు. నీ ఆవేశం తగ్గాక నన్ను పిలువు' తనకు కావలసిన సర్టిఫి కేట్లు పట్టుకుని వెళ్లిపోయిందామె.

* * *

పదిరోజుల తర్వాత ఒకరోజు సాయం త్రం హాలులో అన్నప్రక్కన ముభావంగా కూర్చుని మాటిమాటికి వాకిలివైపు చూస్తోంది గీత. మోహన్, శారద గీత పెళ్లి విషయాలు చర్చించుకుంటున్నారు. వాకిట్లో పోస్ట్‌మేన్‌ను చూచి గీత ముఖం వికసించడం కనిపెట్టిన వదిన తమాషాగా అంది 'ఎవరిదగ్గర నుండమ్మా ఆ ఉత్తరం?'

కవరు విప్పుతూ తమాషాగానే జవా బిచ్చింది గీత 'బోయ్ ఫ్రెండ్ దగ్గరనుండి వదినా!'

'నీకే ఒక బోయ్ ఫ్రెండు వుంటె ఎందుకు మాకీ కష్టాలన్నీ' నవ్వుతూ చెల్లెలివైపు చూశాడు మోహన్.

'నీ కష్టాలు తప్పించడానికే అన్నయ్యా ప్రయత్నాలు చేస్తున్నాను' పకపక నవ్వింది గీత. ఆమె చేతిలో వుత్తరం సన్నగా వణికింది.

రాజశ్రీ గీతకు,

మీ ఉత్తరం అందింది. సూటిగా చెప్తున్నందుకు క్షమించండి. వ్యక్తిత్వపు ముసుగులో వున్న మిమ్మల్ని స్వీకరించలేక పోతున్నందుకు మన్నించండి. మీ వ్యక్తి త్వాన్ని గౌరవించగలను. మీ వ్యక్తిగత విషయాలు నాతో చెప్పినందుకు మీరు పశ్చాత్తాపపడేలా నే నెప్పుడూ ప్రవర్తించ నని మీకు హామీ ఇస్తున్నాను.

శ్రీధర్.

కొన్ని నిముషాలు అచేతనంగా నిల్చుండి పోయింది గీత. ఆమె అతని దగ్గరనుండి అటువంటి ఉత్తరాన్ని ఆశించలేదు. యుగ యుగాలుగా స్త్రీ విడిచే నిట్టూర్పునే ఆమె కూడా ఆశ్రయించింది.


మాటా పలుకూ లేకుండా శూన్యంగా చూస్తున్న చెల్లెలిని చూచి భయపడ్డాడు మోహన్. దగ్గరగావెళ్లి ఎక్కడనుండి చెల్లెమ్మా అన్నాడు.

ఆమె కామాట వినిపించలేదు.

'మగవాళ్లు స్త్రీ వ్యక్తిత్వాన్ని గౌరవించి ఆమెను ప్రేమించలేరా ?'

'గీతమ్మా!' ఉలిక్కిపడి సర్దుకుంది గీత 'ఏమైంది నీకు?'

గాభరాగా ప్రశ్నిస్తున్న అన్న చూపుల నుండి చూపులు తప్పించుకుంటూ 'ఏమైంది లెటర్ చదువుకుంటున్నాను' అని ఒక్క అడుగు ముందుకేసింది. 'మన ముత్తాత లిచ్చిన ఓడలు మునిగిపోయినట్లు ఏమిటా ముఖం? నే నొక్క క్షణం మాట్లాడక పోతే ఏమౌ తోచిచావటుగదా!' అని పక్కన పెట్టేసి ఉత్తరం పట్టుకుని తన గదిలోకి పరుగు తీసింది. ఆమె కళ్ల నుండి కన్నీటిబొట్లు జారిపడ్డాయి.



అభినేత్రి కృష్ణకుమారి



నగలమీద మోజులేదు

భార్య భర్తలు తర్వాత కృష్ణ కుమారికి అంతకన్న మించిన పేరూ, మంచిపేరూ తెచ్చి పెట్టింది 'స్త్రీ జన్మ' చిత్రం. ఇంతవరకూ ఆమె నూటపది చిత్రాలలో నటించింది. వివిధ భూమికల్లో జీవించింది. స్త్రీ జన్మ చిత్రం నటిగా కృష్ణకుమారిని మరో మెట్టు పైకి తీసుకువెళ్ళింది. పెళ్ళికాని పిల్లగా, పరిస్థితుల ప్రాబల్యంవల్ల సంసానికి వెరపిన మాతృమూర్తిగా ఆమె కనపరచిన నటన అపూర్వమూ, విశేషమూ కూడా. ఇప్పటిదాకా ఆమె నటించిన చిత్రాలన్నీ ఒక ఎత్తయితే, ఇదొక్కటీ మరొక ఎత్తు.



చీరలంటే మక్కువ

అలానే యిప్పుడు కృష్ణకుమారి శ్రీ దేవి కంబైన్స్‌వారి 'పెద్ద అక్కయ్య', కౌముదీ ఫిలిమ్స్‌వారి 'విడాకులు' చిత్రాలలో పోషిస్తున్న పాత్రలు బహు క్లిష్టతరమైనవీ, బరువైనవీను. ఆ పాత్రల పోషణకు ఎంతో శ్రద్ధ తీసుకొంటున్నది. 'కేరెక్టర్లమీద కృషి చెయ్యటం నటికి ఎక్కువ అవసరం. కృషి చేస్తే ఏ పాత్ర అయినా రాణిస్తుంది' అంటుంది కృష్ణ కుమారి.


కార్లో తిరగడం సరదా !

'తీరికగా వున్నపుడు ఏం చేస్తారు?' అని అడిగిన ప్రశ్నకు కృష్ణకుమారి సమాధానం చెబుతూ 'కార్లో తిరగాలనిపిస్తుంది. అలా తిరుగుతూ ప్రకృతిలోని అందాలను అవలోకిస్తుంటే — చీకూచింతా మటుమాయమై మనసుకు ఎంతో ప్రశాంతత చేకూరుస్తుంది' అన్నది.

నగలమీద మోజులేదు

'నగలమీద మీకూ క్రేజ్ ఉందా?'

'నగలమీద నాకు మోజులేదు. షాపింగ్‌కి వెళ్తాను అప్పుడప్పుడూ. వెళ్ళినప్పుడుమాత్రం చీరలు తీసుకుంటాను. చీరలంటే మక్కువ ... తీరికగా ఉన్నప్పుడు ఒకోసారి వంట చేసేస్తాను. ఏదో ఒక అయిటమ్ **వండి వూరుకొంటాను' అంటూ నవ్వి**



తీరిక వేళల్లో

"వనికిరాదనుకునేరు, తినేలాగే వండుతా నండోయ్'' అన్నది మళ్లీ.


ఇంకా తీరిక దొరికితే వీణ వాయించటం పుస్తకాలు చదువుకోవటం, కేరమ్స్ ఆడటం లాంటి సరదాలు వున్నవి, కృష్ణ కుమారికి తరగని సౌందర్యం ఆమెది. మాటవరసకి చిత్రాలలో నటించినా ఆ చిత్రాల సంఖ్య తోపాటే ఆమెలోని అందమూ అభివృద్ధి చెందుతూ వచ్చింది.

ఇవాళ కృష్ణ కుమారి రహస్యం, ముగ్గురు మొనగాళ్లు, జీవిత బంధం, ఆడబిడ్డ పిక్చర్స్ వారి మన్మథ, అడవుడు ముఖ్యగు చిత్రాలలోనూ నటిస్తున్నది. వీటిలో 'పెద్దక్కయ్య' ముందు విడుదలవుతుంది. ఆ చిత్రం చూస్తే మీరే చెబుతారు 'కృష్ణ కుమారి చక్కని నటి' అని మరోసారి.

—మోహన్‌కుమార్ ●



అందాలపికి వరిమూడే ఎవ్వనికృష్ణ



'ప్రేమలో ప్రమాదం'లో కృష్ణకుమారి, రామకృష్ణ.

చిత్రసమీక్ష:

ప్రేమలో ప్రమాదం

'టైటిల్'ని బట్టి చిత్రం నిర్మించాలా? చిత్రాన్ని బట్టి టైటిల్ పెట్టాలా? అనేది ఒక ప్రశ్న. టైటిల్‌కి చిత్రానికి పొంతన లేని చిత్రాలు మనం తరచు చూస్తుంటాం. అది విషాదాంతమైనా సరే, 'శుభం' అనే ముందు గ్రూప్ ఫొటోలో ఎవరో ఒకరు చిత్రం పేరు చెప్పి మందమతుల్ని లేపి మంగళం పాడడం మామూలుగా జరుగుతుంటుంది. మరి కొన్ని చిత్రాలు టైటిల్‌తో పోటీపడి నడుస్తుంటాయి. సీతాదేవ్‌వారి 'ప్రేమలో ప్రమాదం' చూడదగిన చిత్రాల్లో ఒకటి!

సినిమా డైరీ

● టి.ఎం. ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన నాలుగవ ఆసియా చలనచిత్రోత్సవంలో సునీల్‌దత్ నిర్మించిన, టి.ఎల. హిందీచిత్రం 'యాదేఁ'కి గ్రాండ్‌ప్రిక్స్ లభించింది

● విజయా ఇంటర్‌నేషనల్ వారి హిందీచిత్రం 'రామ్ అవుర్ శ్యామ్'కి దర్శకత్వం వహించిన చాణక్య గీతాశ్రీ ఫిలింస్‌వారు నిర్మించే హిందీ(రంగు)చిత్రానికి దర్శకత్వపు బాధ్యతను స్వీకరించడానికి ఒప్పందంపై సంతకం చేశారు.

● ప్రఖ్యాత హిందీతార రాజశ్రీ వివాహం ఆమె అమెరికన్ మిత్రుడు శ్రీ గ్రెగరీ చాప్‌మన్‌తో నవంబర్ 29న బొంబాయిలో హిందూధర్మశాస్త్రరీత్యా జరగటానికి నిశ్చయింపబడింది

● వాసూ స్టూడియోస్‌వారి 'పుణ్యవతి' నవంబర్ 3న తేదీన, కె. సి ఆర్. ఫిలింస్‌వారి 'ఉపమానం—సుప్రభాతం' నవంబర్ 2న తేదీన ఆంధ్ర అంతటా విడుదలైనవి.

● రవి ప్రొడక్షన్స్‌వారి 'గ్... గో...లాలు' నవంబర్ 9న తేదీన విడుదలవుతుంది.

● నవంబర్ ఒకటో తేదీన హైదరాబాదులో 'బ్రహ్మానంద చిత్రపూ'కి ప్రారంభోత్సవం జరిగింది. రామకృష్ణ—యన్. ఎ. టి. కంబైన్స్ ఫిల్మ్‌స్టూడియో, ప్రసాద్ స్టూడియో— ఈ రెండింటికీ అదే రోజున శంకుస్థాపన జరిగింది

● ప్రజాపికంబైన్స్‌వారి 'పెద్దక్కయ్య' నవంబరు నాలుగవ తేదీన విడుదలవుతుంది.

సుగుణ — రాజాల ప్రేమాయణంలో భాస్కర్ అడ్డుపుల్ల. రాజా సుగుణలు బావమరదళ్లు గనక ప్రేమ అంతగా అవసరం లేకపోయింది! వారిద్దరి మధ్యా చేరి మాయ రాజాను ప్రేమిస్తుంది రా – తిరస్కరిస్తాడు భాస్కర్ అతని అనుచరుడు బాబు కలిసి డబ్బుకోసం మాయని హత్య చేస్తారు హత్యానేరం రాజా మీద కొస్తుంది.

ప్రేమలో ప్రమాదం

హంతకుడు బయటపడినప్పుడు కథ్లయి మాక్సు విడిపోతుంది!

టైటిల్ని కవర్ చేస్తూ, రామకృష్ణ నేర్పుగా నటించాడనే చెప్పాలి ముఖ్యంగా ప్రమాదం సబ్‌హెడ్డింగు కింద అతని నటన అతి వాకవక్యంగాను, సహజంగాను వుంది గుర్తించ తగిన చక్కని స్టంట్ హీరో అనిపించాడు రామకృష్ణ పరిమితమైన తన పాత్ర మేరకు కృష్ణకుమారి సరిసమానంగా నటించింది చలం, రాజ్‌బాబు అందించిన హాస్యం సహజంగా లేకపోయినా చిత్రాన్ని హాయిగా నవ్వుతూ చూడ్డానికి ఉపయోగిస్తుంది కేవలం జానపద చిత్రాలకే పరిమితమైపోయిన రాజనాల సాంఘికాల్లో మరింతగా రాణించగలనని బుజావు చేసుకున్నారు సూర్యకాంతం పాత్ర చిన్నదయినా వాటుగానే వుంది. చదలవాడ కాస్త పెద్ద పాత్ర ధరించి, ప్రశంసలనందుకోడానికి లేకుండా పోయారు జయంతి నటనలో చక్కని చాతుర్యాన్ని కనబరచింది ఇతర ముఖ్య పాత్రల్లో వాణిశ్రీ, గాధ విజయలలిత, పండరీబాయి, రావికొండల రావు, కడలూరి రాజా, రాజారెడ్డి మొదలైన వారున్నారు

రాజా సుగుణ ఎడబాటులో మనోవ్యధని వ్యక్తపరచడానికి నేపధ్యాల్లో ప్రేమనీ, అనకాపల్లిలో పుచ్చుకున్న కొన్ని అవుడ్డోర్ దృశ్యాల్లో ప్రమాదాన్ని ప్రేక్షకులు అమోదించలేకపోయినా, మొదట్నుంచీ చివరిదాకా హుషారుగా నడిచిన ఈ చిత్రం కొన్ని తరగతుల వారిని బాగా అలరిస్తుంది.

నటుల సామర్థ్యం మీద నిలబడిన ఈ చిత్రానికి మాటలు పాటలూ ముద్దుకృష్ణ రాశారు సంగీతం. టి ఆర్ పాపా అస్సోసియేట్ దర్శకులు కోటిరెడ్డి, వనస్థి మనయన్. నిర్మాత దర్శకుడు: జోసెఫ్ తలియత్ (జూ) సిటిజెన్ ఫిలింస్.

—పికరాజా ●

చిత్రసమీక్ష:

పుణ్యవతి

వాసూ స్టూడియోస్‌వారి 'పుణ్యవతి'లో చెప్పదగిన గుణ గణాలు చాలా వున్నాయి. కథలో అతి—మితాల మెడ్డువారి సూత్రాన్ని పరిచేసి విమర్శకుల కందకుండా సమన్వయ పరచడానికి దర్శకుడు చాల ప్రయాస పడ్డాడనిపిస్తుంది సీతా సావిత్రి దమయంతుల పతివ్రతాలన్ని మిళాయించి చరిత్రకి పునరుక్తి లేకుండా ఆటుయుగంలో పుణ్యవతిని సృష్టించిన నిర్మాతల్ని అభివందించి తీరాలి చిత్రంలోని నీతిని కొంతకో కొంతయినా ప్రజలు



'పుణ్యవతి' లో జ్యోతిలక్ష్మి, భానుమతి.



శ్రీమాతాఫిలింస్ 'చిన్నారిపొన్నారిఅమ్మ' ప్రారంభోత్సవంలో ఆసంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లలో కొందరితో పాటు ఎటి జగన్నాథ్, శాంతకుమారి, బేబి రోజా రాణి, బేబి శాంతికళ అనుకూడ ఈ చిత్రంలో నూతనమ్ము

గ్రహించగలిగితే 'పుణ్యవతి' జన్మ సార్థకమైనట్టే!

పుణ్యవతి

ప్రొఫెసర్ కృష్ణారావు మొదటి భార్య పార్వతి గుడ్డిది. ఆమె గర్భంతో వుండగా దూరమై పోతాడు భర్త. అతని రెండో భార్య పద్మావతి. ఆమెకి ఒక కొడుకూ కూతురూను. పార్వతి కొడుకు ప్రకాష్. తండ్రి అని తెలియక కృష్ణారావు దగ్గరికి చదువుకోసం వస్తుంటాడు. శాంతిని ప్రేమిస్తాడు. తెలిసి తండ్రిని అవమానిస్తాడు. పార్వతి—కృష్ణారావుల కలియికతో కథ సుఖాంత మవుతుంది. చివర్లో ఎవరూ చావరు. కాని, గ్రూప్ ఫోటో మాత్రం వుంటుంది!

కథలో లెక్చరర్ ప్రకాష్‌పాత్ర ప్రధానమైనదే. ఆ పాత్రలో యన్. టి. రామారావు తక్కువ సన్నివేశాల్లో కనిపించినా పాత్రని చిత్రం మొత్తంమీద కవర్ చేసిన ప్రతిభ ఆయన నటనకు మరో మచ్చుతునక. పద్మశ్రీ భానుమతి కొత్తతరహా పాత్రని పోషించి రక్తి కట్టించారు. ప్రొఫెసర్ కృష్ణారావుగా యస్వీ రంగారావు నటన అద్వితీయం. శోభన్‌బాబు 'శేఖర్'ని అర్థంచేసుకుని ఆ పాత్రకి ప్రాణంపోసి చిత్రానికి నిండుతనం తీసుకు వచ్చాడు. హరనాథ్ పాత్ర అవధుల మేరకు ప్రశంసనీయంగా నటించాడు. శాంతగా కుమారి వక్కాని నటన కనబరచింది. చిత్రగా జ్యోతిలక్ష్మి ఖుషీగా నటించింది. పుణ్యవతి పార్వతిగా పండరీబాయి ఆదరణ పొందుతుంది. అల్లు రామలింగయ్య, కె వి చలం అందించిన హాస్యం బాగున్నది. పద్మశ్రీ నాగయ్య సీతారామ్‌ల నటనపాత్రోచితంగా వుంది. నవీనట్యుం మేరకు లోపరహితమైన చిత్రం పుణ్యవతి.

ప్రత్యేకంగా చెప్పతగినవి సంభాషణలు. అవి సన్నివేశాలకి శోభ తీసుకు వచ్చాయి. కెమెరా పర్కులో ఇంకొంచెం శ్రద్ధ తీసుకుని వుంటే చిత్రవిజయానికి చేయూత సిచ్చి వుండేది. అంతా అయ్యాక శేఖర్ పాత్రమీద జనం జాలిపడతారు. పుట్టిన మగబిడ్డని

చీదరించుకుని పనిమనిషి చేతులో పారేసి, ఆడపిల్లని అత్యంతానురాగంతో చూడగల తల్లి వుంటుందా? అనిపిస్తుంది. తల్లి నిత్యమూ పూజిస్తూన్నండే తండ్రి ఫోటోని కథ క్లయిమాక్సు వరకు ప్రకాష్ చూడకుండా వుండగలడా? అనే అనుమానమూ కల్గుతుంది.

'పుణ్యవతి' టైటిల్ గనక, స్త్రీలను బాగా ఆకర్షించే చిత్రమిది. దాదామిరాసీ దర్శకత్వంలో తయారయిన ఈ చిత్రానికి హృద్యంగమైన సంభాషణలు డి. వి. నరస రాజు రాశారు. సొగసైన పాటల్ని డా॥ సి. నారాయణరెడ్డి, ఇంపైన సంగీతాన్ని ఘంటసాల కూర్చారు. కథ నిహార్ రంజన్ గుప్త, విజయా రిలీజ్.

— సితరాజు ●

సినిషహా

సావిత్రి దర్శకురాలిగా స్థిరపడి పోతారా?

'మాతా ఫిలింస్ తరపున వరసగా నాలుగు చిత్రాలకు దర్శకత్వం వహిస్తానని అగ్రిమెంటు రాసివ్వమంటున్నారు మా మేనేజింగ్ డైరెక్టర్' అన్నారు నవ్వుతూ శ్రీమతి సావిత్రి.

నిజమే అన్నట్లు చూశారు మాతాఫిలింస్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీమతి సరోజిని. మ్యూజికల్ డైరెక్టర్ పి. లీల, డ్యాన్స్ డైరెక్టర్ రాజసులోచన, ఆర్టు డైరెక్టర్ కుమారి సాహిస ఆమె నవ్వులో శృతి కలిపారు.

శ్రీమతి సావిత్రి తమ కార్యాలయంలో ఏర్పరచిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడినప్పుడు, ఆమె దర్శకురాలిగా స్థిరపడిపోయే అనుమానాన్ని వ్యక్తపరిచారు. సహజంగా ఆమెను అభిమానించేవారికి ఇది బాధ కల్గిస్తుంది.


శ్రీమతి సావిత్రి స్వంత బానర్‌మీద 'మూగమనసులు' అరవంలో నిర్మించ దలిచారు. జెమినీ గణేశన్, ఆమె ప్రధాన పాత్రలు వహిస్తారు. 'దర్శకులెవరు?' అన్నప్పుడు 'ఇంకా నిర్ణయం కాలేదు' అన్నారు. బహుశా ఆ బాధ్యతను తామే తీసుకుంటారేమోనన్న అభిప్రాయం కూడా వుంది! ఇదికాక మరో చిత్ర నిర్మాణాన్ని కూడా తలపెట్టినట్టు తెలియపరిచారు.

సుమారు రెండుగంటల ఇష్టాగోష్ఠి. అనంతరం చిన్నారి పాపలలోని మొదటి పాటల్ని టేప్ రికార్డర్‌నుంచి వినిపించారు. చిన్నారి మనసులు విజయదశమిరోజున ప్రారంభించారు. ●

ఒకవారం విపరీతం

చావుకీ, బతుక్కీ, మధ్యా దూరం

చనిపోయిన తన తండ్రికివచ్చిన ఒక వుత్తరాన్ని చూసి జేమ్ శాడోస్కి అనేఅతను ఆశ్చర్యపోయాడట. అతను ఫ్రాన్స్‌లో పిలన్‌అనేచోట ఒక పోస్టాఫీసులో క్లర్క్. ఎడ్రసుచూసి, అక్కడికి యిరవైమైళ్ళ



దూరంలో వున్న ఆ ప్రదేశానికి వెళ్ళిఎడ్రసు ప్రకారం ఒకయింటి తలుపు తడితే, వచ్చితలుపు తీసినది అతని తండ్రేనట! రెండవ ప్రపంచయుద్ధకాలంలో చనిపోయాడని అనుకున్నఆయన బ్రతికివున్నాడట!

నరబలి ప్రయత్నం

వినరాని, వినలేని, వినకూడని ఒక సంఘటన జరిగింది. గుంటూరులోవున్న 'లండన్ మిషన్ హైస్కూలు'లో పనిచేసే సత్యనారాయణ అనే అతని ఆరుయేళ్ళ కూతుర్ని మాయోపాయం చేత రామాభాయి అనే ఆవిడ స్వలాభంకోసం కాళికాదేవికి బలి యివ్వడానికి తీసుకుపోయిందట. ఆస్కూలు [illegible] ఆమె స్కూలు నుంచి వస్తుండగా దారిలో అడ్డుతగిలి, చాకిలెట్లు, ఆటబొమ్మలు పెట్టి తన యింటికి తీసుకుపోయిందనీ, అక్కడ ఒక మంత్రగాడి సహాయంతో అమ్మాయికి చందనం, అబీరాసి, బొట్టుపెట్టి కాండ ప్రారంభించాక, ఆలోగా మంత్రగాడు 'కత్తిఏదీ' అని అడగడం అమ్మాయివిని, ఆకత్తిఅనే శబ్దానికి భయపడి పారిపోయి, అరిచి, కేకలువేసి చుట్టుప్రక్కలవాళ్ళను పోగుచేసిందని అన్నారు. చుట్టుపక్కలవాళ్ళూ, ఆ సంగతి పోలీసులూ వచ్చి ఆమెను రక్షించి, వారిని అరెస్టు చేశారట. పిల్లల తల్లిదండ్రులు భయంతో కునుకుపట్టకుండా పోయే యిలాంటివి వింటే - అలా చేసేవారిని ఏరికిపారేసినా పాపం వుంటుందా!

దీపావళి ప్రమాదాలు

పూనాలో దీపావళి టపాకాయలమ్మే కొట్టు మీద ఆకతాయి కుర్రాళ్ళు వెలుగుతున్న టపాకాయలు విసిరేసరికి ఆ కొట్టు పేలి దారినపోయే ముగ్గురు పిల్లల్ని నిలువునా దగ్ధం చేసింది. అమృతసర్‌లో దీపావళి మందుగుండు సామానుచేసే ఒక ఫ్యాక్టరీలో ప్రేలుడు సంభవించి పదిహేనేళ్ళ కుర్రాడిని పొట్టన పెట్టుకుందిట! ఇవి దీపావళి ఆరంభ దశ వివరాలు మాత్రమే. ఇంకెన్నో!

మూగ స్వరాలు

ఒక్కొక్క రకం చేపలు ఒక్కొక్కరకంగా మాట్లాడుకుంటాయనీ, వాటి గొంతు స్వరాలను, శ్రుతులను ఒక్కొక్క అనేకరకం చేపల్లో [illegible]ంగా కనిపెట్టవచ్చునీ, దానివల్ల చేపలు పట్టేవారికి ఏరకం చేపలు ఎక్కడ వుంటాయో సులభంగా తెలుస్తుందనీ రష్యాలో ఆశాస్త్ర నిపుణులు చెప్పారు.

అబ్బాయమ్మాయి

'ఇరింజలకూడా'లో ఒక అద్భుతం జరిగింది. 19 ఏళ్ళ అయ్యప్పన్ అనే కుర్రాడు 23ఏళ్ళస్త్రీగా మారిపోయాడట. ఆ వ్యక్తి అయ్యప్పన్‌గా వున్నప్పుడు



పెళ్ళిచేసుకుని, స్త్రీగా మారిపోయాక ఎనలేని దైవభక్తి వచ్చిందని అన్నారు. ఏమైయినా పురుషుడు స్త్రీగా మారినప్పుడు వాని తల్లిదండ్రుల మనోవేదన ఎలావుంటుందో— పెళ్ళి సమస్యల రోజులుకదా!

అగ్గిపెట్టి, గిగ్గిపెట్టి, లక్ష, శిక్ష...

బొంబాయిలో 'డక్కన్‌రోడ్డు'మీద ఒకరిని పోతుండగా యిద్దరు వ్యక్తులు అతన్నిఆపి, 'హెర్ అగ్గి పెట్టెవుందా' అడిగారట లేదు పొమ్మన్నాడట. అతను. లేదంటే పెట్టమని, వుంటే అగ్గిపెట్టె యిచ్చితీరాలని, లేకపోతే పర్సైనాసరే యిచ్చితీరాలని



వాళ్ళు పట్టుబట్టి, అతన్ని పట్టుకుని, పోదా [illegible] రూ. ఒకటిన్నర లక్ష రూపాయల ఖరీదు చేసే బంగారం ఆ సంచిలో దొంగిలించారు. పట్టుబడ్డ కుర్రాళ్ళుగా పోలీసులు యిద్దరు వ్యక్తులూ కప్పన్ శాఖకు చెందిన యింటలిజెన్సు (తెలుగు) వారట ఇది చాలా ఆనందదాయకమైన విషయం.

*

'గండా' బస్ స్టేషనువద్దనున్న ఒక షాపు(కొట్టు) వెనుక సుమారు చేతిబాంబులు, పదిహేను పిస్తోలు, మొన్న 27వ తేదీ పోలీసులు పట్టుకున్నారట అనుమానకరంగావున్న ఒక సంచి ఆధారంగా చూసి, సోదాచేయగా అవి దొరికాయట ఎందుకో ఏ అఘాయిత్యానికి అవి అక్కడ దాచారో—ఘాతుకులు.

కాలు విరిగె


ప్రఖ్యాత చమత్కార హాస్యనటుడు బాబ్ హోప్ కాలు విరిగిందట! మాటింగ్‌లో ఆ ప్రమాదం జరిగిందని 3 తేదీన [illegible] ప్రకటించారు. వివరాలేమిటో యింకా తెలీదు.

—ఫాలాక్షుడు

జీవన్ టోన్

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 218726

Phone No. 440206



మందు తీసుకొనక ముందు — 20 దినములు తీసికొన్న తర్వాత — 40 దినములు తీసికొన్న తర్వాత — 60 దినములు తీసికొన్న తర్వాత

పత్రికలలో ప్రకటనచేసిన ఔషధాలను సేవించి ఫలితాలను పొందనివారు అనేకులున్నారు. కాని జీవన్ టోన్‌ను కొనుక్కొని దానిని ఉపయోగించి ప్రయోజనం పొందండి. జీవన్ టోన్ కేవలం వనస్పతి కొవ్వునుంచి తయారుచేయబడినది. జంతువులకొవ్వు చేరుటవల్లనే ఈ అనుకోనటువంటి బలిష్టతకు కారణం అని కొందరు అనుకోవటం పొరపాటు.

జీవన్ టోన్ గుణములు: ఎంత మంచి ఆహారము తిన్నా ఎముకలపోగువలె, బలహీనంగా ఉండేవారు కొంతమందిఉన్నారు. అట్టివారికి జీవన్ టోన్ మంచి బలాన్ని, లావును, బరువును ఇస్తుంది. ఆకలి లేనివారికి మంచి జీర్ణశక్తి నిస్తుంది. ఇది బలహీనత, కాళ్లుచేతులు తేలిపోవుట, తలతిరుగుట, రక్తహీనతలను పోగొట్టి, పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని, పుష్టిని ఇస్తుంది. శరీరం ఎరుపుఛాయ పొందటానికి జీవన్ టోన్‌తో టొమాటోలు తినుకొనండి. ఆరోగ్యవంతులకు కూడ జీవన్ టోన్ మంచిది. జీవన్ టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంత శరీరవ్యాయామం చెయ్యటం అవసరం. లేకపోతే మీ శరీరం అనవసరంగా లావెక్కుతుంది. కావలసిన బరువు, బలిష్టత చేరినవెంటనే జీవన్ టోన్ సేవించడం నిలపడం మంచిది. స్థూలకాయులు జీవన్ టోన్ తీసుకొనుట మంచిదికాదు. అట్టివారు జీవన్ టోన్ తీసుకుంటే మేము బాధ్యులం కాము. స్త్రీలు బహిష్టుకాలంలో తీసుకొనగూడదు. ఇతర వివరాలు మందుతో పంపబడతాయి. వెల: 454 గ్రాములు రూ. 10/-. పోసు చార్జీలు అదనం.

స్కిన్ లీమ్స్ యవ్వనసౌందర్యం కలిగియుండటం వరప్రసాదం. స్కిన్ లీమ్స్ మీ చర్మాన్ని, మొటిమలు, స్ఫోటకపు మచ్చలు, వివర్ణత, కోతలు, శోభినుంచి కాపాడుతుంది. స్కిన్ లీమ్స్ ముఖమండలి మడ్డి తొలగించిన తెలువాలి వాడవలయును. మీరు ఏ స్నోనుగాని, పౌడరునుగాని వాడవచ్చును. స్కిన్ లీమ్స్ ఒక కోర్సు రు. 12/-

JOTHI HOSPITAL, POST BOX No 1413 32, VENKATANARAYANA ROAD, MADRAS-17.

స్థానిక డాక్టరు: డాక్టర్ దామోదరం, M.A., I.A.D.S

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.










CROOKES
Lacto-Calamine
SOOTHING
HEALING
NON-GREASY
SHAKE THOROUGHLY



Lacto-Calamine
Lacto-Calamine
CREAM